

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
సిద్దిపేట
20
శుక్రవారం 4 ఆగస్టు 2017





కోమటిబండను సందర్శించిన ఐఏఎస్‌లు

● మిషన్ భగీరథపై ఐఏఎస్‌లకు వివరించిన కలెక్టర్ 5



పూర్తయిన డబుల్ బెడ్‌రూం ఇళ్లు

పిట్టలోళ్లు ఫిదా

● దేవుడిలా వచ్చాడు... మాకు గూడునిచ్చాడు!
● మంత్రి హరీశ్‌పై పిట్టలోళ్ల ప్రశంసల జల్లు
● నాడు గుడిసెలో.. నేడు డబుల్ బెడ్‌రూంలోకి..
● అంబరాన్నంటిన వారి సంబురం
● నేడు ప్రారంభించనున్న మంత్రులు హరీశ్, ఇంద్రకరణ్‌రెడ్డి

"నాడు గుడిసెలు... నేడు డబుల్ బెడ్‌రూం ఇళ్లు. అప్పుడు ఎండ వానలకు బిక్కు బిక్కుమంటూ గడిపిన బతుకులు. ఇప్పుడు ఆత్మగౌరవంతో స్వతంత్రంగా సగర్వంగా బతికేందుకు సిద్ధం. దశదిశ లేని చీకటిమయమైన జీవితాలు. ప్రస్తుతం జీవితానికి ఒక వెలుగు.. మనసుకు సంబురం. ఇదంతా దేవుడిలా మంత్రి హరీశ్‌రావు సార్ మాకు ఇచ్చిన సంతోషం". అంటూ పిట్టల వాళ్లు ఫుల్ ఫిదా అయ్యారు. శుక్రవారం డబుల్‌బెడ్‌రూం ఇళ్లలోకి పిట్టల వాళ్లు అడుగుపెట్టనున్నారు.

- చిన్నకోడూరు

వివరాలు 5లో..

గుడిసెల్లో నివాసముంటున్న పిట్టలోళ్లు



పోలీసుల అదుపులో జనశక్తి మాజీ నేత వైడీ..?



యాదన్న (ఫైల్‌ఫొటో)



● యాదన్నతోపాటు అరుణోదయ యాదగిరి కూడా
● తాళ్లపల్లిలో అరెస్టు?
● వారినుంచి ఆయుధం స్వాధీనం?
● మఫ్టీలో వచ్చిన పోలీసులు
● కోర్టులో హాజరుపరచాలని విమలక్క డిమాండ్
● దుబ్బాక ఎమ్మెల్యేకు ఫోన్

19

'దర్గాగా కబ్జా'పై స్పందించిన కలెక్టర్

● విచారణ చేయాలని ఆర్డీవో, తహసీల్దార్లకు ఆదేశం
● 'ఆంధ్రజ్యోతి' కథనానికి స్పందన

20

పెట్రోల్ పంపుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

● పరిశీలనకు కార్డులు ఏర్పాటు చేయాలి
● కొలతల్లో తప్పులు లేకుండా జాగ్రత్త వహించాలి: జేసీ పద్మాకర్

5 లో

మొక్కల సంరక్షణకు గ్రామానికో హరిత సైనికుడు

● నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించేందుకు ఏడాది పాటు బృహత్తర ప్రణాళిక
● మొక్కలను సంరక్షించిన ఇద్దరు గిరిపల్లివాసులకు రూ.10వేల ప్రోత్సాహకం
● ఇప్పటికీ జిల్లాలో 67 లక్షల మొక్కలు నాటాం
● కలెక్టర్ వెంకట్రామారెడ్డి

5



హరితహారం సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకట్రామారెడ్డి

ఇంటర్వ్యూ



ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా

ఆర్టీసీ బస్సులు

• నారాయణఖేడ్ ఆర్టీసీ డీఎం విజయ్‌కుమార్

నారాయణఖేడ్ : ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా బస్సులు నడుపుతున్నామని స్థానిక ఆర్టీసీ డీఎం విజయ్‌కుమార్ తెలిపారు. మెరుగైన సేవలు అందిస్తూనే నష్టాలను తగ్గించడానికి కృషి చేస్తున్నామన్నారు. పలు విషయాలపై ఆయన ఆంధ్రజ్యోతితో ప్రత్యేకంగా మాట్లాడారు.

నారాయణఖేడ్ డిపోకు ఏ మేరకు నష్టాలు ఉన్నాయి ?

నారాయణఖేడ్ డిపో పరిధిలో గతంలో నష్టాలు అధికంగా ఉండేవి. ప్రస్తుతం వాటిని తగ్గించడానికి అవసరమైన చర్యలు చేపడుతుండడంతో నష్టం రూ. 55 లక్షల వరకు తగ్గింది. నష్టాలను అధిగమించడానికి ఎప్పటికప్పుడు షెడ్యూల్స్‌లో మార్పులను తీసుకొస్తున్నాం.

డిపో పరిధిలో ఎన్ని బస్సులు ఉన్నాయి ?

నారాయణఖేడ్ డిపో పరిధిలో 66 బస్సులు ఉన్నాయి. వీటి ద్వారా 65 షెడ్యూళ్లు నడుపుతున్నాం. ఇందులో 19 అద్దె బస్సులు ఉండగా, 6 సూపర్ లగ్జరీ, 2 డీలక్స్ బస్సులు, మిగతావి ఎక్స్‌ప్రెస్, పల్లెవెలుగు బస్సులుగా ఉన్నాయి.

రోజూ ఎన్ని కిలో మీటర్లు బస్సులు నడుస్తున్నాయి ?

డిపో పరిధిలోని ప్రతి రోజు దాదాపు 28 వేలకు పైగా కిలో మీటర్లు పైగా బస్సులు నడుస్తున్నాయి. వీటి ద్వారా ప్రతి రోజు రూ.6.50 లక్షల వరకు ఆదాయం వస్తుంది.

కొత్త రూట్లలో బస్సులు నడుపుతున్నారా ?

కొత్తగా తిరుపతి, నాందేడ్‌లకు బస్సులు నడపడానికి ప్రతిపాదనలు తయారు చేశాం. ఇటీవల కాలం చెల్లిన బస్సుల స్థానంలో ఆరు కొత్త బస్సులు కూడా వచ్చాయి.

విద్యార్థులకు బస్సు పాసులు ఏ విధంగా ఇస్తున్నారు?

ప్రభుత్వ విద్యాసంస్థలతో పాటు ప్రభుత్వ గుర్తింపు పొందిన విద్యాసంస్థల వారికే ఆన్‌లైన్ విధానంతో బస్సు పాసులు ఇస్తున్నాం.

బస్సులను అద్దెకు ఏ విధంగా ఇస్తున్నారు ?

బస్సులను ప్రజల అవసరాలకు అనుగుణంగా అద్దెకు ఇస్తున్నాం. గతంలో కచ్చితంగా 330 కిలో మీటర్లు తిప్పాల్సి ఉండేది. ప్రస్తుతం ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా ఆరు గంటలు, ఎనిమిది గంటలు, పది గంటలు, ఇరవై నాలుగు గంటలు లేదంటే తక్కువలో తక్కువగా 200 కిలో మీటర్లకు కూడా బస్సులను అద్దెకు ఇస్తున్నాం.

సామాజిక సేవలో యువత

• విద్య, వైద్యం, ఆరోగ్య రంగాల్లో యువత స్వచ్ఛంద కార్యక్రమాలు
• ఐదు గ్రామాల్లో విద్యార్థులకు ఉచితంగా ట్యూషన్లు
• బ్యాగులు, స్టేషనరీ అందజేత. ప్రతి ఏటా పోటీ పరీక్షల నిర్వహణ
• ప్రతిభను వెలికితీసేలా చిగురు కార్యక్రమం నిర్వహణ
• ఆదర్శంగా యూత్ ఫర్ సేవా సంస్థ
• అభివృద్ధే ధర్మసేనా యూత్ లక్ష్యం

బ్యాగులు పంపిణీ చేస్తున్న యూత్ ఫర్ సేవా సభ్యులు



జిన్నారం: సామాజికసేవ కోసం యువకులు ఎంతో కృషి చేస్తూ, గ్రామాల్లో చైతన్యం అవగాహన కల్పిస్తూ ఔరా అనిపిస్తున్నారు. కొందరు యూత్ ఫర్ సేవా సంస్థ పేరిట మూడేళ్లుగా మండలంలో పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టగా.. ధర్మసేనా యూత్ సభ్యులు గ్రామంలోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు.

సామాజిక సేవలో యూత్ ఫర్ సేవా

హైదరాబాద్ కేంద్రంగా విద్యార్థులు, ఉద్యోగస్థులు, యువత కలిసి ఏర్పాటు చేసిన స్వచ్ఛంద సంస్థ యూత్ ఫర్ సేవా. సంస్థ పేరులో ఉన్నట్లే సేవల కోసమే ఇందులోని యువజనులు స్వచ్ఛంద కార్యక్రమాలు చేపట్టారు. సోలక్‌పల్లికి చెందిన శ్రీశైలంయాదవ్ 2014 సంవత్సరం నుంచి 15 మంది వలంటరీలతో తమ కార్యకలాపాలు ప్రారంభించారు. ఈ సంస్థ జిల్లా కో ఆర్డినేటర్‌గా ఉన్న శ్రీశైలంయాదవ్ ఆధ్వర్యంలో యూత్ ఫర్ సేవా తరపున విద్యా, వైద్యం, పర్యావరణ రక్షణ అంశాలపై వివిధ కార్యక్రమాలను చేపట్టారు. ఇందుకు పలు పాఠశాలలను వేదికలుగా చేసుకుని విద్యార్థులను చైతన్యవంతం చేస్తున్నారు. విద్యార్థులకు ఆరోగ్య రక్షణ, పర్యావరణ ఆవశ్యకత, పరిసరాల పరిశుభ్రత, ప్లాస్టిక్ వినియోగం ప్రభావాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. అదే విధంగా మూడేళ్లుగా పలు పాఠశాలల విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, పుస్తకాలు, ఇతర విద్యా పరికరాల పంపిణీ, క్రీడా, వ్యాసరచన, వకృత్య పోటీల నిర్వాహణ, బహుమతులు అందజేత చేపట్టారు. ఇక ఉచితంగా రాళ్లకత్వ, ఊట్ల, దాదిగూడెం, శివానగర్ గ్రామాల పాఠశాల విద్యార్థులకు సంస్థ సభ్యులు ట్యూషన్లు నిర్వహిస్తున్నారు. కాగా సంస్థ ఆధ్వర్యంలో హైదరాబాద్ షేక్‌పేటలోని ఇంజనీరింగ్ కళాశాలలో 'చిగురు' పేరిట ప్రతి ఏటా పోటీ పరీక్షలను నిర్వహిస్తామని యూత్ ఫర్ సేవా జిల్లా కో ఆర్డినేటర్ శ్రీశైలంయాదవ్ తెలిపారు. పాఠశాలలో గురువులు, తల్లిదండ్రుల విషిష్టతను తెలిపేలా గతేడాది దాదిగూడెం పాఠశాలలో పాదపూజ పేరిట కార్యక్రమం నిర్వహించామన్నారు. తమ సంస్థ తరపున మండలంతో పాటు జిల్లాలోనూ సేవా కార్యక్రమాలను మరింతగా విస్తరిస్తామని వారు తెలిపారు.

గ్రామానికి అండ

మండలంలోని రాళ్లకత్వ గ్రామానికి చెందిన ధర్మసేనా యూత్ స్థానిక సమస్యల పరిష్కారం, సామాజిక, విద్య రంగాల్లో అందిస్తున్న సేవలు ప్రశంసనీయం. మండల యువజన సంఘాల అధ్యక్షుడిగా పనిచేస్తున్న రామకృష్ణ ఆధ్వర్యంలో రాళ్లకత్వలోని సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తున్నారు. ఇక్కడ ధర్మసేన యూత్ పేరిట ఏర్పాటు చేసిన యువజన సంఘం ఆధ్వర్యంలో గతేడాది స్థానిక చెరువుకు గండిపడగా స్వచ్ఛందంగా యువకులు పూడ్చేశారు. ప్రతి ఏటా పాఠశాల విద్యార్థులకు క్రీడా పోటీల నిర్వాహణ, స్వచ్ఛభారత్, హరితహారం కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ సంఘం ఆధ్వర్యంలోనే ప్రజల కోసం ఒక బస్టాండ్ నిర్మించడం విశేషం. గ్రామానికి ఏ సమస్య వచ్చినా.. ప్రజా ప్రతినిధులకు సహకరిస్తూ పరిష్కరించడంలో యూత్ సభ్యులు పాల్గొంటున్నారు. ఇలా యువకులు స్వచ్ఛందంగా సేవ చేయడాన్ని పలువురు ప్రశంసిస్తున్నారు.

సేవే లక్ష్యం



గ్రామాల అభివృద్ధిలో సహకారం, సమాజ సేవే లక్ష్యంగా యూత్ ఫర్ సేవా సంస్థ పని చేస్తున్నది. మా సంస్థ ఉమ్మడి జిల్లా పరిధిలో కార్యకలాపాలు చేపడుతుంది. జిన్నారం మండలంలోని ఐదు గ్రామాల్లో నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం.

- శ్రీశైలంయాదవ్, జిల్లా కో ఆర్డినేటర్

సామాజిక సేవే లక్ష్యం



మండలంలోని యువజన సంఘాల ఆధ్వర్యంలో సామాజిక సేవ చేయడమే మా లక్ష్యం. ముందుగా సొంత గ్రామంలో సేవా కార్యక్రమాలు చేపట్టాం. మండల సంఘాల ఆధ్వర్యంలోను పలు కార్యక్రమాలు చేపడతాం.

- రామకృష్ణ, మండల యువజన సంఘాల సమితి అధ్యక్షుడు







పోటీ పరీక్షల విజేతలకు సరిఫికేట్స్ అందజేత...., పాఠశాలలో ఆరోగ్యంపై అవగాహన...., చెరువు గండిని పూడ్చేస్తున్న యువకులు

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

ఉద్యోగపర్వం

• టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ముత్యాలు



నర్సాపూర్‌రూరల్: సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలి. సర్వీస్ రూల్స్, జోనల్ వ్యవస్థను కొనసాగిస్తూ మూడంచెల విధానంతో ప్రమోషన్లు, బదిలీలు చేపట్టాలి. పండిట్, పీఈటీలకు పదోన్నతులు కల్పించాలి. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను సెమీరెసిడెన్షియల్ పాఠశాలలుగా మార్చాలి. స్పెషల్ టీచర్స్‌గా పనిచేసిన ఉపాధ్యాయులకు నోషనల్ ఇంక్రిమెంట్స్ ఇవ్వాలి. జిల్లాలో ఖాళీగా ఉన్న ఎంఈవో పోస్టులు, డీఈవో కార్యాలయంలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలి. ఎంఆర్సీ కార్యాలయంలో రెగ్యులర్ పోస్టులను మంజూరు చేయాలి. అన్ని పాఠశాలలకు స్థల విస్తీర్ణ పరిధిని నిర్ణయిస్తూ రెవెన్యూ అధికారులు ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలి. సీపీఎస్ విధానం రద్దు కోసమే పోస్టుకార్డు ఉద్యమాన్ని చేపట్టాం. నిరసనలు, వినతిపత్రాలతో అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నాం. జిల్లాలో ఉపాధ్యాయులకు ఏ సమస్య వచ్చినా టీపీటీఎఫ్ ముందుండి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తున్నది.

శ్రావణ మాసం... ప్రతి రోజూ ప్రత్యేకమే



కోహెడ: పవిత్ర మాసాల్లో శ్రావణం ఒకటి. శ్రావణ మాసంలో సోమ, మంగళ, శుక్రవారాలకు ఎంతో ప్రత్యేకత ఉంది. మొదటి సోమవారం పాడ్యమితో ప్రారంభమవుతుంది. సోమవారం ఆది దేవత జౌడేశ్వరికి పూజలు చేస్తే సత్ఫలితాలు లభిస్తాయి. ఈ మాసంలో ఒక్కో రోజు ఒక్కో దేవుడిని పూజిస్తారు. సోమవారం శివునికి అభిషేకం, మంగళవారం మంగళగౌరి వ్రతం, బుధవారం అయ్యప్పస్వామి, విఠలుడికి పూజలు, గురువారం సాయిబాబా, గురుదేవుడికి ఆరాధన పూజలు, శుక్రవారం లక్ష్మీదేవి, తులసీకి, శనివారం ఆంజనేయుడు, వెంకటేశ్వరుడు, శనేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. శ్రావణ మాసంలో రెండో సోమవారం శుక్లాష్టమి ఆదిదేవత, అష్టమాతృలకు ఫలము, దుర్గతి నాశనం, మూడో సోమవారం పౌర్ణమి, ఆదిదేవుడు చంద్రుడు ఈ రోజు పూజలు చేయడం ద్వారా ధన, ధాన్య ఆయురారోగ్యాలు భోగ భాగ్యాలు కలుగుతాయి ఆ రోజు అన్నా చెల్లెల్ల అనుభందానికి ప్రతీకగా రాఖీ పౌర్ణమి నిర్వహిస్తారు. నాల్గో సోమవారం బహుళసప్తమి సూర్యభగవానుడికి పూజలు చేయడం ద్వారా ఆయురారోగ్య ప్రాప్తి కలుగుతుంది. ఈ మాసం శభముహుర్తాలకు అనుకూలం. నెల రోజుల పాటు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేస్తే మంచి జరుగుతుంది. ప్రతి ఒక్కరూ శ్రావణ మాసంలో శివుడికి అభిషేకం చేయడం ఎంతో శ్రేష్టం.

2018 మార్చి నాటికి

రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు భగీరథ నీరు

- ప్రస్తుతం 3వేల గ్రామాలకు సరఫరా
- సిద్దిపేట జిల్లాలో సెప్టెంబర్‌కు మిషన్ భగీరథ పనులు పూర్తి
- ఆర్‌డబ్ల్యూఎస్ సీఈ విజయ్ ప్రకాష్


మాట్లాడుతున్న ఆర్‌డబ్ల్యూఎస్ సీఈ విజయ్ ప్రకాష్

హుస్నాబాద్ : 2018 మార్చి నాటికి రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు మిషన్ భగీరథ ద్వారా మంచినీరు సరఫరా చేస్తామని ఆర్‌డబ్ల్యూఎస్ సీఈ విజయ్ ప్రకాష్ తెలిపారు. గురువారం హుస్నాబాద్ పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన మిషన్ భగీరథ కాంట్రాక్టర్ల సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో 22వేల గ్రామాలుండగా ఇప్పటికే మూడు వేల గ్రామాలకు తాగునీరు సరఫరా అవుతుందన్నారు.సిద్దిపేట జిల్లా మొత్తంలో సెప్టెంబర్ నెల వరకు ఈ పనులు పూర్తి చేసి అక్టోబర్‌లో తాగునీరు అందిస్తామన్నారు. అన్ని గ్రామాలకు తాగునీరు అందించే జిల్లాగా దేశంలో సిద్దిపేట మొదటిది అవుతుందని తెలిపారు.ముఖ్యంగా హుస్నాబాద్ డివిజన్‌లోనే పనులు చేయాల్సి ఉందని చెప్పారు. హుస్నాబాద్‌లో 187 గ్రామాలకు 115 ట్యాంకులు నిర్మించాల్సి ఉందని, 63 వరకు గ్రౌండ్ లెవెల్ పూర్తయిందన్నారు. సిద్దిపేటలో 30 గ్రామాలు దుబ్బాకలో 20 గ్రామాలు మిగిలాయని తెలిపారు.గజ్వేల్‌లో 243 గ్రామాల్లో రెండు నెలల్లో ఈ పనులు పూర్తి చేశామని వెల్లడించారు. హుస్నాబాద్‌కు హుజూరాబాద్ నుంచి భగీరథ ద్వారా తాగునీరు సరఫరా అవుతుందన్నారు. ఒక్కరికి వంద లీటర్ల చొప్పున తాగునీరు ఇస్తామని,ప్రతి నల్లాకు ఫ్లో కంట్రోల్ వాల్ ఏర్పాటు చేస్తున్నామని, దీని ద్వారా నిమిషానికి ఐదు లీటర్ల నీరు వస్తుందని తెలిపారు.ఎత్తు ఉన్నా, వంపు ఉన్నా అందరికి సమానంగా నీరు వస్తుందని వెల్లడించారు. ఇళ్లతో పాటు ప్రభుత్వ కార్యాలయాలకు, పాఠశాలలకు, అంగన్‌వాడీ కేంద్రాలకు ఉచితంగా సరఫరా జరుగుతుందని, పరిశ్రమలకు మాత్రం చార్జీలు వర్తిస్తాయన్నారు. ఇబ్బందులుంటే చెప్పండి వాటిని పరిష్కరిస్తామని, పనులు మాత్రం వేగంగా చేయాలన్నారు.ఎస్‌ఈ కార్యాలయానికి సంగారెడ్డికి పోవాలంటే ఇబ్బందులు ఏర్పడుతున్నాయని పేర్కొనడంతో 15 రోజుల్లో సిద్దిపేటలో ఎస్‌ఈ కార్యాలయం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ అడ్వయిజర్ నర్సింగరావు,ఎస్‌ఈ శ్రీనివాసాచారి, డీఈ జానకి పాల్గొన్నారు.

భార్య కాపురానికి రావడం లేదని

యువకుడి ఆత్మహత్య

- సూసైడ్ నోట్ రాసి బీరువాకు అతికించిన వైనం


మృతి చెందిన రవి (ఫైల్)

కోహెడ: మండలంలోని తంగళ్లపల్లి గ్రామానికి చెందిన యాటెల్లి రవి (26) అనే యువకుడు భార్య కాపురానికి రావడం లేదని మనస్తాపానికి గురై గురువారం పురుగుల మందుతాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గ్రామస్థులు, పోలీసుల కథనం ప్రకారం రవికి మూడు నెలల క్రితం చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామానికి చెంది సోనా అనే యువతితో వివాహం జరిగింది. ఇటీవల ఆషాఢ మాసం కావడంతో తన తల్లిగారి ఇంటికి వెళ్లింది. రవి పలు మార్లు ఫోన్ చేసి స్పందించ లేదు. మూడు రోజుల క్రితం 'సారీ రవి'అని సెల్ ఫోన్‌కు సోనా మెసెజ్ చేసింది. దీంతో రవి తీవ్ర మనస్థాపానికి గురయ్యాడు. తల్లిదండ్రులు,తమ్ముడికి తాను చనిపోతున్నానని, బంగారం , నగదు ఎక్కడెక్కడ ఉంది అనే వివరాలతో పాటు క్షమించు అమ్మ అంటూ సూసైడ్ నోట్ రాశారు. దానిని బీరువాకు అతికించి గురువారం తెల్లవారు జామున ఇంట్లో పురుగుల మందు తాగాడు.దీంతో కుటుంబ సభ్యులు 108కు సమాచారం అందించారు. కరీంనగర్ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యంలో మృతిచెందాడు.

ప్రకృతి వ్యవసాయంపై ఒకరోజు శిక్షణ

సిద్ది పేట మున్సిపాలిటీ : సిద్దిపేట ప్రాంత రైతులకు సుభాష్ పాలేకర్ ప్రకృతి వ్యవసాయ విధానంపై ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గ్రామ భారతి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఆత్మ కమిటీ వారి సౌజన్యంతో ఆదివారం కొముర వెళ్లి మండలం, మర్రిముచ్చాల గ్రామంలోని సామ ఎల్లారెడ్డి వ్యవసాయ క్షేత్రంలో ఉదయం 10 గంటల 30 నిమిషాల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ శిక్షణ కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

బస్టాండ్‌లో చైన్ స్నాచింగ్

- రెండున్నర తులాల బంగారు గొలుసులు అపహరణ


విలపిస్తున్న వృద్ధురాలు

గజ్వేల్‌అర్బన్: గజ్వేల్ బస్టాండ్‌లో చైన్ స్నాచింగ్ జరిగి రెండున్నర తులాల గొలుసులను గుర్తు తెలియని దుండగులు అపహరించుకుపోయారు. ఎస్‌ఐ కమలాకర్ తెలిపిన వివరాల ప్రకారం జగదేవ్‌పూర్ మండలం పీర్లపల్లికి చెందిన పంజాల బాలమణి తన కోడలు పంజాల నవిత స్వగ్రామమైన గజ్వేల్ మండలం మక్తమాసాన్‌పల్లికి కోడలుతో కలిసి వెళ్లి తిరిగి తన గ్రామానికి బయలుదేరింది. గజ్వేల్ పట్టణంలోని బస్టాండ్‌లో బస్సు ఎక్కేందుకు ప్రయత్నిస్తున్న క్రమంలో గుర్తు తెలియని వ్యక్తులు మెడలోని బంగారు గుండ్లు, ఏనెలు తెంపుకొని పారిపోయారు. దీంతో వృద్ధురాలు ఒక్కసారిగా షాక్‌కు గురై రోధనలో మునిగిపోయింది. ఈవిషయమై కోడలు నవిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

ఇరు వర్గాల మధ్య ఘర్షణ కేసు నమోదు

గజ్వేల్‌అర్బన్: ఇరు వర్గాల మధ్య ఘర్షణ విషయంలో కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు గజ్వేల్ ఎస్‌ఐ కమలాకర్ తెలిపారు. గజ్వేల్ పట్టణంలోని పంజాబ్ నేషనల్ బ్యాంక్ వద్ద నర్సింలు, అశోక్, శివకుమార్, కిరణ్, సంజయ్‌కుమార్, ఈశ్వర్, రామ్మోహన్, శ్రీరామ్, సంజయ్‌లు రెండు గ్రూపులుగా ఘర్షణకు దిగారు. ఈ విషయం గుర్తించిన బ్లూకోడ్ పోలీసులు ఇరువర్గాలను శాంతింపజేసి పోలీస్‌స్టేషన్‌కు తీసుకొచ్చారు. శాంతిభద్రతలకు భంగం కలిగించినందుకు గానూ ఇరువర్గాలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు.

డ్రగ్స్ మానసిక స్థితిని దిగజారుస్తుంది

- ఎక్సైజ్ సూపరింటెండెంట్ విజయ్ భాస్కర్‌రెడ్డి

సిద్ది పేట రూరల్ : డ్రగ్స్ వాడకం వల్ల మనిషి మానసిక స్థితిని దిగజారుస్తుందని సిద్దిపేట జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ విజయ్ భాస్కర్‌రెడ్డి అన్నారు. గురువారం సిద్దిపేట మండలం పొన్నాల పరిధిలోని ఇందూర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో డ్రగ్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. మంచి చెడులను గ్రహించే శక్తి విద్యార్థులకు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇంటర్ విద్యాశాఖ అధికారి నాగముని కుమార్, ఇందూర్ కళాశాల ప్రిన్సిపల్ ప్రభుజి బెంకప్, ఎక్సైజ్ సీఐ చాణాక్య, ఎస్‌ఐ విజయ్ కుమార్, నర్సింలు పాల్గొన్నారు.

బిల్లు కావాలంటే పర్సంటేజీ ఇవ్వాల్సిందే?

- ఆర్ అండ్ బీలో ఏఈ మధ్యవర్తిత్వం
- అధికార పార్టీ సర్పంచ్‌కే చుక్కలు చూపిస్తున్న అధికారి
- పనిలో పర్సంటేజీతో పాటు అదనంగా రూ.67 వేలు నొక్కేసిన వైనం
- డబ్బులడిగితే కాకిలెక్కలు చూపిన ఏఈ

సిద్ది పేట రూరల్: పర్సంటేజి ఇవ్వనిదే అక్కడ పని కాదు. అటెండర్ నుంచి ఉన్నతాధికారి వరకు అందరికీ ముడుపులు చెల్లించాల్సిందే లేదంటే మీకు బిల్లు ఎలా వస్తుందనుకున్నావ్. టెండర్ ఎవరి పేరు మీద ఉంటే నీకేంటి? ఎంబీ రికార్డ్ చేసి డబ్బులు ఇప్పిస్తే చాలుకదా? నీ గ్రామం అభివృద్ధి చెందాలంటే కొంత వదులుకోవాల్సిందే, అదో పెద్ద కాంట్రాక్ట్ సంస్థ, వారు ఇలాంటి చిన్నచిన్న పనులు చేయరు, మీరే చేసుకోవాలి... ఆర్ అండ్ బీ శాఖ అసిస్టెంట్ ఇంజనీరు సిద్దిపేట మండలంలోని ఓ గ్రామ సర్పంచ్‌తో మాట్లాడిన మాటలివి. నిర్మాణ పనులు పూర్తిచేసి 20నెలలు గడుస్తుండడంతో బిల్లు ఇవ్వాలని అధికార పార్టీ సర్పంచ్ అడిగితే ఆర్ అండ్ బీ సిద్దిపేట మండల ఏఈ ఇచ్చిన సమాధానం ఇది.

సిద్దిపేట మండలం ఎల్లుపల్లి గ్రామం నుంచి బక్రిచెప్యాల మీదుగా రాజీవ్ రహదారి నాగులబండ వరకు బీటీరోడ్డు నిర్మించేందుకు రూ.90లక్షలు మంజూరయ్యాయి. ఇందులో బక్రిచెప్యాల నుంచి నాగులబండ వరకు పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో, ఎల్లుపల్లి నుంచి బక్రిచెప్యాల వరకు ఆర్ అండ్ బీ శాఖ వారు నిర్మాణ పనులు చేపట్టారు. ఇదే టెండర్ పరిధిలో ఎల్లుపల్లి గ్రామంలో రూ.5.80లక్షలతో సైడ్ డ్రెయినేజీ నిర్మించాల్సి ఉండగా అ పనిని కాంట్రాక్టర్ చేయలేదని గ్రామ సర్పంచ్‌తో ఏఈ రవి చెప్పారు. అంతేగాక.. కాంట్రాక్టర్‌తో మాట్లాడతానని, ఆ డ్రెయినేజీ పనులు చేపట్టాలని సర్పంచ్‌కు సూచించారు. 2015 సంవత్సరంలో నిధులు మంజూరవగా అదే ఏడాది నవంబరు మాసంలో ఎల్లుపల్లి సర్పంచ్ పూల బాలకృష్ణారెడ్డి రూ.5.80లక్షలతో సైడ్ డ్రెయినేజీ పనులు పూర్తిచేశారు. అనంతరం ఎంబీ రికార్డు చేసి బిల్లు విడుదల చేయాలని కోరగా 2016, నవంబరులో రూ.50వేలు సాయిరాం కన్‌స్ట్రక్షన్స్ సంస్థ ఖాతా నుంచి సర్పంచ్ ఖాతాలోకి జమ చేశారు. మిగతా బిల్లు ఇవ్వాలని కోరగా మరికొన్ని నెలలకు రూ.3.50 లక్షల నగదును ఏఈ రవి సర్పంచ్ బాలకృష్ణారెడ్డికి అప్పగించారు. ఇంకా రావాల్సిన డబ్బు గురించి ఏఈని అడుగగా మీకు ఇంతే వస్తాయని, ఎంబీ రికార్డ్ ఆధారంగానే నిధులు విడుదలవుతాయని చెప్పి చేతులు దులిపేశారు. దాంతో ఎంబీ ఎంత రికార్డు నమోదు చేశారో ఏఈ చెప్పకపోవడంతో సదరు సర్పంచ్ సమాచార హక్కు చట్టం ద్వారా వివరాలు సేకరించారు.

అందులో రూ.5.80 లక్షలకు ఎంబీ రికార్డు నమోదు చేసినట్టు తెలిసింది. అసలు విషయం సర్పంచ్‌కు తెలిసిపోడంతో మిగతా రూ.1.80లక్షలు ఇవ్వాలని ఏఈని కోరగా చిట్టాపద్దులు వివరించారు. వర్క్ ఆఫ్ ఎస్టిమేట్, వర్క్ ఆఫ్ అగ్రిమెంట్, ఆఫీసు రికవరీలకు కలిపి 4శాతం, కాంట్రాక్టర్‌కు 4శాతం గుడ్‌విల్ ఇవ్వాల్సి ఉంటుంది అంటూ కాకిలెక్కలు చూపించాడు. ఏఈ రవి చెప్పిన పర్సంటేజీల ప్రకారం సర్పంచ్‌కు రూ.4,67,000 రావాల్సి ఉండగా రూ.4లక్షలే ఇచ్చి చేతులెత్తేశాడు. తనకు సంబంధం లేని పనిని చేయించి రూ.1.80లక్షలు నష్టపరిచారని బాలక్రిష్ణారెడ్డి వాపోయాడు.

అధికార పార్టీ సర్పంచ్‌కే అధికారులు అన్యాయం చేస్తుంటే ఇతరుల పరిస్థితి ఏమిటని ఆయన ప్రశ్నిస్తున్నాడు. సిద్దిపేటలో పర్సంటేజి లేనిదే ప్రభుత్వ అధికారులు ఏ పని చేయడం లేదనాడానికి ఈ ఏఈ వ్యవహారమే నిదర్శనమని చెప్పవచ్చు. ఈ వ్యవహారంపై ఏఈ రవిని ఫోన్‌లో వివరణ తీసుకునేందుకు 'ఆంధ్రజ్యోతి' ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు.

జిల్లాలో కొత్తగా 15 సహకార బ్యాంకుల ఏర్పాటు

- 'ఏ' క్లాస్ బ్యాంకుగా డీసీసీబీ
- గత ఏడాది రూ.323 కోట్ల పంట రుణాలు
- గ్రామాల్లో గృహ రుణాలు
- స్వయం సహాయక సంఘాలకు, చిరు వ్యాపారులకు రుణాలు
- ఉమ్మడి మెదక్ డీసీసీబీ సీఈవో మంచె శ్రీనివాస్

జగదేవ్‌పూర్: ఉమ్మడి మెదక్ జిల్లాలో నూతనంగా 15 సహకార బ్యాంకులను ఏర్పాటు చేస్తున్నట్లు ఉమ్మడి మెదక్ జిల్లా కేంద్రం సహకార బ్యాంకు సీఈవో మంచె శ్రీనివాస్ తెలిపారు. జగదేవ్‌పూర్‌లో కొత్తగా ప్రారంభించిన సహకార బ్యాంకును గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటికే ఎనిమిది బ్యాంకు శాఖలు ప్రారంభం కాగా, మరో 7 శాఖలను ఈ నెలాఖరు వరకు ప్రారంభిస్తామన్నారు. గత ఏడాది రూ.323కోట్ల పంట రుణాలివ్వగా, కొత్తగా రూ.42కోట్ల రుణాలు అందించామన్నారు. మొత్తం రూ.480కోట్లను రుణాల కింద ఇవ్వగా, రూ.750కోట్ల టర్నోవర్ కావడంతో డీసీసీబీని 'ఏ' క్లాస్ బ్యాంక్‌గా గుర్తించామని ఆయన పేర్కొన్నారు. కాగా భూమిలేని సన్నకారు రైతులను ప్రోత్సహించడానికి పాడి పరిశ్రమకు రుణాలిస్తున్నామని చెప్పారు. నాబార్డు సహకారంతో విజయ డెయిరీతో టైఅప్ చేసుకొని గ్రూపులుగా ఏర్పాటుచేసి రుణాలివ్వడం జరుగుతుందని, సిద్దిపేట జిల్లాలో 3500 గ్రూపులకు రూ.30కోట్ల రుణాలిచ్చామని సీఈవో శ్రీనివాస్ వివరించారు. అలాగే స్వయం సహాయక సంఘాలకు కూడా రుణాలిస్తున్నామన్నారు. చిరువ్యాపారస్తుల కోసం 'స్వయంకృషి' పథకాన్ని ప్రవేశపెట్టామని, ఈ పథకం ద్వారా చిన్న వ్యాపారులకు రూ.50వేల నుంచి రూ.2లక్షల వరకు రుణాలిస్తామని పేర్కొన్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో గృహ రుణాలు, విదేశాలలో ఉన్నత చదువుల కోసం రుణాలిస్తామన్నారు. సహకార బ్యాంకులలో డిజిటల్ లాకర్లు ఏర్పాటు చేశామన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న సీఈవో శ్రీనివాస్

ఈ సమావేశంలో డీసీసీబీ జనరల్ మేనేజర్లు వెంకటేశం సంపత్‌కుమార్, డీజీఎం శ్రీనివాస్, బ్రాంచి మేనేజర్ నాగభూషణం తదితరులున్నారు.

కమ్యూనిస్టు పార్టీలో నూతనోత్తేజం

- జిల్లా కేంద్రంలో పెరుగుతున్న పోరాటాలు
- రాష్ట్ర, జాతీయ నాయకుల రాకతో కార్యకర్తల్లో ఆనందం



సిద్దిపేటలో జరిగిన సభలో వేదికపై విశ్వజిత్, చాడ వెంకట్‌రెడ్డి, హాజరైన విద్యార్థులు(ఫైల్ ఫొటోలు)

సిద్ది పేట అర్బన్: భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) నాయకులు నూతనోత్తేజంతో ఉద్యమాల ఊపును పెంచారు. జాతీయ, రాష్ట్ర ప్రధాన నాయకులు, పార్టీ పెద్దలు సిద్దిపేట జిల్లా వైపు మొగ్గు చూపుతూ ఇక్కడి కార్యక్రమాలకు హాజరుకావడంతో కార్యకర్తల్లో మరింత ఉత్సాహాన్ని నింపింది. ప్రైవేటు విద్యారంగ సమస్యలపై, ఫీజుల దోపిడీపై సీపీఐ అనుబంధ సంఘాలైన ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్‌లు కూడా సమరశీల పోరాటాలు నిర్వహిస్తూ విద్యార్థులతో మమేకమవుతున్నారు. విద్యార్థి, యువజన సంఘాల నాయకులకు పార్టీ ప్రధాన నాయకుల అండదండలు పుష్కలంగా ఉండటంతో మరింత ఉరకలు వేస్తూ తమదైన శైలిలో సమస్యలపై పోరాటాలు చేస్తున్నారు. ఇందుకు మొన్నటి ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ లాంగ్ మార్చ్ సభ విజయవంతం కావడమే ఉదాహరణ. కన్యాకుమారిలో మొదలైన లాంగ్ మార్చ్ ఐదు రాష్ట్రాల్లో తిరిగి తెలంగాణలోని సిద్దిపేట జిల్లాకు రావడం, అందులో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శులు విశ్వజిత్‌కుమార్, తిరుమలై రణ, జేఎన్‌టీయూ నాయకులు అమ్రిత, కేరళ మాజీ మంత్రి వినయ్ విశ్వం, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి పాల్గొనడం ఆయా సంఘాల కార్యకర్తలకు జిల్లా ఉద్యమంలో మరింత బలాన్ని ఇచ్చింది. బహిరంగ సభకు ఎంతో కష్టపడి దాదాపు 800మంది విద్యార్థులను సమకూర్చారు. అంతకుముందు జైల్‌భరో కార్యక్రమానికి జాతీయ కార్యదర్శి నారాయణ రావడం, కార్యక్రమం విజయవంతమవడం సీపీఐ పార్టీకి కలిసొచ్చాయి.

భవిష్యత్తులో మరిన్ని పోరాటాలు

- మంద పవన్, సీపీఐ జిల్లా కార్యదర్శి



ప్రజావ్యతిరేక పాలనపై భవిష్యత్తులో మరిన్ని పోరాటాలు చేస్తాం. హామీలను తుంగలో తొక్కి మాఫియా పాలన చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి బుద్ధిచెప్పేలా ప్రజల్లో చైతన్యం తెస్తాం.

విద్యారంగ సమస్యలపై పోరాటం

- మన్నె కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి



ప్రైవేటు కార్పొరేట్ సంస్థలకు పెద్దపీట వేస్తున్న ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తాం. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి. ఇంటికో ఉద్యోగం హామీని సీఎం నిలబెట్టుకోవాలి.

పుట్టిన బిడ్డకు తల్లిపాలే శ్రేష్టం

- 'పొన్నాల'లో సామూహిక సీమంతం
- మాతాశిశు సంక్షేమ శాఖ రీజినల్ కోఆర్డినేటర్, సీడీపీవో


గర్భిణులకు సామూహిక సీమంతం చేస్తున్న అధికారులు విజయ, స్వప్న

సిద్ది పేట అర్బన్: బిడ్డ పుట్టిన వెంటనే తల్లి పాలను తాగిస్తే బలవర్ధకమైన పోషకాలు లభించి ఆరోగ్యంగా ఉంటారని మాతాశిశు సంక్షేమ శాఖ రీజినల్ కోఆర్డినేటర్ బూర విజయ, సీడీపీవో స్వప్న పేర్కొన్నారు. సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల గ్రామంలో గురువారం జరిగిన సామూహిక సీమంతం కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడారు. బిడ్డ పుట్టినప్పటి నుంచి ఆరు నెలల వరకు తల్లిపాలు తప్ప ఎలాంటి ఆహారం ఇవ్వవద్దని సూచించారు. బాలింతలు పౌష్టికాహారం తీసుకుంటూ, విశ్రాంతి తీసుకోవాలన్నారు. సమయానికి వైద్యులను సంప్రదించి మందులు వాడితే తల్లీ, బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ భూసాని రాజమణి, టీఆర్ఎస్ నాయకులు భూసారి శ్రీనివాస్, ఏఎన్ఎం, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా అడవులను తీర్చిదిద్దుతాం

- టీఎస్ఎఫ్‌డీసీ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి
- మినాజీపేట రిజర్వ్ ఫారెస్టులో 'హరితహారం'


మొక్కను నాటుతున్న బండ నరేందర్‌రెడ్డి

వర్గల్: రాష్ట్రంలోని అడవులను సుందరవనాలుగా చేస్తామని తెలంగాణ ఫారెస్టు డెవలప్‌మెంట్ కార్పొరేషన్(టీఎస్ఎఫ్‌డీసీ) చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి అన్నారు. గురువారం వర్గల్ మండలం మినాజీపేట రిజర్వ్ ఫారెస్టులో నిర్వహించిన 'హరితహారం'లో మొక్కను నాటి మాట్లాడారు. అడవుల సంరక్షణకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ ఫారెస్టులో హరితహారం ద్వారా 50 హెక్టార్లలో 1,27,765 నీలగిరి మొక్కలను నాటనున్నామని, ఇప్పటివరకు 12 హెక్టార్లలో 23వేల మొక్కలు నాటించామన్నారు. వర్షాలు లేకపోవడంతో మిగతా మొక్కలు నాటలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్టు డివిజనల్ మేనేజర్ శిరీష, ప్లాన్‌టేషన్ మేనేజర్ జమీలా బేగం, గణేశ్, డీపీఎంలు మధుసూదన్, నిలకంఠం, రమేశ్ పాల్గొన్నారు.

రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలి

- రాష్ట్ర సీడ్ కార్పొరేషన్ జీఎం వీకే సింగ్
- సీఎం దత్తత గ్రామాల్లో పంటల పరిశీలన

మర్కుక్/జగదేవ్‌పూర్: రైతులు సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించాలని రాష్ట్ర సీడ్ కార్పొరేషన్ జీఎం వీకే సింగ్ సూచించారు. సీఎం కేసీఆర్ దత్తత గ్రామాలైన మర్కుక్ మండలం ఎర్రవల్లి, నర్సన్నపేటల్లో గురువారం పంటలను ఆయన పరిశీలించి, మాట్లాడారు. రైతలు సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటిస్తే పెట్టుబడులు తగ్గి, అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. దత్తత గ్రామాల్లో విత్తనోత్పత్తి చేస్తున్నందున వ్యవసాయాధికారుల సూచనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. అనంతరం నర్సన్నపేట గ్రామంలో సోయాబీన్ పంటను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. వీకే సింగ్ వెంట మర్కుక్ మండల వ్యవసాయాధికారి రమేశ్‌యాదవ్, రైతులు ఉన్నారు.


సోయాబీన్ పంటను పరిశీలిస్తున్న వీకే సింగ్

కోమటిబండను
సందర్శించిన ఐఏఎస్‌లు

• మిషన్‌భగీరథపై ఐఏఎస్‌లకు వివరించిన కలెక్టర్

గజ్వేల్‌అర్బన్‌: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ కార్యక్రమం తీరుతెన్నులపై రాష్ట్ర ఐఏఎస్‌ల బృందం గురువారం క్షుణ్ణంగా పరిశీలించింది. నీటిసరఫరా, సమస్యల పరిష్కారం, నీటి నిలువ, పంపింగ్ లాంటి విషయాలను కలెక్టర్ వెంకట్రామారెడ్డి, గడ ప్రత్యేకాధికారి హనుమంతరావు, మిషన్‌భగీరథ ఎస్‌ఈ విజయప్రకాశ్, ఈఈ రాజయ్య 31మంది సభ్యులతో కూడిన ఐఏఎస్‌ల బృందానికి వివరించారు. ఐఏఎస్‌లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రప్రభుత్వం కుళాయి ద్వారా ఇంటింటికీ నీటిసరఫరా చేసేందుకుగానూ మిషన్ భగీరథ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. ఐఏఎస్‌ల బృందంలో బీపీ ఆచార్య, సురేష్‌చంద్ర, జగదీశ్వర్, శ్రీలక్ష్మీ, మహేశ్‌దత్‌ఎక్కా, పార్థసారథి, ఉమేర్ జలీల్‌లు ఉన్నారు.

15 రోజుల్లో భూసేకరణ పూర్తి చేస్తాం : కలెక్టర్

గజ్వేల్‌అర్బన్‌: 15 రోజుల్లో రింగురోడ్డు భూసేకరణ పూర్తిచేస్తామని కలెక్టర్ వెంకట్రామారెడ్డి అన్నారు. పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో రింగురోడ్డు భూసేకరణ ప్రక్రియ, విస్తరణ పనులపై గురువారం కలెక్టర్ వెంకట్రామారెడ్డి ఆర్అండ్‌బీ ఈఎన్‌సీ రవీందర్‌రావుతో కలిసి సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ గజ్వేల్ రింగ్‌రోడ్డుకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను త్వరలోనే పూర్తిచేస్తామన్నారు. రింగ్‌రోడ్డుకు సంబంధించిన పలు పనులను గురించి గడ అధికారి హనుమంతరావు వారి దృష్టికి తీసుకొచ్చారు. సమావేశంలో ఎస్‌ఈ సురేందర్‌రెడ్డి, ఆర్అండ్‌బీ ఈఈ బాల్‌నర్సయ్య, డీఈఈ బాలప్రసాద్ తదితరులున్నారు.



బంక్‌లో పెట్రోల్ నాణ్యతా ప్రమాణాలు చూస్తున్న జేసీ, తదితరులు

పెట్రోల్ పంపుల్లో
నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

• పరిశీలన కార్డులు ఏర్పాటు చేయాలి : జేసీ పద్మాకర్

సిద్దిపేట టౌన్ : పెట్రోల్ పంపుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని జాయింట్ కలెక్టర్ పద్మాకర్ అన్నారు. గురువారం స్థానిక పెట్రోల్ బంక్ డీలర్ల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కొలతల్లో తప్పులు లేకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. పెట్రోల్ పంపుల్లో నాణ్యతను పరిశీలించడం కోసం కార్డులను వినియోగదారులకు అందుబాటులో ఉంచాలన్నారు. వినియోగదారులకు ఎలాంటి సమస్యలు తలెత్తినా డీఎస్‌వో వెంకటేశ్వర్లు, డీఏఈవో సుజాత్‌అలీ ఫోన్ నం. 8008404696, 9849960103సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో ఇండియన్ ఆయిల్ ఎస్‌వో బాలనాధన్, డీలర్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సురేష్, ప్రతినిధులు శ్రీధర్, కూరలక్ష్మణ్, రాజనరేందర్, రమేష్, ఖలీమ్ పాల్గొన్నారు.

పొన్నం ఆమరణ దీక్షకు
పార్టీలకతీతంగా తరలిరావాలి

• టీపీసీసీ కార్యదర్శి బొమ్మ శ్రీరాంచక్రవర్తి



సమావేశంలో మాట్లాడుతున్న బొమ్మ శ్రీరాంచక్రవర్తి

హుస్నాబాద్ : కరీంనగర్‌లో మెడికల్ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ ఈనెల 5నుంచి కరీంనగర్‌లో చేపట్టే ఆమరణ నిరాహార దీక్షకు పార్టీల కతీతంగా సంఘీభావం తెలుపుతూ భారీసంఖ్యలో తరలిరావాలని టీపీసీసీ కార్యదర్శి బొమ్మ శ్రీరాంచక్రవర్తి కోరారు. గురువారం ఆయన హుస్నాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఐదు లోపు మెడికల్ కాలేజీకు ఎన్‌ఓసీ డిక్లేర్ చేయాలని డిమాండ్ చేశారు. లేనట్లయితే టీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజల నుంచి తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారని హెచ్చరించారు. ఈ సందర్భంగా పొన్నం ఆమరణ దీక్ష పోస్టర్లను ఆవిష్కరించారు. సమావేశంలో డీసీసీ అధికార ప్రతినిధి కేడం లింగమూర్తి, సింగిల్‌విండో చైర్మెన్ బొలిశెట్టి శివయ్య, మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యాల సంజీవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బస్వారాజ్ శంకర్,కర్ణ అశోక్‌బాబు,చిత్తారి రవీందర్,కోనేటి రాములు, గురాల లింగారెడ్డి, మల్లేశం, అక్కు శ్రీనివాస్, చిటుమల్ల రవీందర్,బి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పిట్టలోళ్లు ఫిదా..!

• దేవుడిలా వచ్చాడు మాకు గూడునిచ్చాడు!
• మంత్రి హరీశ్‌పై పిట్టలవాళ్ల ప్రశంసల జల్లు
• నాడు గుడిసెలో నేడు డబుల్ బెడ్‌రూంలోకి
• అంబరాన్నంటిన వారి సంబురం
• నేడు ప్రారంభించనున్న మంత్రి హరీశ్

చిన్నకోడూరు : "నాడు గుడిసెలు... నేడు డబుల్ బెడ్‌రూం ఇళ్లు. అప్పుడు ఎండ వానలకు బిక్కుబిక్కుమంటూ గడిపిన బతుకులు. ఇప్పుడు ఆత్మగౌరవడంతో స్వతంత్రంగా సగర్వంగా బతికేందుకు సిద్ధం. దశదిశ లేని చీకటిమయమైన జీవితాలు. ప్రస్తుతం జీవితానికి ఒక వెలుగు. మనసుకు సంబురం. ఇదంతా దేవుడిలా మంత్రి హరీశ్‌రావు సార్ మాకు ఇచ్చిన సంతోషం". అంటూ పిట్టల వాళ్లు ఫుల్ ఫిదా అయ్యారు. శుక్రవారం డబుల్‌బెడ్‌రూం ఇళ్లలోకి పిట్టలవాళ్లు అడుగుపెట్టనున్నారు.

మండపల్లి మదిర పిట్టలవాడలో 20 కుటుంబాలు నివాసముంటున్నాయి. గతంలో ప్రభుత్వ పథకాలు వీరికి అందేవి కావు. అడవిలో షికారుకు వెళ్తే బుర్ఖలు, పిట్టలు పట్టుకొచ్చి వాటిని అమ్ముకుంటూ జీవనం సాగించేవారు. రాను రాను కొంత షికారు పనులు తగ్గించి కూలీ పనులకు వెళ్తున్నారు. మరికొందరు ఆటోనడుపుకుంటూ స్వతంత్రంగా బతుకుతున్నారు. ఇలా పిట్టల వాళ్లు వారి జీవితాల్లో రాను రాను మార్పులు సంతరించుకున్నాయి. వారి పిల్లలనూ మంచి చదువులు చదివిస్తున్నారు.

గతేడాది దసరా రోజున మంత్రి హరీశ్‌రావు పిట్టల వాడలో డబుల్ బెడ్‌రూం నిర్మిస్తానని చెప్పారు. ఆ రోజు శంకుస్థాపన కూడా చేశారు.అనుకున్నా గడువు కన్నా (దసరా) ముందే పిట్టలవాడలో డబుల్ బెడ్‌రూంలు పూర్తయ్యాయి. ఆ ఇళ్లను నేడు ప్రారంభించనున్నారు. దేవదాయ, గృహనిర్మాణ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, మంత్రి హరీశ్‌రావు ప్రారంభించనున్నారు.



పూర్తయిన డబుల్ బెడ్‌రూంలు

హరీశ్‌రావు దేవుడిలా వచ్చాడు
- కాలియధరమ్ బాయి, రాజు దంపతులు



చీకట్లో ఉండేటోళ్లం. వర్షాలకు నానా ఇబ్బందులు పడేటోళ్లం మావోళ్లు షికారు వెళ్లి పిట్టలు తెచ్చి అమ్ముకొని వచ్చిన డబ్బులతో బతుకుతున్నాం. ఇప్పుడు డబ్బులు రైకిలికి పోతున్నాం ఇల్లు లేక గుడిసెలో ఉంటున్న మాకు హరీశ్ సార్ దేవుడిలా వచ్చి ఇల్లు కట్టించాడు.

చాలా సంతోషంగా ఉంది.
- అనిత , మల్లేశం దంపతులు



మాకు సంతోషంగా ఉంది. అన్ని వసతులు ఏర్పాటు చేస్తున్నారు. ఇదొక కలలా ఉంది. అప్పుడు, ఇప్పుడు చూసుకుంటే మా జీవితాల్లో ఎంతో మార్పు వచ్చింది. సార్ రుణం తీర్చుకోలేనిది.

సొంతగూడు ఇచ్చారు
- కమలమ్మ, శ్రీనివాస్ దంపతులు

మేము ఇంతకు ముందు గుడిసెలో ఉండేటోళ్లం.



ఇపుడు సొంతగూడు దొరికింది. డబుల్ బెడ్‌రూంలు చాలా బాగున్నాయి. కేసీఆర్, హరీశ్‌రావు రుణం తీర్చుకోలేనిది.



గుడిసెల్లో ఉన్న పిట్టలోళ్లు

మొక్కల సంరక్షణకు గ్రామానికో హరిత సైనికుడు

• నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించేందుకు ఏడాది పాటు బృహత్తర ప్రణాళిక
• మొక్కలను సంరక్షించిన ఇద్దరు గిరిపల్లివాసులకు రూ.10వేల ప్రోత్సాహకం
• ఇప్పటికే జిల్లాలో 67 లక్షల మొక్కలు నాటాం : కలెక్టర్ వెంకట్రామారెడ్డి



గిరిపల్లి వాసులకు ప్రోత్సాహకం అందజేస్తున్న కలెక్టర్ వెంకట్రామారెడ్డి

గజ్వేల్‌అర్బన్‌: హరితహారంలో భాగంగా జిల్లాలో నాటిన ప్రతిమొక్కను సంరక్షించేందుకుగాను గ్రామానికో గ్రామ హరిత సైనికుడిని నియమిస్తున్నట్లు సిద్దిపేట కలెక్టర్ వెంకట్రామారెడ్డి అన్నారు. గజ్వేల్ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం నియోజకవర్గంలోని మండలాల వారీగా హరితహారంపై మండల ప్రత్యేకాధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు ఉపాధిహామీ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని 40 గ్రామాలకు 400మంది గ్రామ హరితసైనికులను నియమించి, నాటిన ప్రతిమొక్కను సంరక్షించేందుకు కృషిచేస్తామన్నారు. ఈజీఎస్ ద్వారా నాటిన మొక్కల సంరక్షణకు ఉపాధిహామీ కూలీలో భాగంగా సంవత్సరంలో వంద పనిదినాలతో పాటు, అవెన్యూ ప్లాంటేషన్, బ్లాక్ ప్లాంటేషన్లకు అందించే డబ్బులను హరితసైనికులకు అందజేస్తామని తెలిపారు. గ్రామ హరిత రక్షణ కమిటీ, సర్పంచ్, ప్రజాప్రతినిధులు, ప్రత్యేకాధికారుల ఆధ్వర్యంలో ఎంపిక చేసి, హరిత సైనికున్ని నియమిస్తామన్నారు.

దుస్తులు, బ్యాడ్జీ, ఆకుపచ్చరంగు సైకిల్

గ్రామహరిత సైనికునికి ప్రత్యేకంగా ఆకుపచ్చని దుస్తులతో పాటు బ్యాడ్జీ, ఆకుపచ్చ రంగుసైకిల్‌ను అందించనున్నట్లు కలెక్టర్ వెంకట్రామారెడ్డి తెలిపారు. గ్రామ హరిత సైనికున్ని వాచ్ అండ్ వార్డర్‌గా పిలువడంతో పాటు సైకిల్‌ను గ్రామహరిత సైకిల్‌గా పిలువనున్నారు. ఈ వాచ్ అండ్‌వార్డర్ (గ్రామ హరిత సైనికుడు) ద్వారా మొక్కలను సంరక్షించేందుకు కృషి చేస్తామన్నారు. గ్రామహరిత సైనికునితో నెలవారీ సమీక్షలు జరుపుతూ మొక్కలు పోయిన చోట ప్రతినెలా రెండో, మూడో బుధవారం మళ్లీ మొక్కలు నాటేలా ఏర్పాట్లు చేయాలన్నారు. మొక్కలకు నీటిని అందించేందుకు గాను కలెక్టరేట్‌లో గల హరితహార ప్రత్యేక సెల్ ద్వారా నీటి ట్యాంకర్ల యాజమానులు, డ్రైవర్లకు ఫోన్ చేసి ఎక్కడ నీరు పోయాలనే దానిపై హరిత సైనికునితో వారికి అనుసంధానం చేస్తామన్నారు. మొక్కల సంరక్షణ ఎలా ఉందనే దానిపై తాను ఎప్పటికప్పుడు నివేదిక తీసుకుని మొక్కలను కాపాడటంలో ఉత్తమంగా వ్యవహరించిన వారికి ప్రోత్సాహకాలను అందజేస్తామన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారికి ప్రోత్సాహక వేతనంలో తగ్గదల ఉంటుందన్నారు. సంరక్షణలో పూర్తిగా విఫలమైన వారిని వెంటనే తొలగించి కొత్త వారిని నియమించేందుకు హరిత రక్షణ కమిటీ ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్, ఎంపీటీసీ, ప్రజాప్రతినిధులు, ఉపాధిహామీ ఏపీవో, ఎఫ్‌ఏ, టీఏలు పూర్తి బాధ్యతలు వహించి అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. మొదట గ్రామ హరిత సైనికుల నియమకాన్ని గజ్వేల్ నియోజకవర్గంలో పూర్తి చేశామన్నారు. వీరికి హర్టికల్చర్, ఫారెస్ట్ అధికారుల ద్వారా ఈనెల 4, 5 తేదీల్లో శిక్షణ ఇప్పిస్తామన్నారు. వారం, పదిరోజుల్లో జిల్లాలోని అన్ని గ్రామాల్లో గ్రామ హరిత సైనికులను ఏర్పాటు చేస్తామన్నారు.

జిల్లాలో 67లక్షల మొక్కలను నాటాం

సిద్దిపేట జిల్లాలో ఇప్పటివరకు 67లక్షల మొక్కలను నాటామని కలెక్టర్ వెంకట్రామారెడ్డి అన్నారు. వర్షాలు మందగించినందున హరితహారంలో భాగంగా మొక్కలను నాటే కార్యక్రమాన్ని ఆపాం. ప్రస్తుతం నీళ్లు పోయడం, గుంతలు తీయడంలాంటి కార్యక్రమాలను వేగవంతం చేశాం. వర్షాలు పడిన అనంతరం మొక్కలను నాటేందుకు ఏర్పాట్లు చేశాం. గజ్వేల్ నియోజకవర్గంలో హరితహారం విజయవంతం అయ్యేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని ప్రజల భాగస్వామ్యంతోనే విజయవంతం అవుతుందని కలెక్టర్ తెలిపారు.

మొక్కలను సంరక్షించిన
గిరిపల్లి వాసులకు రూ.10వేల ప్రోత్సాహకం

గజ్వేల్ మండలం గిరిపల్లిలో మొక్కలను నాటడంతో పాటు పరిరక్షించడంలో ఉత్తమంగా వ్యవహరించిన గ్రామానికి చెందిన సత్తయ్య, బండారి యాదయ్యలకు జిల్లా కలెక్టర్ వెంకట్రామిరెడ్డి గురువారం రూ.10వేల ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఆయనవెంట జిల్లా పంచాయతీ అధికారి సురేశ్‌బాబు, అటవీశాఖాధికారి శ్రీధర్‌రావు, ఎంపీడీవో దామోదర్‌రెడ్డి, వ్యవసాయాధికారి శ్రావణ్‌కుమార్, ఏపీడీ స్వామిగౌడ్, తహసీల్దార్ బిక్షపతి, డీటీ మధుసూదన్ తదితరులున్నారు.

సినిమాలు

సిద్దిపేట	
బాలాజీ	గౌతమ్‌నంద
సీతారామాంజనేయ	ఫిదా
శ్రీనివాస	దర్శకుడు
వెంకటేశ్వర	నక్షత్రం
దుబ్బాక	
శ్రీనివాస	గౌతమ్‌నంద
చేర్యాల	
బాలాజీ	ఫిదా



మరమ్మతు పనులు పూర్తిచేయాలని నిరసన



చెరువుకట్ట వద్ద నిరసన తెలుపుతున్న రైతులు, మత్స్యకార్మికులు

చేర్యాల: కొమురవెల్లి మండలం అయినాపూర్ గ్రామానికి చెందిన పెద్దచెరువు కట్ట మరమ్మతు పనులను వెంటనే పూర్తిచేయాలని డిమాండుచేస్తూ ఆయకట్టు రైతులు, తెలంగాణ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నాయకులు గురువారం చెరువు వద్ద నిరసన వ్యక్తంచేశారు. సంఘం నాయకులు శ్రీను, ఇస్తారి మాట్లాడుతూ, మరమ్మతు పనులు పూర్తిచేయడంలో కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడని ఆరోపించారు. పనులు చేపట్టి నాలుగేళ్లు కావస్తున్నా పూర్తిచేయడంలో నిర్లక్ష్యంవహిస్తున్న కాంట్రాక్టర్‌పై అధికారులు చర్యలు తీసుకోకపోవడం తగదన్నారు. అధికారుల స్పందించి కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకొని, పనులను పూర్తిచేయించాలని కోరారు. ఆందోళనలో సాయిలు, బాలయ్య, యాదయ్య, నర్సింహులు, కృష్ణ, కిష్టయ్య, నర్సింహా, కనకయ్య, చింతల నర్సింహులు, ఎల్లయ్య పాల్గొన్నారు.

ఆలయాభివృద్ధిపై ప్రభుత్వ చిత్తశుద్ధి ఏది?

● డీసీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వకుళాభరణం నర్సయ్య

చేర్యాల: పొరుగు జిల్లాల్లోని దేవాలయాలకు కోట్లాది రూపాయలు కేటాయించిన సీఎం కేసీఆర్ సొంత జిల్లాలోని కొమురవెల్లి ఆలయ అభివృద్ధిని పట్టించుకోకపోవడం సబబుకాదని డీసీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వకుళాభరణం నర్సయ్య పంతులు అన్నారు. కొమురవెల్లిలో గురువారం ఉమ్మడి మండలాధ్యక్షుడు కొమ్ము రవి అధ్యక్షతన జరిగిన నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొమురవెల్లి మల్లన్న కల్యాణానికి 2014లో వచ్చిన సీఎం కేసీఆర్ పలు హామీలు ఇచ్చినప్పటికీ నెరవేరలేదన్నారు. ప్రభుత్వం తరపున గెస్ట్‌హౌజ్‌ల నిర్మాణం చేపట్టకపోవడం, కనీస వసతులు లేక భక్తులు ఇబ్బందులుపడుతున్నారన్నారు. రెగ్యులర్ ఈవోను నియమిం చాలన్నారు. కొత్త మండలంగా ఏర్పాటుచేసినా కార్యాలయాల ఏర్పాటు, అధికారులు, సిబ్బందిని పూర్తిస్థాయిలో నియమించలేదన్నారు. సమావేశంలో నాయకులు కిష్టయ్య, శ్రీనివాస్, యాదగిరి, సతీశ్, లింగంపల్లి శ్రీనివాస్, కనకయ్య, బాలయ్య, రమేశ్, ఎల్లయ్య, రమేశ్ పాల్గొన్నారు.

'మొక్కలను నాటి సంరక్షించడం బాధ్యత'

మిరుదొడ్డి: మొక్కలను నాటి సంరక్షించడం మనందరి బాధ్యతా అని మిరుదొడ్డి ఎంపీడీవో మధుసూదన్ అన్నారు. గురువారం మిరుదొడ్డి బీసీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో హరితహారంలో భాగంగా ఆయన మొక్కలను నాటి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న హరితహారం కార్యక్రమంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నాటిన ప్రతి మొక్క సంరక్షణకు ట్రీగార్డులను ఏర్పాటుచేసి క్రమం తప్పకుండా నీటినందించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు బైరయ్య, స్వామి, కోఆప్షన్ సభ్యుడు హుస్సేన్, హెచ్‌ఎం జాకీర్‌హుస్సేన్, నాయకులు స్వామి, రాము, రంగయ్య పాల్గొన్నారు.

మిరుదొడ్డి టీఆర్‌ఎస్వీ నూతన కమిటీ ఎన్నిక

మిరుదొడ్డి: మిరుదొడ్డి జూనియర్ కళాశాలలో టీఆర్‌ఎస్వీ నూతన కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సతీష్, ఉపాధ్యక్షులుగా స్వామి, వరలక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా దార కరుణాకర్, సంయుక్త కార్యదర్శులుగా నవ్య, గణేష్, కోశాధికారిగా రేణుక, క్రీడా కార్యదర్శిగా మల్లేశ్, సాంస్కృతిక కార్యదర్శిగారవళి, కార్యవర్గ సభ్యులుగా నవీన్, చంద్రం, మౌనిక, సుప్రియ తదితరులు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ శ్రీనివాస్, ఎంపీటీసీ బైరయ్య, నాయకులు స్వామి, రమేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

'స్కూళ్లలో నాణ్యమైన భోజనాన్ని అందించాలి'

మిరుదొడ్డి: పాఠశాలల్లో నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ భరత్‌చంద్ర కోరారు. గురువారం మిరుదొడ్డి మోడల్ స్కూల్‌లో మధ్యాహ్న భోజనాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడంలేదని, నీటి సదుపాయంకూడా లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులెదుర్కొంటున్నారన్నారు. అధికారులు స్పందించి విద్యార్థుల సమస్యలు తీర్చాలని కోరారు. ఆయన వెంట నాయకులు కరుణాకర్, లక్ష్మణ్, స్వామి, అజయ్ తదితరులున్నారు.

కులవృత్తులకు సీఎం కేసీఆర్ పెద్దపీట

● రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, దుబ్బాక ఎమ్మెల్యే రామలింగారెడ్డి

దుబ్బాక: టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కులవృత్తుల అభివృద్ధికి సీఎం కేసీఆర్ ప్రాధాన్యానిస్తున్నారని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, స్థానిక ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి పేర్కొన్నారు. గురువారం దుబ్బాక మండలం మల్లాయిపల్లి, చేర్వాపూర్, పద్మనాభునిపల్లి గ్రామాల్లో లబ్ధిదారులకు రాయితీపై గొర్రెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వాలు కులవృత్తులను పట్టించున్న పాపన పోలేదన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తున్నదన్నారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకుసాగుతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ఎల్లారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ రవీందర్‌రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ సంజీవరెడ్డి, మల్లన్నగుట్టల్ల చైర్మన్ రామచంద్రం, పద్మనాభునిపల్లి సర్పంచు ముక్కపల్లి శ్రీనివాస్, నాయకులు తౌడ శ్రీనివాస్, ఆసస్వామి తదితరులు పాల్గొన్నారు.



గొర్రెలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రామలింగారెడ్డి

రూ.25లక్షల పరిహారం చెల్లించాలి

● మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

దుబ్బాక: భూ నిర్వాసితులకు 25లక్షల రూపాయల నష్ట పరిహారం చెల్లించాలని మాజీ ఎమ్మెల్యే, సీపీఎం నాయకుడు జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం దుబ్బాకలో అప్పనపల్లి, హసాన్‌మీరాపూర్, పెద్దగుండవెళ్లి, బల్వంతాపూర్, చెల్లాపూర్, రాజక్కపేటలకు చెందిన భూ నిర్వాసితులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రాజెక్టులకు, పరిశ్రమలకు రాష్ట్రంలో ఏ పార్టీలు కూడా వ్యతిరేకం కాదన్నారు. అయితే, ఈ ప్రాంతంలో ప్రాజెక్టుల పేరుతో వేల ఎకరాలను సీఎం కేసీఆర్ బలవంతంగా సేకరిస్తున్నారన్నారని విమర్శించారు. దొడ్డి దారిన 2017 భూ సేకరణ చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిందని మండిపడ్డారు. కాల్వల నిర్మాణానికి భూమి ఇవ్వడానికి ఇక్కడి రైతులు సిద్ధంగా ఉన్నారని, భూములు కోల్పోతున్న రైతులకు మాత్రం ఎకరానికి 25లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో భూ నిర్వాసితుల పోరాట కమిటీ నాయకులు యాదవరెడ్డి, తిరుపతిరెడ్డి, సీఐటీయూ అధ్యక్షుడు గోపాలస్వామి, రైతు సంఘం మండలాధ్యక్షుడు రంగారెడ్డి, సాధిక్, ప్రశాంత్, సతిరెడ్డి, లక్ష్మీ, శోభ, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న రంగారెడ్డి

నాయకుల బెదిరింపులకు భయపడం

● బీజేపీ అధికార ప్రతినిధి రఘునందన్‌రావు

మిరుదొడ్డి: బీజేపీలో చేరొద్దంటూ కొందరు అధికార పార్టీ నాయకులు బెదిరింపులకు పాల్పడుతున్నారని, ఆ బెదిరింపులకు భయపడేదిలేదని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, దుబ్బాక ఇన్‌చార్జి మాధవనేని రఘునందన్‌రావు పేర్కొన్నారు. గురువారం మిరుదొడ్డి మండలం భూంపల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఇతర పార్టీలకు చెందిన పలువురు నాయకులు రఘునందన్‌రావు సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన జెండా ఎగురవేసి మాట్లాడారు. కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాలను అడ్డుకుంటున్నామని తప్పుడు ప్రచారంచేయడమే కాకుండా కేంద్ర పథకాలను తామే ప్రవేశపెడుతున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రచారంచేయడం సిగ్గుచేటన్నారు. మిషన్ భగీరథ పైప్‌లైన్ల నిర్మాణం ఆంధ్రా కాంట్రాక్టర్లను ఇవ్వడం వెనుక ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. సమావేశంలో కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కమలాకర్‌రెడ్డి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బాలేష్‌గౌడ్, నాయకులు రోశయ్య, శ్రీనివాస్, నర్సింహారెడ్డి, చారి, దేవరాజు, కొండల్‌రెడ్డి, సంజీవ్, సాయిలు, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



బీజేపీలో చేరిన నాయకులతో రఘునందన్‌రావు

సేంద్రియ ఎరువులతో అధిక ప్రయోజనం

● చేర్యాల ఎంపీపీ మేడిశెట్టి శ్రీధర్

చేర్యాల: సాగులో సేంద్రియ ఎరువుల వినియోగంతో రైతులు అధిక ప్రయోజనం పొందవచ్చని ఎంపీపీ శ్రీధర్ అన్నారు. కొమురవెల్లి మండలం మర్రిముచ్చాల గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పరంపరాగత్ కృషి వికాస్ యోజన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అనంతరం రైతులకు సేంద్రియ ఎరువులను పంపిణీచేశారు. కార్యక్రమంలో సర్పంచ్ రాణి, ఎంపీటీసీ అనురాధ, టీఆర్ఎస్ నాయకులు మల్లేశం, వ్యవసాయశాఖాధికారులు నరేశ్, అఫ్రోజ్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ శ్రీధర్

పాఠశాల భవన నిర్మాణానికి నిధులు మంజూరుచేయాలి

● డీఈవోకు పీడీఎస్‌యూ వినతి



డీఈవోకు వినతిపత్రాన్నిస్తున్న నాయకులు

చేర్యాల టౌన్: శిథిలావస్థకు చేరిన చేర్యాల ప్రభుత్వ ప్రాథమిక ఉన్నతపాఠశాలకు నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించాలని కోరుతూ పీడీఎస్‌యూ నాయకులు గురువారం డీఈవో కృష్ణారెడ్డికి వినతిపత్రాన్ని సమర్పించారు. యూనియన్ జిల్లా ఇన్‌చార్జి అశోక్, కిషోర్, రమేశ్, నవీన్, రాజ్‌కుమార్, వెంకటేశ్ డీఈవోను కలిసిన వారిలో ఉన్నారు.

'రూబెల్లా టీకాను వేయించాలి'

మిరుదొడ్డి: ఆగస్టు 17నుంచి నెల రోజులపాటు మిసెల్స్ రూబెల్లా టీకాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, 15 సంవత్సరాలలోపు పిల్లలందరికీ ఈ టీకాలు వేయించాలని భూంపల్లి, మిరుదొడ్డి పీహెచ్‌సీ ఇన్‌చార్జి అరుణ్‌కుమార్ సూచించారు. గురువారం మిరుదొడ్డి పీహెచ్‌సీలో నులి పురుగుల నిర్మూలన, మిసెల్స్ రూబెల్లా వ్యాక్సిన్‌పై అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

'ప్రతి బిడ్డకు ముర్రుపాలు పట్టించాలి'

తొగుట: బిడ్డ పుట్టిన గంటలోపు తల్లి ముర్రుపాలను పట్టించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాణి గర్భిణులకు సూచించారు. గురువారం వెంకట్రావ్‌పేట గ్రామంలో తల్లి పాల వారోత్సవాలను ఆమె ప్రారంభించి మాట్లాడారు. ముర్రుపాలలో రోగనిరోధక శక్తి ఉంటుందన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు వీణ, స్వప్న, జ్యోతి, ఏఎన్‌ఎం స్వరూప, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

'ఉపాధి' పని దినాలు పెంచాలి

చేర్యాల: ఉపాధి హామీ పని దినాలను 200 రోజులకు పెంచి కూలీలను ఆర్థికంగా ఆదుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాళ్లబండి శశిధర్ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం కొమురవెల్లిలో సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయనవెంట కృపాకర్, సాయిలు, యాదగిరి, యాదయ్య, నర్సింహులు, బాల్‌రాజు, పరమేశ్వర్ తదితరులున్నారు.

'భూసార పరీక్ష చేయించుకోవాలి'



పొలంలో మట్టిని సేకరిస్తున్న ఏఈవో రేణుక

మిరుదొడ్డి: రైతులు క్రమం తప్పకుండా పంట సాగుకు తమ భూముల్లో భూసార పరీక్షలు చేయించుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారి రేణుక సూచించారు. గురువారం మిరుదొడ్డి మండలం మోతే గ్రామంలో రైతుల వ్యవసాయ భూమిలోని మట్టి నమునాలను ఆమె సేకరించి మాట్లాడారు. భూసార పరీక్షల ప్రకారమే పంట సాగు చేసుకోవాలన్నారు. ఆమె వెంట ఏఎంసీ వైస్‌చైర్మన్ శ్రీనివాస్ తదితరులున్నారు.

హరితహారంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

• సిద్దిపేట ఎంపీడీవో సమ్మిరెడ్డి

సిద్దిపేట రూరల్: రాష్ట్ర ప్రభుత్వం మొక్కల పెంపకం కోసం హరితహారాన్ని ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిందని సిద్దిపేట ఎంపీడీవో సమ్మిరెడ్డి అన్నారు.



బూరుగుపల్లిలో ట్రీగార్డును ఏర్పాటు చేస్తున్న ఎంపీడీవో

మండలంలోని బూరుగుపల్లిలో ఉపాధి హామీ పథకం ద్వారా ఎవెన్యూ ప్లాంటేషన్‌ను ఆయన ఏర్పాటు చేసి మాట్లాడారు. రోడ్డుకిరువైపులా నాటిన మొక్కలకు నీళ్ల పోసేందుకు ప్రభుత్వం నిధులు కేటాయించిందని తెలిపారు. గ్రామాల్లో ట్యాంకర్ల ద్వారా మొక్కలకు నీటిని పోయాలని సిబ్బందిని ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యంవహించిన అధికారులపై చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఆయనవెంట ఉప సర్పంచ్ రామ రాజు, ఫీల్డ్ అసిస్టెంట్ సంతోష తదితరులున్నారు.

పుల్లూరులో హరితహారం

మండలంలోని పుల్లూరు గ్రామంలో గౌడ సంఘానికి చెందిన భూమిలో గురువారం గ్రామ సర్పంచ్ సరోజన, ఎంపీటీసీ సంతోషి, వార్డు సభ్యులు ఉపాధి హామీ పథకం ద్వారా ఈత మొక్కలను నాటారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



పుల్లూరులో ఈత మొక్కలను నాటుతున్న సర్పంచ్, ఎంపీటీసీ

గ్రామపంచాయతీ ఆదాయానికి గండి

• ఎన్సాన్‌పల్లిలోని అక్రమ లేఅవుట్లు ఏర్పాటుచేశారని డీపీవోకు టీఆర్ఎస్ నేత ఫిర్యాదు

సిద్దిపేట రూరల్: సిద్దిపేట మండలం ఉన్సాన్‌పల్లి గ్రామంలో అక్రమ లేఅవుట్లుగా మార్చిన రియల్‌ఎస్టేట్ వ్యాపారులతో గ్రామ పాలకులు, అధికారులు కుమ్మక్కయ్యారని గ్రామానికి చెందిన టీఆర్ఎస్ నేత బి రవీందర్ గౌడ్ ఆరోపించారు. వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం జిల్లా పంచాయతీ అధికారి సురేశ్‌బాబుకు ఆయన ఫిర్యాదు చేశాడు. పంచాయతీ పరిధిలోని 160, 162 సర్వే నంబరులోని 7ఎకరాల 20గుంటలు, 346 సర్వే నంబరులోని 30గుంటలు, 534 సర్వే నంబరులోగల 2ఎకరాల 4గుంటల వ్యవసాయ భూమిని ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండానే హద్దు రాళ్లు పాతకుండానే ప్లాట్లుగా మార్చి విక్రయించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. వ్యవసాయ భూమిని ప్లాట్లుగా మారిస్తే సాంఘిక అవసరాల కోసం 10శాతం స్థలాన్ని గ్రామ పంచాయతీకి కేటాయించాల్సి ఉంటుంది. కాని ఆ వెంచర్లల్లో పంచాయతీకి స్థలం ఇవ్వలేదని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి ఇద్దరూ రియల్ వ్యాపారులతో కుమ్మక్కై పంచాయతీ ఆదాయానికి గండి కొడుతున్నారని ఆయన ఆరోపించారు.

బీజేపీ బూత్‌స్థాయి కమిటీలు

సిద్దిపేట మున్సిపాలిటీ: బీజేపీ బూత్ స్థాయి కమిటీలు, శక్తి కేంద్రాలను త్వరలో ఏర్పాటు చేస్తామని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాయిని నరోత్తంరెడ్డి చెప్పారు. గురువారం సిద్దిపేటలో బీజేపీ పట్టణ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర పథకాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గంగాడి మోహన్‌రెడ్డి, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు తోకల ఉమారాణి, పట్టణాధ్యక్షుడు వత్రి శ్రీనివాస్ యాదవ్, గాదగోని రేణుకాప్రసాద్‌గౌడ్, అంబడిపల్లి శ్రీను, దాబా నరేష్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

'వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలి'

సిద్దిపేట టౌన్: ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి పెద్దమాతరి బాబు మాదిగ డిమాండ్ చేశారు. కలెక్టరేట్ ఎదుట ఎమ్మార్పీఎస్ నాయకులు చేస్తున్న దీక్షలు గురువారానికి ఏడో రోజుకు చేరాయి. ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రోమాల బాబు, బాపోర్ అశోక్, పెర్కు పర్శరాములు, గంగారాములు, చెప్యాల చిత్తు, పస్తం పోశెట్టి, రవీందర్, కడుపు నరేష్ దీక్షల్లో పాల్గొన్నారు.

స.హ. చట్టం పరిరక్షణ కమిటీ అధ్యక్షుడిగా జైన శ్రీనివాస్

నంగునూరు: నంగునూరు మండల సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ అధ్యక్షుడిగా నాగరాజుపల్లికి చెందిన జైన శ్రీనివాస్‌ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు జంగిటి శ్రీనివాస్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియామక కార్యక్రమంలో ముక్కపల్లి రాజు, దినేష్ గౌడ్, నోముల సతీష్, సందీప్ యాదవ్, శివకుమార్, రాజు, సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ పట్టణాధ్యక్షుడిగా శ్రీను

సిద్దిపేట అర్బన్: సిద్దిపేట టీడీపీ పట్టణాధ్యక్షుడిగా దరిపల్లి శ్రీను ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన తన ఎన్నికకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.



దరిపల్లి శ్రీను

వేంకటేశ్వరాలయంలో పవిత్రోత్సవం

సిద్దిపేట టౌన్: మోహిన్‌పురా వేంకటేశ్వరాలయంలో గురువారం పవిత్రోత్సవాన్ని నిర్వహించారు. ఆలయ పూజారులు చక్రధార, మండలర ధన అగ్ని ప్రతిష్ఠ మహోత్సవం, పారాయణం కార్యక్రమాలను నిర్వహించారు. ఉత్సవంలో ఆలయ ఈవో శ్రీనివాస్ శర్మ, భక్తులు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డిపై అక్రమ కేసులు ఎత్తివేయాలి

• టీఎన్ఎస్ఎఫ్ డిమాండ్

• కళ్లకు గంతలు కట్టి నిరసన

సిద్దిపేట అర్బన్: టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డిపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని గురువారం సిద్దిపేట అంబేద్కర్ చౌరస్తా వద్ద టీఎన్ఎస్ఎఫ్ జాతీయ సమన్వయ కమిటీ సభ్యుడు రమేష్ మాట్లాడుతూ ఆధ్వర్యంలో కళ్లకు నల్ల బ్యాడ్జీలు కట్టుకుని నిరసన తెలిపారు. అక్రమాల మాఫియా దోపులను పట్టుకోకుండా దానిపై ప్రశ్నించిన ప్రతిపక్షాలపై అక్రమ కేసులు పెట్టడం సమంజసం కాదన్నారు. రాష్ట్రంలో రాక్షస, నిర్బంధ పాలన సాగుతున్నదని, ప్రజాస్వామ్య దేశంలో శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు లేకుండా పోయిందని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డిపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేసి, డ్రగ్స్, ఇసుక, భూ మాఫియాలో అసలు దోషులను పట్టుకోవాలని హితవుపలికారు. కార్యక్రమంలో శ్రీను, అజయ్, రాజశేఖర్, చందు, సతీష్, సాయి శేఖర్, రాజు తదితరులు పాల్గొన్నారు.



కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలుపుతున్న నాయకులు

నిర్మాణ రంగ కార్మికులకు గుర్తింపు కార్డులివ్వాలి

• భవన నిర్మాణ మజ్దూర్ సంఘ రాష్ట్ర కార్యదర్శి కొండల్‌రెడ్డి

సిద్దిపేట మున్సిపాలిటీ: సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా ఉన్న భవన నిర్మాణ కార్మికులకు గుర్తింపు కార్డులివ్వాలని బీఎంఎస్ అనుబంధ భవన నిర్మాణ మజ్దూర్ సంఘ రాష్ట్ర కార్యదర్శి కంది కొండల్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం బీఎంఎస్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గుర్తింపు కార్డుల నిమిత్తం ఒక్కో కార్మికుడి నుంచి 110రూపాయలను కార్మిక శాఖ అధికారులు వసూలు చేసి సంవత్సరం గడుస్తున్నా కార్డులు రాలేదన్నారు. దీంతో తాము ప్రభుత్వ ప్రయోజనాలను పొందలేకపోతున్నామన్నారు. కాగా, భవన నిర్మాణ బోర్డుకు సంబంధించిన వేల కోట్ల రూపాయలు దుర్వినియోగం అవుతున్నాయని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా మంత్రి హరీశ్‌రావు, కలెక్టర్ వెంకట్రామరెడ్డి స్పందించి గుర్తింపు కార్డులను జారీ చేయాలని కోరారు. ఈ నెల 9న కార్మికుల సమస్యల పరిష్కారానికి కలెక్టరేట్ ఎదుట ధర్నా చేయనున్నట్లు ఆయన తెలిపారు.

ఓటమి భయంతోనే కాంగ్రెస్‌పై విమర్శలు

• నంగునూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు యాదగిరి



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

నంగునూరు: రానున్న సాధారణ ఎన్నికల్లో టీఆర్ఎస్‌కు పరాజయం తప్పదనే ఉద్దేశంతోనే సీఎం కేసీఆర్ కాంగ్రెస్‌పై విమర్శలు చేస్తున్నారని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు, నంగునూరు సర్పంచ్ యాదగిరి అన్నారు. గురువారం విలేకరులతో ఆయన మాట్లాడారు. ప్రాజెక్టులు ఆపడానికి కాంగ్రెస్ ప్రయత్నాలు చేస్తున్నదని విమర్శలు చేయడం తగదన్నారు. సమావేశంలో యాదగిరి, శ్రీను, నరేందర్, నాగరాజు, సంపత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచాలి

• సీఐటీయూ డిమాండ్

సిద్దిపేట రూరల్: గ్రామ పంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రతను కల్పించి, వేతనాలు పెంచాలని కోరుతూ గురువారం సీఐటీయూ జిల్లా కార్యదర్శి రేవంత్ కుమార్ జేసీ పద్మాకర్‌కు వినతిపత్రాన్నిచ్చారు. గ్రామాభివృద్ధి ఎంతగానో కృషిచేస్తున్న పంచాయతీ కార్మికులు మరణించినప్పుడు ప్రభుత్వం, పాలకులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యల పరిష్కారానికి ఈ నెల 9న సిద్దిపేట కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించే ధర్నాకు కార్మికులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఆయనవెంట మహేశ్, కనకయ్య, ప్రమోద్ కువర్, రాజు, ప్రభాకర్, శంకరయ్య, పోశయ్య, మల్లయ్య, నర్సయ్య, లచ్చయ్య తదితరులున్నారు.



జేసీ పద్మాకర్‌కు వినతిపత్రాన్నిస్తున్న సీఐటీయూ నాయకులు, కార్మికులు

జిల్లా కేంద్రంలో మరో ఆధార్ నమోదు కేంద్రం

సిద్దిపేట మున్సిపాలిటీ: సిద్దిపేట జిల్లా కేంద్రంలో మరో ఆధార్ నమోదు కేంద్రం ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. ఇప్పటి వరకు రెండు కేంద్రాలుండగా, కరీంనగర్ రోడ్డులో హనుమాన్ సాయి కమ్యూనికేషన్స్, హనుమాన్ నగర్ వద్ద మరో కేంద్రం అందుబాటులోకి వచ్చింది.

సమస్యల పరిష్కారానికి పీఆర్టీయూ కృషి

• సంఘం జిల్లా అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి

సిద్దిపేట అర్బన్: ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడానికి పీఆర్టీయూ నిరంతరం కృషి చేస్తున్నదని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లుగారి ఇంద్రసేనారెడ్డి అన్నారు. సిద్దిపేట అర్బన్ మండలం నాంచారుపల్లిలో పాఠశాలలో గురువారం నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షుడు జి.నారాయణరెడ్డి, నిమ్మ శ్రీనివాస్ రెడ్డి, పి.రవీందర్ రెడ్డి, కిషన్‌రెడ్డి, అర్బన్ మండలాధ్యక్షుడు రజనీకర్ రెడ్డి, కార్యదర్శి ప్రభు, బాధ్యులు సందాని నిజామొద్దీన్, కత్తుల బాపురెడ్డి, హెచ్‌ఎం గన్నె రాజిరెడ్డి, మల్లికార్జున్‌రెడ్డి, మాధవిలత, విమల తదితరులు పాల్గొన్నారు.



సభ్యత్వమిస్తున్న ఇంద్రసేనారెడ్డి

ఉపాధ్యాయ అక్రమ బదిలీలను రద్దు చేయాలి

• టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు తిరుపతిరెడ్డి

సిద్దిపేట మున్సిపాలిటీ: కౌన్సెలింగ్ విధానానికి తూట్లు పొడుస్తూ, అక్రమంగా జరుగుతున్న బదిలీలను వెంటనే రద్దు చేయాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు తిరుపతిరెడ్డి ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కౌన్సెలింగ్ విధానాన్ని కాదని ఫైరవీల ద్వారా, విద్యా సంవత్సరం మధ్యలో నారాయణఖేడ్ నుంచి సిద్దిపేట బాలికల ఉన్నత పాఠశాలకు వచ్చిన ప్రధానోపాధ్యాయుడి బదిలీని రద్దు తిరిగి పంపించాలని కోరారు.

హుస్నాబాద్ సినిమాలు

వెంకటేశ్వర - గౌతమ్‌నంద

వెంకటేశ్వర కళామందిర్ - మాయామాల్

ఉచిత నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన

కోహెడ: స్థానిక వెంకటేశ్వర గార్డెన్‌లో గురువారం అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. మండలంలోని పలు గ్రామాల నుంచి భారీగా ప్రజలు కంటి పరీక్షలు చేయించుకోవడానికి వచ్చారు. 36 మందికి శస్త్ర చికత్స అవసరమని వైద్యులు గుర్తించి వారిని రేకుర్తి కంటి ఆస్పత్రికి తరలించారు. కార్యక్రమంలో క్లబ్ చైర్మన్ భానుప్రకాష్, సభ్యులు రవీందర్, సదానందం, శ్రీధర్, రాజు, దర్గారెడ్డి, సంపత్‌రావు, సత్యనారాయణ, రేకుర్తి సిబ్బంది పాల్గొన్నారు.

అంతర్జాతీయ కరాటే పోటీల్లో వెంకట్ ప్రతిభ

కోహెడ: మండలంలోని శనిగరం గ్రామానికి చెందిన కర్ర సాయి వెంకట్ అనే బాలుడు అంతర్జాతీయ కరాటే పోటీల్లో ప్రతిభ కనబరిచారు. కాంస్య పతకం సాధించాడు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్ కుమారుడు సాయి వెంకట్ స్థానిక పల్లోటి స్కూల్లో 7వ తరగతి చదువుతున్నాడు. కరాటేలో ఇన్‌స్ట్రక్టర్ వేణుగోపాల్‌రావు వద్ద శిక్షణ పొందాడు. కోల్‌కతలో గత నెల 29, 30 తేదీల్లో జరిగిన 2017 అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీల్లో కేప 10, కేవీ 10లో ఉమ్మడి జిల్లా నుంచి 30 మందికి పైగా పాల్గొన్నారు. ఈ పోటీల్లో సాయి వెంకట్ కాంస్య పతకం సాధించాడు.

విహారయాత్రకు తరలిన విద్యార్థులు

అక్కన్నపేట: మండలంలోని కుందన్‌వాణిపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు గురువారం విహారయాత్రకు వెళ్లారు. శ్రావణ మాసం సందర్భంగా పాఠశాల సిబ్బంది ఈ కార్యక్రమం చేపట్టారు. విద్యార్థులు గ్రామ సమీపంలోని వనానికి వెళ్లి ఆట పాటలతో సరదాగా గడిపారు.

విద్య, ఉపాధి అవకాశాలపై సెమినార్

హుస్నాబాద్: పట్టణంలో గురువారం విద్యా, ఉపాధి అవకాశాలపై ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సెమినార్ నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తాటికొండ రవి, దాసరి ప్రశాంత్, జి రాజునాయక్, సురేష్ తదితులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలల్లో వినూత్న పద్ధతిలో ఆంగ్లబోధన

హుస్నాబాద్: హుస్నాబాద్ పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు ఆంగ్లం అంటే భయం పోగొట్టడానికి కరాఢి పాత్ విధానంతో బోధన చేస్తున్నారు. గురువారం ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించడానికి ప్రత్యేక పరిశీలకులు చాందిని దీప్తి పాఠశాలను సందర్శించారు. సులభమైన పద్ధతిలో ఆడుతూ, పాడుతూ, నటిస్తూ గెంతుతూ ఆంగ్లాన్ని విద్యార్థులకు కరాఢి పాత్ ద్వారా బోధిస్తారని ఆమె తెలిపారు. కరాఢి పాత్‌తో అధునాతనమైన స్కిల్ డెవలప్‌మెంట్ చేయడానికి గురుకుల సంస్థ కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఏర్పాటు చేశారని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి నర్సింహ, యువి చారి, ఆర్ శ్రీధర్, రమేష్, విజేందర్, కె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు అవగాహన సదస్సు

హుస్నాబాద్ రూరల్: 25వ జాతీయ స్థాయి చిడ్రన్స్ సైన్స్ కాంగ్రెస్ 2017 ప్రాజెక్టు నిర్వాహణ కోసం గురువారం హుస్నాబాద్ బాలికల ఉన్నత పాఠశాలలో నాలుగు మండలాకు చెందిన డివిజన్ స్థాయి సైన్స్ ఉపాధ్యాయులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన సైన్స్ జిల్లా అధికారి ఎండి షాజిద్‌అహ్మద్ మాట్లాడుతూ 25వ నేషనల్ చిలడ్డ్రన్స్ సైన్స్ కాంగ్రెస్ ప్రాజెక్టుల నమూనాల కోసం ఉపాధ్యాయులు విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు. తరగతి గదుల్లో విద్యార్థులను సైన్స్ వైపు దృష్టి మరల్చేందుకు వారికి వివిద నమూనాలపై అవగాహన పెంపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రిసోర్స్ పర్సన్స్ హరికృష్ణ, చంద్రమ్, అల్లెంకి రవీందర్, వివిద పాఠశాలలకు చెందిన సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా సంజీవరెడ్డి జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న సంజీవరెడ్డి

హుస్నాబాద్ టౌన్: పట్టణంలోని వీఎల్‌రెడ్డి గార్డెన్‌లో గురువారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్యాల సంజీవరెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించారు. కార్యక్రమానికి టీపీసీసీ కార్యదర్శి బొమ్మ శ్రీరాంచక్రవర్తి, డీసీసీ అధికార ప్రతినిధి కేడం లింగమూర్తి, సింగిల్‌విండో చైర్మెన్ బొలిశెట్టి శివయ్య, మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్, కాసర్ల అశోక్‌బాబులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జన్మదిన కేక్ కట్ చేసి పంపిణీ చేశారు.

400 మొక్కలకు ఒక హరిత సైనికుడు

హుస్నాబాద్ రూరల్: మొక్కల సంరక్షణకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు తహసీల్దార్ వాణిరెడ్డి పేర్కొన్నారు. గురువారం హుస్నాబాద్ ఉపాధిహామీ కార్యాలయంలో మొక్కల సంరక్షణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో అశోక్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామ గ్రామాన 400 మొక్కలకు ఒక సంరక్షకుడిని నియమిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏపీవో వేణుమాధవ్, టీఏలు, ఈసీలు, మొక్కల సంరక్షలు పాల్గొన్నారు.



గుండారెడ్డిపల్లిలో మొక్కను నాటుతున్న సర్పంచ్

ఈద్గాలో నాటిన మొక్కలను కాపాడాలి

మద్దూరు: మండల కేంద్రంలోని ఈద్గాలో గురువారం వంద మొక్కలు నాటినట్లు ఉపాధి హామీ టీఏ దేవేందర్, పంచాయతీ సెక్రటరీ శ్రీధర్ తెలిపారు. ముస్లింలు మొక్కల సంరక్షణ బాధ్యతలు తీసుకోవాలని కోరారు. అనంతరం వారు మాట్లాడుతూ మద్దూరు కస్తూర్బా విద్యాలయంలో 50మొక్కలు, ఉన్నత పాఠశాలలో 50, మోడల్‌స్కూల్లో 100, జూనియర్ కళాశాలలో 100, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 50మొక్కలు నాటినట్లు పేర్కొన్నారు. ఈద్గా నుంచి ధర్మారం క్రాస్ రోడ్డు వరకు 400, మద్దూరు నుంచి గ్యాస్ గోదాం వరకు 400మొక్కల చొప్పున నాటినట్లు తెలిపారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా అక్కడక్కడా కొన్ని మొక్కలు ఎండిపోవడం జరిగిందన్నారు. రెండు రోజుల్లో వాటి స్థానంలో మళ్లీ మొక్కలు నాటనున్నట్లు పేర్కొన్నారు. మండలంలో వాటర్ ట్యాంకర్లు అందుబాటులో లేకపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నట్లు వివరించారు.

గుండారెడ్డిపల్లిలో హరితహారం

కోహెడ: మండలంలోని గుండారెడ్డిపల్లిలో గురువారం హరితహారం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటి పచ్చదనం కోసం పాటుపడాలని సర్పంచ్ కనుకయ్య కోరారు. కార్యక్రమంలో బాలవికాస సేవా సంస్థ ప్రతినిధులు ఈ రాజమౌళి, సత్యనారాయణ, గౌడ సంఘం నేతలు పాల్గొన్నారు.

తెలంగాణ కళలకు జీవం పోస్తున్న ప్రభుత్వం

కోహెడ: తెలంగాణ కళలకు రాష్ట్ర ప్రభుత్వం జీవం పోస్తోందని ఎంపీపీ ఉప్పుల స్వామి అన్నారు. గురువారం కోహెడలో తెలంగాణ భాషా-సంస్కృతి శాఖ నేతృత్వంలో సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పౌరాణిక, జాన పద సంస్కృతిక జాతర కార్యక్రమాలు నిర్వహించారు. కళాకారుల నృత్యాలు అలరించాయి. ఆట పాటలతో ప్రాంగణం దద్దరిల్లింది. కార్యక్రమంలో టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శ్రీహరి, సంకల్ప సంస్థ వ్యవస్థాపకులు సుభాష్, తహసీల్దార్ నరేందర్, ఎంపీడీవో శ్రీనివాస్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ కే స్వర్ణలత, ఏఎంసీ డైరెక్టర్ రజినీకాంత్‌రెడ్డి, నాయకులు షేక్ అలీ, సుధాకర్‌రెడ్డి, రాజు, కిరణ్‌కుమార్, స్వరూప. కిష్టయ్య పాల్గొన్నారు.

పుట్టిన గంటలోపు బిడ్డకు ముర్రుపాలు పట్టించాలి

ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పూర్ణిమ

మద్దూరు: పుట్టిన గంటలోపు బిడ్డకు ముర్రుపాలు పట్టించాలని, తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పూర్ణిమ సూచించారు. గురువారం మండలంలోని కొండాపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. అంతకు ముందు గ్రామంలో తల్లి పాలవారోత్సవాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం పూర్ణిమ మాట్లాడుతూ ముర్రుపాలు తాగించడంతో శిశువులో రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎం, అంగన్‌వాడీ కార్యకర్తలు, గర్భిణులు పాల్గొన్నారు.



కొండాపూర్‌లో సామూహిక సీమంతాలు నిర్వహిస్తున్న దృశ్యం

అక్కన్నపేటలో..

అక్కన్నపేట: పుట్టిన బిడ్డకు తల్లిపాలు పట్టించడమే శ్రేయస్కరమని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ స్వరూప అన్నారు. గురువారం మండలంలోని అంతకపేట, మల్లంపల్లి గ్రామాల్లో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ఇంటింటికి తిరిగి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు సమ్మక్క, షెమీమ్ తదితరులు పాల్గొన్నారు.

అక్కన్నపేట మండలంలో...

అక్కన్నపేట: మండలంలోని గుడాటిపల్లి, తెనుగుపల్లి గ్రామాల్లో గురువారం అంగన్‌వాడీ టీచర్ల ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ యాదమ్మ, అంగన్‌వాడీ విజయ తదితరులు పాల్గొన్నారు.

హుస్నాబాద్‌లో తల్లిపాల వారోత్సవం

హుస్నాబాద్: పట్టణంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో గురువారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. గర్భిణుల ఇళ్లకు వెళ్లి తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో నగరపంచాయతీ వైస్ చైర్మన్ సుధాకర్, సీడీపీవో ఫ్లోరెన్స్, సూపర్ వైజర్ సృజన, అంగన్‌వాడీ టీచర్లు తిరుమల, భాగ్యలక్ష్మి, స్వరూప, సీహెచ్ శ్రీమతి, రాజేశ్వరీ తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతు కార్మికులను క్రమబద్ధీకరించాలి

హుస్నాబాద్: ఈపీఎఫ్, ఈఎస్ఐతో సంబంధం లేకుండా ట్రాన్స్ ఫార్మర్ మరమ్మతు కార్మికులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం హుస్నాబాద్ పట్టణంలోని ట్రాన్స్‌కో డీఈ కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ దీక్షలను సంఘ గౌరవ అధ్యక్షుడు, నగరపంచాయతీ కౌన్సిలర్ రవీందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతు కేంద్రాల కంట్రాక్టర్లు కార్మికులను నిలువుదోపిడీ చేస్తూ ఈపీఎఫ్ కట్టలేదని, లేబర్ అధికారులు కాంట్రాక్టర్లను ఆదేశించినా నిర్లక్ష్యం చేశారని తెలిపారు. వెంటనే తమ న్యాయమైన కోర్కెలను తీర్చాలని విన్నవించారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, బీసీ సంక్షేమ సంఘం నాయకులు పచ్చిమట్ల రవీందర్, మైల కొంరయ్య పాల్గొన్నారు.

అర్జున్‌పట్ల అభివృద్ధికి యునిసెఫ్ బృందం సమగ్ర సర్వే

మద్దూరు: మండలంలోని అర్జున్‌పట్లలో గురువారం గ్రామజ్యోతి పథకంలో భాగంగా హైదరాబాద్‌లోని సాంఘిక, ఆర్థిక, అధ్యయన సంస్థ ఆధ్వర్యంలో గ్రామాభివృద్ధికి సమగ్ర సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎల్ నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఐదుగురి సభ్యుల బృందం సర్వే నిర్వహించింది. ఈ సందర్భంగా సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామజ్యోతి పథకంలో రెండేళ్లుగా ఏయే అభివృద్ధి పనులు నిర్వహించారు, ఏ మేరకు పనులు జరిగాయి అనే అంశాలపై స్థానికులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కన్సల్టెంట్ సుధాకర్‌రెడ్డి, టీం సభ్యులు సుధాకర్, గోపి, మనోజ్, సద్మ, సుస్మ, శ్యామలతో పాటు పంచాయతీ సెక్రటరీ ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

నీటి అక్రమ వాడకంపై చర్యలు తీసుకోవాలి

బెజ్జంకి: మండలంలోని కల్లెపల్లి కురుమ కాలనీలో మంచినీటి ట్యాంకు పైపులైన్ నుంచి నీటిని అక్రమంగా వ్యవసాయానికి వినియోగించుకుంటున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు ముత్తయ్య కోరారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గ్రామంలో కొన్ని నెలలుగా ఓ వ్యక్తి గుట్టు చప్పుడు కాకుండా మంచినీటిని పంట సాగుకు వాడుకుంటున్నట్లు తెలిపారు. ఈ విషయం ప్రజాప్రతినిధులకు తెలిసినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ప్రస్తుతం గ్రామంలో తాగునీటి సమస్య ఏర్పడిందని పంచాయతీ కార్యదర్శిని అడగ్గా మాకు సంబంధం లేదన్నాడని వివరించారు. దీనిపై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

దహన సంస్కారాలకు ఆర్థిక సాయం

బెజ్జంకి: మండలంలోని లక్ష్మీపూర్‌లో గూడెం నర్సవ్వ అనారోగ్యంతో మృతి చెందడంతో దహన సంస్కరాల నిమిత్తం బాధిత కుటుంబ సభ్యులకు పాకాల కాంతమ్మ ట్రస్టు అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి గురువారం రూ. 2వేల నగదు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, సత్యపాల్‌రెడ్డి, దేవేందర్, ప్రశాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

మద్దూరు: మండల కేంద్రంలో ఫొటోగ్రాఫర్‌గా పనిచేస్తున్న ఆంజనేయులు(38) అనారోగ్యంతో గురువారం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ విల్సన్, ఎంపీడీవో రమేష్, పంచాయతీ సెక్రటరీ శ్రీధర్, నాయకులు తాజ్ అహ్మద్, ముంతాజ్ హుస్సేన్, భాస్కర్‌రెడ్డి, యాదగిరి, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

విద్యార్థినులకు దుప్పట్ల పంపిణీ

కోహెడ: మండలంలోని తంగళ్లపల్లి కేజీబీవీని గురువారం ఎంఈఓ సత్యనారాయణ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా రికార్డులను, విద్యార్థులకు అందించే భోజనాన్ని పరిశీలించారు. మెనూ అమలువుతోందా లేదా అనే విషయాన్ని అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థినులకు దుప్పట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారి హిమబిందు తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్‌లో సినిమాలు

సంతోష్	పిదా
యాదగిరి	గౌతమ్‌నంద
తూఫ్రాన్	
వెంకటేశ్వర	గౌతమ్‌నంద

జాతీయ నాయకుల విగ్రహాలకు జలశుద్ధి



విగ్రహాల శుద్ధి కార్యక్రమంలో పాల్గొన్న యువకులు

గజ్వేల్ అర్బన్: స్వచ్ఛ భారత్ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా గురువారం మండల కేంద్రమైన దౌల్తాబాద్‌లో గురువారం నెహ్రూ యువజన సంఘం ఆధ్వర్యంలో జాతీయ నాయకుల విగ్రహాలకు జలశుద్ధి చేశారు. ఈ సందర్భంగా సంఘం వలంటీర్ రజనీకాంత్ మాట్లాడు తూ దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమం కొనసాగుతోందన్నారు. యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ నాయకుల విగ్రహాలను శుభ్రం చేయాలని పిలుపునిచ్చారు.. కార్యక్రమంలో యువజన సంఘాల సభ్యులు నరేశ్, రాజు, సుచిత్, స్వామి, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

విశ్వకర్మ సంఘం మండల అధ్యక్షుడిగా ఆగమాచారి

జగదేవ్‌పూర్: విశ్వకర్మ సంఘం జగదేవ్‌పూర్ మండల అధ్యక్షుడిగా ఆగమాచారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం స్థానిక రంగనాయ కుల ఆలయం వద్ద విశ్వకర్మ సంఘం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షు లుగా సాంబయ్య, వెంకటాచారి, ప్రధాన కార్యదర్శిగా మధుసూదనాచారి, సహాయ కార్యదర్శులుగా యాదగిరిచారి, సుందరయ్య, కోశాధికారిగా వీరా చారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

విలీనం పేరుతో భారం వేయొద్దు

గజ్వేల్ అర్బన్: విలీనం పేరుతో కార్మికులపై అదనపు భారం వేయరాదని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నాగరాజు ప్రభుత్వాన్ని కోరారు. గురువారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో యూనియన్ కార్యదర్శి కాటం, సీఐటీయూ జిల్లా నాయకులు ఎల్లయ్య, చంద్రారెడ్డి, మహేందర్, నాగేందర్‌రెడ్డి, నవీన్, సుధాకర్, ప్రభాకర్, మురళి పాల్గొన్నారు.

బందారంలో వైద్య శిబిరం

కొండపాక: మండలంలోని బందారం గ్రామంలో గురువారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ప్రోగ్రాం ఆఫీసర్ జగ న్నాథరెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 30సంవత్సరాలు నిండిన ప్రతి వ్యక్తికి ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర పరిశీలకులు డాక్టర్ సమీక్ష, పావని, దీపక్, కరీంనగర్ డీపీవో రవీందర్, వరంగల్ డీపీవో శ్రీనివాస్ పరిశీలించారు.

విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ

కొండపాక: మండలంలోని దుద్దెడ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గురువారం మంచాల కృష్ణమూర్తి ఆర్థిక సహాయంతో నోటుపుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి అరెస్ట్ హేయమైన చర్య

గజ్వేల్ అర్బన్: సమస్యల పరిష్కారం కోసం హార్టికల్చర్ విద్యార్థులు తలపెట్టిన దీక్షకు మద్దతు తెలిపేందుకు వచ్చిన టీడీపీ నేత రేవంత్‌రెడ్డి ని అరెస్టు చేయడం దారుణమని టీఎన్ఎస్ఎఫ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు భూమయ్య అన్నారు. గురువారం గజ్వేల్‌లోని అంబేద్కర్ విగ్రహం ఎదుట రేవంత్‌రెడ్డి అరెస్టుకు నిరసనగా నోటికి గుడ్డలు కట్టుకొని ఆందోళన చేశారు. కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ నాయకులు భాస్కర్‌రెడ్డి, హనుమంతరెడ్డి, భాను, అక్బర్, కొండల్‌రెడ్డి, వినోద్, సాయి, కరుణాకర్, మధు పాల్గొన్నారు.

సేంద్రియ సాగుపై రైతులకు శిక్షణ

ములుగు: మండలంలోని అడివిమజీద్ గ్రామంలో గురువారం వ్యవసాయ శాఖ అధికారులు 50మంది రైతులకు సేంద్రియ సాగుపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఓఎస్‌డీ రామచంద్రం మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా రైతులు సాగుపై దృష్టి పెట్టాలన్నారు. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలన్నారు. కార్యక్రమంలో ఏడీఏ అశోక్‌కుమార్, గడ ఏవో జయదేవ్, మండల వ్యవసాయ అధికారి ప్రవీణ, ఏఈవో మల్లేశ్, సర్పంచులు నయిమొద్దీన్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలే పిల్లలకు శ్రేయస్కరం

ఐసీడీఎస్ సీడీపీవో వెంకటరాజమ్మ

జగదేవ్‌పూర్: తల్లిపాలే పిల్లలకు శ్రేయస్కరమని ఐసీడీఎస్ సీడీపీవో వెంకటరాజమ్మ, ఆయుర్వేద వైద్యాధికారిణి డాక్టర్ దీపాంజలి సూచించారు. గురు వారం మండలంలోని ఇటిక్యాల అంగన్‌వాడీ కేంద్రం -2లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు గంటలోపు ముర్రుపాలు పట్టించాలని సూచించారు. ముర్రుపాలు తాపితే శిశువుల్లో రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. బిడ్డ ఆరోగ్యంగా ఉంటారన్నారు. అనంతరం గర్భిణులు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా గ్రామం లోని 8మంది గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఐలయ్య, ఎంపీటీసీ భాస్కర్, ఇటిక్యాల జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం సుబ్రహ్మణ్యరెడ్డి, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం



తల్లిపాలపై అవగాహన కల్పిస్తున్న వైద్యురాలు

అరవింద, ఐసీడీసీ సూపర్‌వైజర్ వర్ధనమ్మ, ఏఎన్ఎం సువర్ణ, అంగన్‌వాడీ కార్యకర్తలు కవిత, సీతాకుమారి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

బొబ్బాయిపల్లిలో...

కొండపాక: మండలంలోని బొబ్బాయిపల్లిలో



మాట్లాడుతున్న సీడీపీవో వెంకటరాజమ్మ

గురువారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులకు సామూహిక సీమం తాలు చేశారు. తల్లిపాలతోనే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. శిశువుకు ఆరు నెలల వరకు తల్లిపాలు పట్టాలన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మ, హెల్త్ సూపర్‌వైజర్ ఆండాలు, ప్రధానోపాధ్యాయులు సత్యకృష్ణ, ఆశ వర్కర్ కవిత, అంగన్‌వాడీ టీచర్ మనోహరి పాల్గొన్నారు.

వర్షాల కోసం జాలిగామలో శివపూజ

గజ్వేల్ అర్బన్: వర్షాలు ముఖం చాటేయడంతో మండలం జాలిగామలో గురువారం యువకులు శివ పూజ నిర్వహించారు. గ్రామ సమీపంలోని చెరువు నుంచి నీటిని తెచ్చి హరినాథునికి జలాభిషేకం చేశారు. వర్షాలు పడాలని వరుణ దేవుడిని వేడుకున్నారు. అనంతరం గ్రామంలోని శివాలయం, ఆంజనేయస్వామి ఆలయాల్లో జలాభిషేకం చేశారు. వర్షాలు బాగా పడి పండలు పండాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ యువకులు సురేశ్, భాస్కర్, అశోక్, కిషోర్, అరవింద్, భాస్కర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



చెరువు నుంచి నీటిని తీసుకొస్తున్న యువకులు

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

కొండపాక: మండలంలోని మర్పడగలో పుష్ప అనే మహిళ మృతిచెందడంతో బాధిత కుటుంబానికి సీడీఆర్ సేనా ఆర్థిక సాయం చేసింది. డీసీసీబీ చైర్మన్ దేవేందర్‌రెడ్డి ఇచ్చిన రూ. 3వేల నగదును పుష్ప కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు సాయిబాబు, దుర్గాసాయి ప్రసాద్ గౌడ్, ఉపసర్పంచ్ సురేశ్ పాల్గొన్నారు.

టీఆర్ఎస్వీ సభ్యత్వానికి విశేష స్పందన: శేఖర్‌గౌడ్



కళాశాలలో సభ్యత్వ నమోదు నిర్వహిస్తున్న టీఆర్ఎస్వీ నాయకులు

గజ్వేల్అర్బన్/రాయపోల్: టీఆర్ఎస్వీ సభ్యత్వానికి విశేష స్పందన వస్తోందని రాష్ట్ర కార్యదర్శి చేపూరి శేఖర్‌గౌడ్ అన్నారు. గురువారం దౌల్తాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో టీఆర్ఎస్వీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలతో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. ప్రభుత్వానికి యువత అండగా ఉండాలని కోరారు. అనంతరం విద్యార్థులకు సభ్య త్వం ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు పాపని సురేశ్ గౌడ్, సతీశ్, ఆనంద్, శివ తదితరులు పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ ఆఫ్ గజ్వేల్ స్నేహా అధ్యక్షుడిగా మధు

గజ్వేల్ రూరల్: లయన్స్‌క్లబ్ ఆఫ్ గజ్వేల్ స్నేహా అధ్యక్షుడిగా ఉప్పల మధు ఎన్నిక య్యారు. పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో గురువారం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పాస్ట్ మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ బాబూరావు మాట్లాడా రు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కార్యదర్శిగా రాధాకృష్ణ, ట్రెజరర్‌గా సత్తయ్య, జీఎంటీ మెంబర్‌గా లింగం, జీఎల్‌టీగా మెట్టయ్య, జీఎస్టీగా గోలి సంతోష్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ వైస్ గవర్నర్ ప్రకాశ్‌రావు, పోస్ట్ గవర్నర్ శ్యామ్‌కుమార్, వైస్ చైర్‌పర్సన్ అరుణ భూపాల్‌రెడ్డి, రీజియన్ చైర్మన్ కృష్ణారెడ్డి, జోన్ చైర్మన్ పరమేశ్వర్, వైస్ ప్రెసిడెంట్ రాంపణిధర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ

కొండపాక: మండలంలోని మేదినీపూర్‌లో డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణానికి సర్పంచ్ వీరపాక లావణ్య గురువారం భూమిపూజ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నిరుపేదలకు సొంతింటి కలను సాకారం చేసేందుకు సీఎం కేసీఆర్ డబుల్ బెడ్‌రూం ఇళ్లు మంజూరు చేశారని పేర్కొన్నారు. గ్రామానికి 56 ఇళ్లు మంజూరైనట్లు తెలిపారు. అర్హులైన వారందరికీ ఇళ్లు మంజూరవుతాయని, ఎవరూ ఆందోళన చెందాల్సిన పని లేదన్నారు. కార్యక్రమంలో నాయకులు రమేశ్‌రెడ్డి, ఉపసర్పంచ్ నాగరాజు పాల్గొన్నారు.



ఇళ్ల నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్

పశువుల గుర్తింపునకు ట్యాగ్‌లు

గజ్వేల్ అర్బన్: జిల్లాలోని పశువుల గుర్తింపునకు ట్యాగ్‌లు ఏర్పాటు చేయనున్నట్లు గోపాలమిత్ర కార్యనిర్వాహణ అధికారి రామ్‌జీ తెలిపారు. గురువారం గజ్వేల్ పట్టణంలోని పాల శీతలీకరణ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మనుషులకు ఆధార్ లాగే పశువులకు చెవి పోగు ట్యాగ్‌లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లాలో 3లక్షల 42వేల పశువులు ఉన్నాయని తెలిపారు. దేశంలో గుజరాత్ రాష్ట్రంలో 2012లోనే ఈ కార్యక్రమం పూర్తయిందని, మన రాష్ట్రంలో నల్లగొండ జిల్లాలో మదర్ డెయిరీ ఆధ్వర్యంలో ట్యాగ్‌ల ఏర్పాటు పూర్తి చేశారన్నారు. ఇందుకు రైతులు సహకరించాలని ఆయన కోరారు.

తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పిశాచిలా కనిపిస్తోందా

యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు భానుప్రకాశ్‌రావు

జగదేవ్‌పూర్: తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు పిశాచిలా కనిపిస్తుందా అని యూత్ కాంగ్రెస్ గజ్వేల్ నియోజకవర్గ అధ్యక్షుడు భానుప్రకాశ్‌రావు టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గురువారం ఆయన స్థానిక ఆర్అండ్‌బీ అతిథి గృహంలో విలేకరులతో మాట్లాడారు. ప్రత్యేక రాష్ట్రం కోసం అన్ని వర్గాల ప్రజలు పోరాటం చేయడంతో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇచ్చిందన్నారు. అలాంటి పార్టీని పిశాచి అనడం కేసీఆర్‌కు తగదన్నారు. నాయకులు గాల్‌రెడ్డి, ఐలయ్య, నర్సింలు, అబ్బు, అమ్జద్, రాజు, ఆశయ్య, దాసు, చందర్, ఇస్మాయిల్, కుమార్ పాల్గొన్నారు.

ఎంఎన్‌జేలో అధునాతన పరికరాలు

- ఏర్పాటు చేసిన ప్రభుత్వం
- ప్రారంభమైన సేవలు

ఎంఎన్‌జే క్యాన్సర్ ఆస్పత్రిలో అధునాతన పరికరాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. వీటి సేవలు ప్రారంభమయ్యాయి. కేన్సర్ వ్యాధి తీవ్రతను బట్టి ఇదివరలో రోజుల తరబడి.. వందసార్లు చికిత్స చేసుకునే వారు ఈ కొత్త మిషన్ల ద్వారా ఒకటి లేదా రెండుసార్లు చేయించుకుంటేచాలని వైద్యులు పేర్కొంటున్నారు.

- నాంపల్లి



డిజిటల్ మమోగ్రఫీ మిషన్..

జర్మనీలో తయారు చేసిన ఈ పరికరాన్ని ప్రభుత్వం రెండు కోట్లు ఖర్చుపెట్టి ఇక్కడికి తీసుకొచ్చింది. ఈ మెషిన్ మహిళలకు సంబంధించిన రొమ్ము కేన్సర్‌ను త్వరగా నిర్ధారిస్తుంది. రోజుకు సుమారు 50మంది వరకు రోగులు పరీక్ష చేసుకునే సామర్థ్యం కలిగి ఉం టుంది. రొమ్ముకు సంబంధించిన అన్ని రకాల చికిత్సలు చేసుకోవచ్చు.



ట్రుబిన్ మిషన్..

అమెరికా సాంకేతిక పరిజ్ఞానంతో తీర్చిదిద్దిన ఈ ఆధునాతన యంత్రం తొలిసారిగా రోగుల సౌకర్యార్థం తీసుకొచ్చారు. దీని ఖరీదు రూ.15కోట్లు. దీనికి నిరవధికంగా 24గంటలపాటు పనిచేసే సామర్థ్యం ఉంటుంది. రోగి శరీరంలో గడ్డలను పసిగట్టడం ఈ మిషన్ ప్రత్యేకత. రేడియోథెరపీ ద్వారా స్టిరియోక్టివ్ సర్జరీ చేయవచ్చు. ఇదివరలో వేరే మిషన్లలో 50రోజులుగా చికిత్సలు తీసుకునే వారు ఈ యంత్రం ద్వారా కేవలం రెండు, మూడుసార్లు తీసుకుంటే సరిపోతుంది.

లాండ్రీ మెక్‌నైజ్ మిషన్..

ఆస్పత్రి చరిత్రలో తొలిసారిగా లాండ్రీ మెక్‌నైజ్ మిషన్‌ను బిగించారు. ఇది ఆస్పత్రికి సంబంధించిన మంచాలపై పరుపులు, సిబ్బంది దుస్తులను నీళ్లలో ఉతకడం, బయటికి తీయడం, ఆరేయడం వంటి పనులు చేస్తుంది. ఒకేసారి సుమారు 70కిలోల బరువు గల దుస్తులను తక్కువ వ్యవధిలో పిండడం, అరేయడం ఈ యంత్రం ప్రత్యేకత. వీటికి అసవరమైన నీళ్లను అందించేందుకు పైన ప్రత్యేక నీళ్ల సంపును నిర్మించారు. అక్కడి నుంచి నీళ్లు లాండ్రీకి సరఫరా అవుతున్నాయి. రోగులకు సంబంధించిన దుస్తులు కూడా ఇక్కడే ఉతుకుతారు.

కాంపొనెంట్ సపరేటర్ మిషన్..

కాంపొనెంట్ సపరేటర్ మిషన్ బ్లడ్ కేన్సర్ రోగులకు త్వరితంగా చికిత్స అందిస్తోంది. వ్యాధిగ్రస్థులకు రక్త మార్పిడి చేసుకోవచ్చు. బ్లడ్ బ్యాంక్‌కు ఎంతగానో ఉపయోగంగా ఉంటుంది. రోజూ సుమారు 200 మందికి చికిత్స అందించవచ్చు. ఓ దాత విరాళం ద్వారా ఈ మిషన్‌ను తీసుకొచ్చారు.



రోగులకు మెరుగైన సేవలు

ఆస్పత్రిలో పేద రోగుల సౌకర్యార్థం కోట్ల రూపాయల వ్యయంతో సరికొత్త యంత్రాలు ఏర్పాటు చేశాం. వీటి ద్వారా రోగులకు త్వరితంగా, మెరుగైన వైద్యసేవలందిస్తాం. ఈ యంత్రాల స్థాపన ఆస్పత్రి చరిత్రలో కనీవినీ ఎరుగని విషయం. పెరుగుతున్న రోగులకు త్వరితంగా చికిత్సలు అందుబాటులోకి వచ్చాయి. అదనంగా విభాగాల ఏర్పాటు నేపథ్యంలో కావాల్సిన సిబ్బంది భర్తీ ప్రక్రియ త్వరలో జరుగుతుంది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వు ఇచ్చింది.

- డాక్టర్ జయలత, ఎంఎన్‌జే కేన్సర్ ఆస్పత్రి డైరెక్టర్

కార్పొరేట్ స్థాయిలో గాంధీ ఆస్పత్రి

- కొత్తగా 65 మంచాలు
- ప్రారంభానికి సిద్ధమవుతున్న సెంట్రలైజ్‌డ్ ఐసీయూ సెంటర్
- 11న ప్రారంభించనున్న గవర్నర్

గాంధీ ఆస్పత్రి అనగానే వైద్యం బాగుంటుందా? అక్కడికి వెళితే సకాలంలో వైద్యం అందుతుందా? అంటూ అందరికీ అనుమానాలే. ప్రస్తుతం అలా కాదని అనిపిస్తోంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కోట్ల రూపాయల వ్యయంతో గాంధీ ఆస్పత్రిని కార్పొరేట్‌కు దీటుగా అభివృద్ధి చేస్తోంది. కొత్త వైద్య పరికరాలు తెచ్చేందుకు నిధులు కేటాయించింది. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో సెంట్రలైజ్‌డ్ ఐసీయూ సెంటర్‌ను ఏర్పాటు చేస్తోంది. దీన్ని ఈ నెల 11న తెలుగు రాష్ట్రాల గవర్నర్ నరసింహన్ ప్రారంభిం చనున్నారు.

- అడ్డగుట్ట



కొత్తగా ఏర్పాటు చేసిన ఐసోలేషన్ సెంట్రల్‌లైజ్ వార్డు



రోగులకు సకాలంలో వైద్యం..

తెలంగాణలో అతిపెద్ద సర్కారు ఆస్పత్రిగా సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రికి పేరు. 1100 మంచాలు కలిగిన ఆస్పత్రిలో రోగుల సంఖ్య 1800మందికి పెరగడంతో ప్రభుత్వం అదనంగా మంచాలు ఏర్పాటు చేసేందుకు కసరత్తు చేస్తోంది. గాంధీకి వచ్చే రోగులకు పూర్తి స్థాయిలో వైద్యం అందించడాన్ని వైద్య ఆరోగ్య శాఖ సవాల్‌గా తీసుకుంది. గాంధీ ఆస్పత్రిని కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో తెలంగాణ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డి పదుల సంఖ్యలో ఆకస్మిక తనిఖీలు చేసిన సంఘటనలు ఉన్నాయి. ముఖ్యంగా ఓ రోజు మంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డి ఉదయం 9గంటల నుంచి రాత్రి ఏడుగంటల వరకు ఆస్పత్రిలో జరుగుతున్న వైద్య సేవలను పర్యవేక్షించారు.

11న ఐసీయూ వార్డు ప్రారంభం..

గాంధీ ఆస్పత్రి చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది. హైదరాబాద్‌లో ఉన్న కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఉండే విధంగా గాంధీ ఆస్ప త్రిలో అత్యవసర విభాగంపైన నాలుగో అంతస్థులో సరికొత్త వైద్య పరికరాలు, వార్డులు, సెంట్రలైజ్‌డ్ వార్డులు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి. ఈ సెంట్రలైజ్‌డ్ వార్డులో 65 మంచాలు ఏర్పాటు చేశారు.

రోగికి సేవలు ఇలా..

ఐసీయూ వార్డులో చికిత్స పొంతుతున్న రోగికి సకల సౌకర్యాలు కల్పిస్తున్నారు. రోగి పడుకునే మంచం వద్ద రోగి కేషీటు పెట్టుకునేందుకు టేబుల్, ఐసీయూ మానిటర్(కంప్యూటర్) మందులు దాచుకునేందుకు చిన్న బీరువా, అటెండర్ కుర్చీ, ఆక్సిజన్, వాక్యూం జారో వైద్య పరికరాలు అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేశారు. త్వరలో మరో 45 సెంట్రలైజ్‌డ్ మంచాలు ప్రారంభం కానున్నాయి.

ఆస్పత్రిలో అభివృద్ధి జరుగుతోంది..

గాంధీ ఆస్పత్రిలో కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నాం. దూర ప్రాంతాల నుంచి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నాం. కొత్తగా 65 సెంట్రలైజ్‌డ్ మంచాలు ఈ నెల 11న గవర్నర్ చేతుల మీదుగా ప్రారంభం కానున్నాయి. చాలా కేసులు కార్పొరేట్ ఆస్పత్రిలో వైద్యం చేయించుకుంటారు. కానీ చివరి దశలో వైద్యం అందక చాలా మంది రోగులు గాంధీకి వస్తున్నారు. ఇక్కడ అరుదైన వైద్య పరికారలు, ప్రొఫెసర్లు ఉన్నారు. ప్రతి రోగి గాంధీలో చూపించు కుంటే సరైన వైద్యం అందుతుంది. రూ.2.8కోట్ల రూపాయల వ్యయంతో ఐసీయూ వార్డు సిద్ధమవు తోంది.

- శ్రవణ్ కుమార్, సూపరింటెండెంట్, గాంధీ ఆస్పత్రి



వర్షాల కోసం కప్పకావడి

చేగుంట: వర్షాలు కురవాలని కరీంనగర్ గ్రామంలో గురువారం కప్పకావడి కార్యక్రమాన్ని నిర్వహించారు. పొడవాటి కట్టెకు రెండు కప్పలను కట్టి పసుపు కుంకుమలు వేస్తూ ఇంటింటికీ తిరుగుతూ నీళ్లు పోయిస్తూ పాటలు పాడారు. చాలారోజుల నుంచి వర్షాలు కురవకపోవడంతో చిన్నారులు కప్పకావడి కార్యక్రమం నిర్వహించారు. కప్పకావడి వల్ల వర్షాలు కురుస్తాయనే పురాతన ఆచారం గ్రామాల్లో ఇంకా కొనసాగుతున్నది.





వెరైటీ రాఖీలు

రక్షాబంధన్ పండుగను పురస్క రించుకుని అందమైన రాఖీలు అప్పుడే మార్కెట్‌లోకి వచ్చేశాయి. మండల కేంద్రమైన చేగుంటకు చెందిన మద్దెల ఉష బియ్యపు గింజలు, ఇలాచీలు, యాలకులు, ఫైలింగ్‌పేపర్, ఊలుతో రకరకాల డిజైన్లను రాఖీలు రూపొందించి. స్వతహాగా అల్లికలు, కుట్లు నేర్పించే ఉష తనదైన శైలిలో రకరకాల రాఖీలను సొంతంగా తయారు చేసి తనకు తెలిసన వాళ్లందరికీ ఉచితంగా పంపిణీ చేసింది. ఆమె క్రైస్తవ మత స్తురాలు అయినప్పటికీ రాఖీ పండు గపై మమకారంతో రాఖీలు తయారు చేసి ఉచితంగా స్నేహితులకు అందిస్తున్న ట్లు తెలిపింది.

- చేగుంట







చిరు ధాన్యాలతో.. ఆరోగ్యం

- ఫిట్‌నెస్ బెస్ట్ ఫుడ్..
- మధుమేహం మొదలు కేన్సర్ వరకూ నివారించడంలో సహాయపడతాయంటున్న పోషకాహార నిపుణులు



ఫుడ్ ట్రెండ్స్

కొాలు కదపాల్సిన అవసరం లేకుండా అన్నీ మనకు చేరువవుతున్నాయి. స్మార్ట్‌ఫోన్ ఉంటే చాలు.. క్యాబ్ మొదలు ఫుడ్ వరకూ అన్నీ ముంగిటకొస్తున్నాయి. ఇక కార్పొరేట్ ఉద్యోగాలలో ఏసీ జీవితాలూ ఎలాగూ ఉన్నాయి. మన జీవన చిత్రం పూర్తిగా మారిపోయింది. దాంతో పాటూ ఆరోగ్యమూ పాడైపోతోంది.



మన పూర్వీకులకున్నంతటి ఆరోగ్యం మనకు లేదని నిట్టూరుస్తాం కానీ మనం ఏం తినాలనేది ఆలోచించం. టేస్టీగా ఉండాలి.. కంటికి నచ్చాలి.. అనే కాన్సెప్ట్‌తో ముందుకు వెళ్తూ జంక్‌ఫుడ్‌ను తినేస్తున్నాం. వ్యక్తిగత శ్రద్ధ తగ్గడం.. సంప్రదాయ ఆహారపద్ధతులను వదిలి సమయం లేదంటూ ఫాస్ట్‌ఫుడ్స్‌కు అలవాటు పడడంతో ఫాస్ట్‌గానే అనారోగ్యాన్ని కొని తెచ్చుకుంటున్నాం. ఫిట్‌నెస్‌పై ప్రేమతో జిమ్‌ల చుట్టూ తిరిగినా.. సరైన ఫుడ్ తినకుండా ఎంత కష్టపడినా ఫలితం ఉండదని డైటీషియన్, న్యూట్రిషినిస్టులు చెబుతున్నారు. శారీరక శ్రమ పూర్తిగా తగ్గిపోవటంతో ఇటీవల డయాబెటిస్, కేన్సర్ రోగుల సంఖ్య పెరగడానికి మనం తినే తిండే కారణమవుతోందంటున్నారు. చిరుధాన్యాలను ఆహారంలో భాగం చేసుకుంటే మంచిదంటూనే ఫిట్‌నెస్ అంటే శారీరక పుష్టి మాత్రమే కాదని మానసిక, శారీరకంగా కూడా ఆరోగ్యంగా ఉండటమే ఫిట్‌నెస్‌కు అసలైన నిర్వచనమనీ సెలవిస్తున్నారు.

ఆరోగ్యవంతమైన శరీరానికి చిరుధాన్యాలే మేలు

చాలామందికి పావురాలను చూడగానే జొన్నలు, సజ్జలు లాంటివి కొని చల్లడం అలవాటు. జొన్నలు, సజ్జలు పక్షులకు మాత్రమేనా? మనుషుల సంగతేంటి అంటే.. మారిన ఆహారపు అలవాట్లే గుర్తుకొస్తాయి. నిజానికి నేడు ప్రపంచంలో ఎక్కువగా ఉపయోగిస్తోంది ఈ చిరు ధాన్యాలనే. చిరుధాన్యాల్లో ఫైబర్ కంటెంట్ అధికంగా ఉండడమే కాదు.. మారిన జీవనశైలి వల్ల వచ్చే మధుమేహం, హైపర్‌లిపిడెమియా, అనీమియా, పౌష్టికాహార లేమి వంటి సమస్యలకూ పరిష్కారం చూపుతాయి. నిజానికి మనం రోజూ తినే రైస్, చపాతీ కన్నా ఈ చిరు ధాన్యాలతో చేసుకున్న ఆహారపదార్థాలు మేలు చేస్తాయంటున్నారు డైటీషియన్ అమృత. మధుమేహ రోగులు రైస్ తినడం తగ్గించాల్సిందేనంటున్నారు. కార్బోహైడ్రేట్లు త్వరగా శరీరానికి అందించడంలో బియ్యం కీలకపాత్ర పోషిస్తాయి. పైగా డైటరీ ఫైబర్ల శాతం దీన్లో చాలా తక్కువ. గోధుమల అన్నం లేదా చపాతీ లాంటివి కూడా కార్బోహైడ్రేట్లను శరీరానికి అందించినా కాస్త తక్కువ పరిణామంలోనే అది ఉంటుంది. కానీ జొన్నల్లో డైటరీ ఫైబర్లు అత్యధిక స్థాయిలో ఉంటాయి. బియ్యం, గోధుమలతో పోలిస్తే జొన్నలు, కొర్రలు వంటివి తినడం వల్ల చక్కెర వ్యాధిగ్రస్థులకు లాభం.. ఎందుకూ అంటే.. జీర్ణవ్యవస్థను రెగ్యులేట్ చేస్తుంది. ఒక్కసారే కార్బోహైడ్రేట్లు విడుదల కాకుండా కొంచెం కొంచెంగా విడుదల చేయడం వల్ల త్వరగా ఆకలి అయ్యే అవకాశాలు తక్కువగా ఉంటాయి. అత్యధిక స్థాయిలో విటమిన్స్, మినరల్స్, మెగ్నీషియం, జింక్, ఐరన్ లాంటి పోషక పదార్థాలు కూడా వీటిల్లో ఎక్కువగా లభిస్తాయి. అందువల్లనే జొన్నలు, కొర్రలు లాంటి వాటిని ఇటీవల ఎక్కువగా డయాబెటిక్ పేషంట్లు తీసుకుంటున్నారు. నాలుగు చపాతీలు తినడం కన్నా రెండు జొన్నరొట్టెలు తింటే ఎంతో మేలు. ఎసిడిటీ సమస్యల నుంచి కూడా జొన్నలు కాస్త ఉశమనం కలిగిస్తాయని పరిశోధనల్లో తేలింది. అలాగే ఈ చిరుధాన్యాల్లో అధికంగా మెగ్నీషియం ఉండడం వల్ల రక్తపోటు నివారించి, హార్ట్, బ్రెయిన్ స్ట్రోక్ కూడా నివారిస్తాయి. వీటిలో ఉండే పొటాషియం.. రక్తపోటు నివారించడంతో పాటుగా రక్తప్రసరణ వ్యవస్థను సైతం క్రమబద్ధీకరిస్తుందని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయిప్పుడు.

పేద వాడి భోజనమే బెస్ట్ !

ఒకప్పుడు పేదవాడి ఆహారంగా వినుతికెక్కిన జొన్న రొట్టె కాలక్రమంలో కనుమరుగైనా ఇప్పుడు మాత్రం మళ్లీ పూర్వ స్థాయిని అందుకోవడం విశేషం. ఇళ్లల్లో జొన్నరొట్టె చేసుకోవడం కుదరదనుకునే వారి కోసం ఇప్పుడు కర్రీ పాయింట్ల వద్ద వీటిని ప్రత్యేకంగా విక్రయిస్తున్నారు. కేవలం జొన్నలు మాత్రమేనా రాగులు, కొర్రలు, సజ్జలు, అరికెలు, సామా. ఉడలు.. ఇలా చిరు ధాన్యాలన్నీ కూడా ఇప్పుడు ఆరోగ్యప్రియుల ప్లేట్లలో చేరిపోతున్నాయి. ఇప్పుడు చాలామందికి ఆహారం పట్ల అవగాహన పెరిగింది. కానీ ముడి సజ్జలు, కొర్రలు తీసుకోవడం ఇబ్బందిగా భావిస్తుంటారు. ఇలాంటి వారికి ఆకట్టుకుంటూనే కావాల్సిన ఆరోగ్యం అందించేందుకు తాము ప్రయత్నిస్తున్నామంటున్నార స్టార్టప్ సంస్థ ఇన్నర్ బీయింగ్ వెల్‌నెస్ ఫౌండర్ జాదవ్. ప్రజలకు పోషకాహారం పట్ల ఆసక్తి కలిగించటానికి ఇప్పుడు ఈ జొన్నలనే పాస్తా, పాప్ కార్న్, రవ్వ, పిండి, బిస్కెట్లు, సేమియా రూపంలో అందిస్తున్నామంటున్నారు. ఈ చిరుధాన్యాలతో రూపొందించిన పలు ఉత్పత్తులను ఎన్నో సంస్థలు మార్కెట్‌లో విడుదల చేస్తున్నాయి. సంప్రదాయ ఆహారం.. పోషక విలువలు ఎక్కువ ఉన్నాయి అని చెబితే ఎవరూ అటు వైపు చూడటం లేదు. నోటికి రుచి ఉండాలి.. ఆకర్షణీయమైన ప్యాకింగ్, ప్రత్యేకత ప్రొడక్ట్ ఎంపికలో కీలకపాత్ర పోషిస్తున్నాయి. అది దృష్టిలో పెట్టుకునే యూత్, చిన్నారులను ఆకట్టుకోవడం కోసం పాస్తా, బిస్కెట్లు, వర్మిసెల్లీ, ఫ్లేక్స్.. ఇలా విభిన్నంగా చిరుధాన్యాలను అందిస్తున్నారు. ఉన్నత వర్గాల వారు కూడా ఈ ఫుడ్‌ను ఇప్పుడు ఇష్టంగా తింటున్నారని డైటీషియన్లు పేర్కొంటున్నారు. డైట్‌లో కార్బోహైడ్రేట్లు తీసుకోవడాన్ని పరిమితం చేసుకోవాలని, జొన్నలు, రాగులు, కొర్రలు లాంటి చిరుధాన్యాలతో శరీరానికి అవసరమైన పోషకాలన్నీ తీసుకోవడం సాధ్యమవుతుందనీ చెబుతున్నారు.

-ఆంధ్రజ్యోతి, హైదరాబాద్ సిటీ



ఆరోగ్యంగా ఉండాలంటే..

లైఫ్‌స్టైల్ మార్పుల వల్ల ఎన్నో వ్యాధులు వస్తున్నాయి. మన నగరంలో టైప్ -2 డయాబెటిస్ రోగులే ఎక్కువుండడానికి కారణం కూడా ఈ మార్పే. ఇటీవల చిన్న పిల్లలు కూడా ఈ వ్యాధి బారిన పడుతుండడం ఆందోళనకరం. చక్కెర వ్యాధి, కేన్సర్ బీపీ లాంటివి రాకుండా ఉండాలంటే మంచి ఆహారం, వ్యాయామం ఉత్తమం. సజ్జలు, కొర్రలు, రాగులు, జొన్నలు లాంటి మిల్లెట్స్‌ను భోజనంలో భాగం చేసుకోవాల్సి ఉంది. రైస్ బదులు కనీసం 30-60 గ్రాముల మిల్లెట్స్‌ను డైట్‌లోభాగం చేసుకుంటే ఆరోగ్యంగా ఉండొచ్చు. చిరుధాన్యాలు తినడం వల్ల ప్రొటీన్స్, మినరల్స్, డైటరీ ఫైబర్లు, క్యాల్షియం, ఐరన్.. లాంటి పోషకాలు శరీరానికి ఎక్కువ స్థాయిలో అందుతాయి. వీటిల్లో యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఎక్కువగానే ఉండడం వల్ల కేన్సర్ లాంటి వాటినీ నివారించొచ్చు. భావి తరాలు ఆరోగ్యంగా ఉండాలంటే సంప్రదాయ ఆహారం తినే అలవాటు కూడా మెరుగుపరచాలి.



-అమృత, డైటీషియన్

40% అధికంగా మనం ఎరువులను ఆహారం ద్వారా స్వీకరిస్తున్నాం

ఆరోగ్యవంతంగా ఉండడమంటే అన్ని రకాలుగా పుష్టిగా ఉండడం. జిమ్‌లలో కష్టపడినంత మాత్రాన ఆరోగ్యంగా ఉండలేము. దాంతో పాటు హెల్తీఫుడ్ కూడా తీసుకోవాలి. ప్రకృతి సిద్ధంగా లభించే ఆహారపదార్థాల మీద ఇప్పుడు అందరికీ మక్కువ పెరిగింది. నేషనల్ అకాడమీ ఫర్ అగ్రికల్చర్ రీసెర్చ్ (నార్మ్) దగ్గర ఇన్‌క్యుబేట్ అయిన మేం వినియోగదారులకు ఆరోగ్యంతో పాటుగా రైతులకు సైతం మెరుగైన ఆదాయం అందించేందుకు కృషి చేస్తున్నాం. సాధారణంగా చిరుధాన్యాల సాగులో ఎరువుల ఉపయోగం పెద్దగా ఉండదు.

అయినప్పటకీ ఆర్గానిక్ పద్ధతిలో సాగు చేసిన చిరుధాన్యాలనే సేకరించి ఐఎంఆర్ దగ్గర ప్రాసెస్ చేసి మార్కెట్‌లో అందిస్తున్నాం. ఈ ఫుడ్స్‌కు ఆదరణ బాగుంది.



- జాదవ్, డైరెక్టర్, ఇన్నర్ బీయింగ్ వెల్‌నెస్ ప్రైవేట్ లిమిటెడ్

What is Composite Cash Credit?

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

1. **Legislative and regulatory changes made over the last 18 months had created an enabling and supportive operational environment for ARCs and for takeover of stressed assets by PE firms/special situation funds. In the abbreviation ARC, the letter A stands for what?**
a) Asset (ARC: Asset Reconstruction Company)
b) Art c) Aspect d) Atlas e) Actpr
2. **As per Foreign Exchange Regulations, NRIs may invest in which of the following, in of an Indian company under Foreign Direct Investment (FDI) Scheme, subject to the terms and conditions specified in Schedule 1?**
a) Company Shares
b) Compulsory Convertible Preference Shares (CCPS)
c) Compulsory Convertible Debentures (CCDs)
d) Warrants/ partly paid up shares
e) All the above
3. **The Social Security Scheme namely, AamAadmiBimaYojana (AABY) caters to unorganised sector persons under 48 various vocational groups. Who are such persons / workers?**
a) Beedi Workers b) Brick Kiln Workers,
c) Rickshaw Pullers d) Auto Drivers etc.
e) All the above
4. **What are the benefits available to all the RuPay ATM-cum-debit cardholders?**
a) All RuPay ATM-cum-debit cardholders are presently eligible for accidental death and permanent disability insurance cover.
b) RuPay Classic cardholders are eligible for cover of Rs.1 lakh, whereas RuPay Premium cardholders are eligible for cover of Rs.2 lakh.
c) Insurance premium is paid by the National Payments Corporation of India
d) All the above e) None of these
5. **Supervisory Colleges have been setup for which of the following Scheduled Commercial Banks which have sizeable international presence?**
a) State Bank of India, ICICI Bank Ltd.,
b) Bank of India, Bank of Baroda,
c) Axis Bank Ltd.
d) Punjab National Bank
e) All the above six banks
6. **With which bank Long Term Rural Credit Fund (LTRCF), was created with effect from 2014-15, in order to provide long term refinance to Cooperative banks and RRBs to meet the long term inve stment credit lending in agriculture, con tributed out of shortfall in achievement of Priority Sector Lending (PSL) targets by Scheduled Commercial Banks?**
a) NABARD b) NHB c) LIC
d) HDFC e) ICICI
7. **If any bank branch observes Monday as weekly off, that bank branch shall stay open on Monday, July 31, 2017, as it is the last date for payment of crop insurance premium. In order to facilitate collection of insurance premiums on crops. From whom crop insurance premiums are collected?**
a) Farmers b) Tailors c) Traitors
d) Tutors e) Cheaters
8. **The Monetary Policy Committee (MPC) scheduled to meet on August 1 and 2, 2017 for ________ the Monetary Policy Statement for 2017-18.**
a) Third Bi-monthly b) Fourth bi-monthly
c) Fifth bi-monthly d) Sixth bi-monthly
e) None of these
9. **'Bank charges' printed in the bank pass book, would give details about which of the following?**
a) Nature of the charges - fee/commission/fine/ penalty etc.
b) Reasons for the charges, in brief - e.g. return of cheque (number), commission/fee on draft issued /remittance (draft number), cheque collection charge (number),
c) Charges for issuance of cheque book, SMS alerts, ATM fees, additional cash withdrawals, etc.
d) All the above e) None of these
10. **'Payment to third parties' printed in the bank pass book, should mention which of the following?**
a) Name of the payee
b) Mode - Transfer, clearing, inter-branch, RTGS/ NEFT, cash, cheque (number)
c) Name of the transferee bank, if the payment is made through clearing/inter-branch transaction/ RTGS/NEFT
d) All the above e) None of these
11. **When Reserve Bank of India (RBI) introduced the system of Primary Dealers (PDs) in the Government Securities (G-Sec) Market?**
a) 1935 b) 1995 c) 1949 d) 1980 e) 1969
12. **What are the objectives of the Primary Dealers (PD) system?**
a) To strengthen the infrastructure in G-Sec market
b) Development of underwriting and market making capabilities for G-Sec
c) Improve secondary market trading system
d) To make PDs an effective conduit for open market operations (OMO)
e) All the above
13. **At all times, at least how much of the paid-up share capital of the private sector banks shall be held by resident Indians?**
a) 49% b) 26 % c) 15% d) 25% e) 30%
14. **From all sources viz., Foreign Direct Investment, Foreign Institutional Investors, Non Resident Indians, foreign investment shall not exceed how much of paid-up capital of the private sector bank?**
a) 51% b) 74 % c) 26% d) 49% e) None
15. **Banks normally issue shares in which method?**
a) Public Issues [(i)Initial Public Offer (ii)Further Public Offer]
b) Private Placement (Preferential Issue / Qualified Institutional Placement)
c) Rights Issue d) Bonus Issues
e) All the above methods
16. **"A loan on which the interest rate is fixed for the entire tenor of the loan" is called as what?**
a) Fixed rate loan b) Bank rate loan
c) Repo rate loan
d) Reverse repo rate loan e) None of these
17. **What is "Floating rate loan"?**
a) A loan on which interest rate does not remain fixed during the tenor of the loan.
b) It is for a boat c) It is for a ship
d) It is for bus e) None of these
18. **What is "Term loan"?**
a) Loan for one day
b) A loan which is repayable after a specified term period
c) Loan for 6 days d) Loan for 10 days
e) None of these
19. **Interest shall be charged on all advances at which period?**
a) Monthly rests b) Half yearly c) Yearly
d) For 5 years e) None of these
20. **From which date all rupee loans sanctioned and credit limits renewed are priced with reference to the Marginal Cost of Funds based Lending Rate (MCLR) which will be the internal benchmark for such purposes?**
a) w.e.f. April 1, 2016 b) 1.1.2015
c) 2014 d) 2013 e) None of these
21. **The MCLR shall comprise, which of the following?**
a) Marginal cost of funds
b) Negative carry on account of CRR
c) Operating costs d) Tenor premium
e) All the above
22. **What is "Bulk Deposit"?**
a) It means Rupees one crore and above for Scheduled Commercial Banks other than Regional Rural banks
b) Rs. 50 lakhs c) Rs.25 lakhs
d) Rs.10 lakhs e) None of these

BANK PO/ CLERKS EXAM SPECIAL

23. **What is "Composite Cash Credit?**
a) It is withdrawal
b) It means a type of loan product having a cash credit limit with a fully savings module designed to take care of farmer's interest
c) It is a mortgage d) It is a pledge
e) None of these
24. **What is "Current Account"?**
a) It means a form of non-interest bearing demand deposit where from withdrawals are allowed any number of times depending upon the balance in the account or up to a particular agreed amount. and shall also be deemed to include other deposit accounts which are neither Savings Deposit nor Term Deposit
b) Only for housewives
c) Only for agriculturist
d) Only for teachers e) None of these
25. **What is "Daily product"?**
a) Production of cotton
b) It means the interest applied on the end of day balance
c) Production of milk
d) Production of rice e) None of these
26. **What is "Demand deposit"?**
a) Cash withdrawal
b) It means a deposit received by the bank, which is withdrawable on demand
c) Money payment d) Fixed deposit
e) None of these
27. **What is "Notice deposit"?**
a) Notice period
b) It means term deposit for specific period but withdrawable on giving at least one complete banking day's notice
c) Keys deposit d) Gold deposit
e) None of these
28. **What is "Scheduled commercial Bank"?**
a) Banks other than co-operatives banks included in second schedule of Reserve Bank of India Act, 1934.
b) Banks mentioned in Constitution of India
c) World Bank d) ADB e) None of these

Praturi Potayya Sarma

ANSWERS

		9) d	14) b	19) a	24) a
		10) d	15) e	20) a	25) b
1) a	5) e	11) b	16) a	21) e	26) b
2) e	6) a	12) e	17) a	22) a	27) b
3) e	7) a	13) b	18) b	23) b	28) a
4) d	8) a				

ఉద్యోగాలు

మిథాని

హైదరాబాద్, కంచన్‌బాగ్‌లోని మిశ్రధాతు నిగమ్ లిమిటెడ్(మిథాని) - మేనేజర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 10
పోస్టులు: అడిషనల్ జనరల్ మేనేజర్/ డిప్యూటీ జనరల్ మేనేజర్(మెటీరియల్స్) 2, డిప్యూటీ జనరల్ మేనేజర్/ సీనియర్ మేనేజర్(మెల్ట్ ఆపరేషన్స్) 1, సీనియర్ మేనేజర్/ మేనేజర్/ డిప్యూటీ మేనేజర్(మార్కెటింగ్ - రింగ్ ప్రొడక్ట్స్ 1, డై, టూల్ స్టాక్ 1), డిప్యూటీ జనరల్ మేనేజర్ (మార్కెటింగ్) 2, సీనియర్ మేనేజర్ (మార్కెటింగ్) 3
వయసు: 45 నుంచి 48 ఏళ్ల మధ్య ఉండాలి
అర్హత: అడిషనల్ జనరల్ మేనేజర్, డిప్యూటీ జనరల్ మేనేజర్(మెటీరియల్స్) పోస్టులకు 60 శాతం మార్కులతో బిఇ/ బిటెక్ + ఎంబిఏ లేదా స్పెషలైజేషన్(మెటీరియల్స్ మేనేజ్‌మెంట్/ ప్రొడక్షన్ మేనేజ్‌మెంట్/ ఆపరేషన్స్ మేనేజ్‌మెంట్/ సప్లయ్ చెయిన్ మేనేజ్‌మెంట్) పూర్తిచేసి ఉండాలి. పదిహేడేళ్ల అనుభవం ఉండాలి. డిప్యూటీ జనరల్ మేనేజర్ పోస్టులకు డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు పదమూడేళ్ల అనుభవం ఉండాలి. మిగిలిన పోస్టులన్నింటికీ సంబంధిత విభాగంలో ఇంజనీరింగ్ డిగ్రీ + నిర్దేశించిన మేర అనుభవం ఉండాలి.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 16
వెబ్‌సైట్: www.midhani.com

ఎన్‌పిసిఐఎల్

న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్(ఎన్‌పిసిఐఎల్)- **ట్రేడ్ అప్రెంటిస్‌**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 120
కర్ణాటకలోని ఖాళీలు: 80
ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 15, టర్నర్ 5, మెషినిస్ట్ 5, ఎలక్ట్రీషియన్ 20, వెల్డర్ 10, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్స్ 15, ఎలక్ట్రానిక్ మెకానిక్ 10
గుజరాత్‌లోని ఖాళీలు: 40
ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 9, టర్నర్ 3, ఎలక్ట్రీషియన్ 9, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్ 2, పాసా 9, వెల్డర్ 2, మెషినిస్ట్ 3
అర్హత: పదోతరగతి/ పన్నెండో తరగతి ఉత్తీర్ణతతోపాటు సంబంధిత ట్రేడ్‌లో ఐటిఐ పూర్తిచేసి ఉండాలి
వయసు: జూలై 31 నాటికి 16 నుంచి 24 ఏళ్ల మధ్య ఉండాలి
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థులు ముందుగా www.apprenticeship.gov.in వెబ్‌సైట్లో రిజిస్టర్ చేసుకోవాలి. ఆ తరవాత ఎన్‌పిసిఐఎల్ వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తుకు ఆఖరు తేదీ: గుజరాత్ పోస్టులకు ఆగస్టు 16, కర్ణాటక పోస్టులకు ఆగస్టు 24
కర్ణాటక చిరునామా: Manager(HRM), Nuclear Power Corporation of India Limited Kaiga Site, Via Karwar, Po- Kaiga, Uttara Kannada - 581400, Karnataka
గుజరాత్ చిరునామా: Manager(HRM), Nuclear Power Corporation of India Limited Kakrapar Gujarat Site, PO - Anumala, Via -Vyara Dt, Tapi - 394651, Gujarat
వెబ్‌సైట్: www.npcil.nic.in/Opportunities

ఎన్‌హెచ్‌డిసిఎల్

ఎన్‌హెచ్‌డిసి లిమిటెడ్- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 12
పోస్టులు: మెడికల్ ఆఫీసర్ 2, ట్రైనీ ఆఫీసర్(లా 2, కంపెనీ సెక్రటరీ 1, హెచ్ఆర్ 3, ఫైనాన్స్ 3), సూపర్‌వైజర్ (సేఫ్టీ) 1
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 8 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 22
వెబ్‌సైట్: www.nhdcindia.com

సిమెంట్ తయారీలో వాడే ప్రధాన ముడి పదార్థం?



వేముల అశోక్
సీనియర్ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - కెమిస్ట్రీ

1. **ఉప్పులో కరిగి ఉన్న మలినాలను తొలగించడానికి ఉపయోగపడేది?**
ఎ) $CaCO_3$ బి) NaOH
సి) $Ca(OH)_2$ డి) $2nCO_3$
2. **పరిశుద్ధమైన ఉప్పును పొందడానికి ఉప్పు ద్రావణంలోకి ఏ వాయువును పంపుతారు?**
ఎ) Cl_2 బి) H_2 సి) HCl డి) N_2
3. **బ్రైన్ ద్రావణం అంటే ....**
ఎ) HCl ద్రావణం బి) క్లోరిన్ జలం
సి) బ్లీచింగ్ పౌడర్ డి) Nacl జల ద్రావణం
4. **దూది, కాగితం, సిల్కు మొదలైన వాటిని విరంజనం చేయడానికి ఉపయోగించేది?**
ఎ) SO_2 బి) Cl_2 సి) $CaOCl_2$ డి) $COCl_2$
5. **టియర్ గ్యాస్ రసాయన ఫార్ములా?**
ఎ) $COCl_2$ బి) $CHCl_3$ సి) $CaOCl_2$ డి) Cl_3CCNO_2
6. **పాస్‌జీన్ రసాయన నామం?**
ఎ) కాల్షియం క్లోరైడ్ బి) కార్బోనైల్ క్లోరైడ్
సి) కార్బన్ మోనాక్సైడ్ డి) ఏదీకాదు
7. **తడిసిన రంగు పూలను క్లోరిన్ జాడీలో వేస్తే పూలు రంగును కోల్పోతాయి. దానికి కారణం? కోర్లిన్ ఏవిధంగా పనిచేస్తుంది?**
ఎ) క్షయకరణి బి) విరంజనకారి
సి) ఉత్ప్రేరకం డి) ఏదీకాదు
8. **ఆకుపచ్చ రంగు గల వాయువు?**
ఎ) ఫ్లోరిన్ బి) క్లోరిన్ సి) బ్రోమిన్ డి) అయోడిన్
9. **ఎముకల్లో ఉండేది?**
ఎ) కాల్షియం పాస్ఫేట్ బి) కాల్షియం పాస్ఫైట్
సి) కాల్షియం హైడ్రాక్సైడ్
డి) కాల్షియం హైపో క్లోరేట్
10. **పాస్ఫారికామ్లాన్ని దేనిలో కలిపి మట్టి పాత్రలో స్వేదనం చెందిస్తే పాస్ఫరస్ లభిస్తుంది?**
ఎ) O_2 బి) C సి) H_2 డి) సల్ఫర్
11. **పాస్ఫరస్ ఏ వాసనను కలిగి ఉంటుంది?**
ఎ) కుళ్లిన కోడిగుడ్డు బి) ఘాటైన
సి) వెల్లుల్లి డి) అమ్మోనియం
12. **ఆకాశంలో మెరుపులు ఏర్పడినప్పుడు వాతావరణంలో విడుదలయ్యే వాయువు?**
ఎ) O_2 బి) CO_2 సి) N_2O డి) NO
13. **గాలిలో నైట్రోజన్ భారశాతం, ఘన పరిమాణాత్మకత శాతాలు?**
ఎ) 3/4, 4/5 బి) 1/5, 1/3
సి) 3/2, 4/3 డి) 1/2, 1/3
14. **నైట్రోజన్ ఘనీభవన స్థానం?**
ఎ) -210.5°C బి) -33°C
సి) 0°C డి) -330°C
15. **జింక్, సల్ఫర్‌లను చీకటిలో నెమ్మదిగా వేడి చేసినప్పుడు ఏ రంగు మంట ఇస్తుంది?**
ఎ) పసుపు బి) ఆరెంజ్
సి) ఆకుపచ్చ డి) బంగారు రంగు
16. **సల్ఫర్ డై ఆక్సైడ్ గాలి కంటే ఎన్ని రెట్లు బరువైనది?**
ఎ) 2 1/2 బి) 1 1/2 సి) 1 డి) 2
17. **పెట్రోల్ హైడ్రోజనీకరణ ప్రక్రియను కనుగొన్న శాస్త్రవేత్త?**
ఎ) హేబర్ బి) బెర్జిలియస్
సి) కావెండిష్ డి) డాల్టన్
18. **ప్రయోగశాలలో సులువుగా ఆక్సిజన్ తయారు చేయడానికి వాడే రసాయనం?**
ఎ) KCl బి) KNO_3 సి) $Kmno_4$ డి) $K_2Cr_2o_7$
19. **సోడియం లోహాన్ని ఆక్సిజన్‌తో మండిస్తే ఏర్పడే జ్వాల వర్ణం?**
ఎ) ఎరుపు బి) ఆకుపచ్చ సి) నీలం డి) బంగారం
20. **జుట్టును విరంజనం చేయడానికి వాడే ద్రవం?**
ఎ) $Kmno_4$ బి) H_2O సి) H_2O_2 డి) D_2O
21. **ఉప్పునీటి ద్రావణాన్ని ఏమని అంటారు?**
ఎ) బ్రైన్ ద్రావణం బి) కఠిన జలం
సి) భారజలం డి) ఏదీకాదు
22. **నీటిని విద్యుత్ విశ్లేషణం చేస్తే వెలువడే ఆక్సిజన్, హైడ్రోజన్ వాయువుల ఘన పరిమాణాల నిష్పత్తి?**
ఎ) 1:2 బి) 1:3 సి) 1:1 డి) 2:3
23. **కాస్టిక్ సోడా అంటే?**
ఎ) సోడియం కార్బోనేట్ బి) సోడియం బైకార్బోనేట్
సి) సోడియం హైడ్రాక్సైడ్ డి) సోడియం క్లోరైడ్
24. **లెడ్ పెన్సిల్‌లో ఉండే నల్లని భాగం?**
ఎ) లెడ్ బి) గ్రాఫైట్ సి) సీసం డి) జింక్
25. **కింది వాటిలో ద్రవరూపంలో ఉండే లోహం?**
ఎ) వెండి బి) బంగారం సి) ప్లాటినం డి) పాదరసం
26. **కింది వాటిలో వాయువు కానిది?**
ఎ) CO_2 బి) SO_2 సి) O_2 డి) Br_2
27. **ఉప్పు, కర్పూరంల మిశ్రమాన్ని ఏ పద్ధతి ద్వారా వేరు చేస్తారు?**
ఎ) భాష్పీభవనం బి) ద్రవీభవనం
సి) ఉత్పతనం డి) సంఘననం
28. **ఘన పరిమాణాత్మకంగా గాలిలో ఎంత ఆక్సిజన్ ఉంటుంది?**
ఎ) ఒకటో వంతు బి) రెండో వంతు
సి) ఐదో వంతు డి) నాలుగో వంతు
29. **దుక్క ఇనుము లేదా పోత ఇనుములో కార్బన్ శాతం ఎంత?**
ఎ) 3.4% బి) 2.0% సి) 8.0% డి) 1.2%
30. **పొటాషియం లాటిన్ పేరు?**
ఎ) నేట్రియం బి) కాలియం
సి) భాస్వరం డి) గంధకం
31. **రుణ ధృవ కిరణాలను కనిపెట్టింది?**
ఎ) జె.జె.థామ్సన్ బి) న్యూటన్
సి) జె.చాడ్విక్ డి) సోమర్‌ఫీల్డ్
32. **అత్యధికంగా చొచ్చుకొని పోయే కిరణాలు?**
ఎ) α - కిరణాలు బి) β - కిరణాలు
సి) γ - కిరణాలు డి) ఏదీకాదు
33. **ఆహార పదార్థాలను నిల్వ చేయడానికి ఉపయోగించే పదార్థం?**
ఎ) ఎసిటికామ్లం బి) సిట్రికామ్లం
సి) బోరికామ్లం డి) బెంజొయికామ్లం
34. **కింది వాటిలో అత్యంత చల్లబరిచిన పదార్థం?**
ఎ) పాదరసం బి) ఐస్‌క్రీం సి) టెఫ్లాన్ డి) గ్లాస్
35. **సిమెంట్ తయారీలో వాడే ప్రధాన ముడి పదార్థం?**
ఎ) సున్నపురాయి బి) కాల్షియం
సి) మెగ్నీషియం డి) అల్యూమినియం
36. **మరకతం సాధారణ రంగు?**
ఎ) పసుపుపచ్చ బి) ముదురు ఆకుపచ్చ
సి) ప్రష్యన్ నీలం డి) ఊదా రంగు
37. **రేడియోథెరపీ పద్ధతిలో కోబాల్ట్-60 ఏ కిరణాలను విడుదల చేస్తుంది?**
ఎ) α - కిరణాలు బి) β - కిరణాలు
సి) γ - కిరణాలు డి) X - కిరణాలు
38. **తెల్ల స్పిరిట్ రసాయన నామం?**
ఎ) పెట్రోలియం హైడ్రోకార్బన్‌ల మిశ్రమం
బి) శుభ్రపరచిన ఈథనాల్
సి) సంపూర్ణ ఈథైల్ ఆల్కహాల్
డి) డినేచర్డ్ ఆల్కహాల్
39. **భారతదేశంలో ఏ రాష్ట్రం నికోటిన్, పొగాకు కలిగి ఉన్న పదార్థాలను పూర్తిగా నిషేధించింది?**
ఎ) హర్యానా బి) ఉత్తరప్రదేశ్
సి) గుజరాత్ డి) రాజస్థాన్
40. **చల్లని నీటితో తీవ్రంగా ప్రతి చర్య జరిపే లోహం ?**
ఎ) కాల్షియం బి) సోడియం
సి) మెగ్నీషియం డి) పొటాషియం
41. **మానవ మూత్రపిండాల్లోని రాళ్లలో కనిపించే ప్రధానమైన రసాయన సమ్మేళనం?**
ఎ) యూరికామ్లం బి) కాల్షియం ఆక్సలేట్
సి) కాల్షియం ఆక్సైడ్ డి) కాల్షియం క్లోరైడ్
42. **జాతీయ పోషకాహార సంస్థ ఎక్కడుంది?**
ఎ) బెంగళూరు బి) ముంబై
సి) హైదరాబాద్ డి) ఢిల్లీ
43. **అంటుకోని వంటపాత్రలను దేనితో పూత పూస్తారు?**
ఎ) సిలికాన్ బి) పి.వి.సి సి) గ్రాఫైట్ డి) టెఫ్లాన్
44. **కింది వాటిలో సులభంగా లభించని లోహం?**
ఎ) రేడియం బి) వెండి సి) స్ట్రాన్షియం డి) పాదరసం
45. **సున్నపు నీరు రసాయనిక పేరు?**
ఎ) కాల్షియం సల్ఫేట్ బి) కాల్షియం హైడ్రాక్సైడ్
సి) కాల్షియం కార్బోనేట్ డి) కాల్షియం ఆక్సైడ్
46. **వేసవి ద్రవం అని ఏ మూలకానికి పేరు?**
ఎ) గాలియం బి) థాలియం
సి) రేడియం డి) పోలోనియం
47. **పెట్రోల్‌కు ప్రతి విస్ఫోటనకారిగా కలిపే పదార్థం?**
ఎ) కార్బన్ మోనాక్సైడ్ బి) టెట్రా ఈథైల్‌లెడ్
సి) ఆల్కహాల్ డి) ఏదీకాదు
48. **ఎల్‌పిజి లీకేజిని గుర్తించడానికి కలిపే పదార్థం?**
ఎ) మిథైల్ లెడ్ బి) ఈథైల్ ఆల్కహాల్
సి) మిథైల్ మెర్కప్టాన్ డి) క్లోరాల్ హైడ్రేట్
49. **కింది వాటిలో అత్యధిక కఠినమైన లోహం?**
ఎ) టంగ్‌స్టన్ బి) వెండి సి) ఇత్తడి డి) ఉక్కు

సమాధానాలు

1) సి	8) బి	15) సి	24) బి	33) డి	42) సి
2) బి	9) ఎ	16) ఎ	25) డి	34) డి	43) డి
3) డి	10) బి	17) బి	26) డి	35) డి	44) ఎ
4) సి	11) సి	18) సి	27) సి	36) బి	45) బి
5) డి	12) డి	19) డి	28) సి	37) సి	46) ఎ
6) బి	13) ఎ	20) సి	29) ఎ	38) ఎ	47) బి
7) బి	14) ఎ	21) ఎ	30) బి	39) ఎ	48) సి
		22) సి	31) ఎ	40) బి	49) ఎ
		23) సి	32) సి	41) బి	

ఉద్యోగాలు

టిఎంఆర్‌బి

తమిళనాడు మెడికల్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్- తాత్కాలిక ప్రాతిపదికన కింది విభాగాల్లో **అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 106**

విభాగం: హోమియోపతి **ఖాళీలు:** 4
అర్హత: ఆగస్టు 2 నాటికి పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా (ఎఫ్.ఎఫ్/ ఎంఎఫ్/ డిఎఫ్ - హోమియోపతి) లేదా వెస్ట్ బెంగాల్‌లోని ప్రముఖ సంస్థల నుంచి డిప్లొమా లేదా హైదరాబాద్‌లోని బోర్డ్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్ వారి డిప్లొమా ఇన్ ఇంటిగ్రేటెడ్ మెడిసిన్(హోమియోపతి) లేదా డిగ్రీ + డిప్లొమా లైసెన్స్ సర్టిఫికెట్ (ఆంధ్రా బోర్డ్ ఫర్ ఆయుర్వేద అండ్ హోమియోపతి, హైద్రాబాద్ తదితర సంస్థల నుంచి) లేదా డిప్లొమా(హోమియోపతి మెడిసిన్ అండ్ సర్జరీ) లేదా బిహెచ్ఎంఎస్/ ఎంబిఎస్ తదితర కోర్సులు పూర్తిచేసి ఉండాలి.
విభాగం: ఆయుర్వేద **ఖాళీలు:** 1
అర్హత:హెచ్‌పిఐఎం(ఆయుర్వేద)/జిసిఐఎం (ఆయుర్వేద) / ఎల్ఐఎం/ బిఎఎంఎస్ పూర్తిచేసి ఉండాలి.
విభాగం: సిద్ధ **ఖాళీలు:** 101
అర్హత: (హెచ్‌పిఐఎం/ జిసిఐఎం/ ఎండి/ బిఐఎం/ ఎల్ఐఎం)(సిద్ధ) లేదా బిఎస్ఎంఎస్ పూర్తిచేసి ఉండాలి.
వయసు: 35 ఏళ్లలోపుండాలి
ఎంపిక: అండర్ గ్రాడ్యుయేట్ లెవెల్ ఎగ్జామినేషన్ ద్వారా
అండర్ గ్రాడ్యుయేట్ లెవెల్ ఎగ్జామినేషన్: అక్టోబరు 8న
పరీక్ష కేంద్రం: చెన్నై **పరీక్ష ఫీజు:** రూ.750
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 22
ఆఫ్‌లైన్ ఫీ పేమెంట్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 24
వెబ్‌సైట్: www.mrb.tn.gov.in

మద్రాస్ ఫెర్టిలైజర్స్

మద్రాస్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్- **గ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ & డిప్లొమా అప్రెంటిస్‌ల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 89
గ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ అప్రెంటిసెస్‌లు
ఖాళీలు: 6
విభాగాలు - ఖాళీలు: కెమికల్ ఇంజనీరింగ్ 5, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ 1 **స్టయిపెండ్:** నెలకు రూ.10,000
అర్హత: బిఇ/ బిటెక్(కెమికల్/ ఎలక్ట్రికల్& ఎలక్ట్రానిక్స్) ఉత్తీర్ణులై ఉండాలి.
టెక్నీషియన్(డిప్లొమా) అప్రెంటీసెస్ ఖాళీలు: 45
విభాగాలు - ఖాళీలు: కెమికల్ 13, మెకానికల్ 20, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ 5, సివిల్ 2, ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఇన్‌స్ట్రుమెంటేషన్ & కంట్రోల్ ఇంజనీరింగ్ 5
స్టయిపెండ్: నెలకు రూ.9,000
అర్హత: డిప్లొమా(కెమికల్/ మెకానికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ సివిల్/ ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్& కంట్రోల్ ఇంజనీరింగ్) పూర్తిచేసి ఉండాలి.
డిప్లొమా ఇన్ మోడరన్ ఆఫీస్ ప్రాక్టీస్ అప్రెంటిసెస్
ఖాళీలు: 18
స్టయిపెండ్: నెలకు రూ.9,000
అర్హత: డిప్లొమా ఇన్ మోడరన్ ఆఫీస్ ప్రాక్టీస్
ట్రేడ్ అప్రెంటీస్‌లు **ఖాళీలు:** 20
ట్రేడ్స్ - ఖాళీలు: ఫిట్టర్ 6, టర్నర్ 1, వెల్డర్ 1, ఎలక్ట్రీషియన్ 4, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్ 4, రిఫ్రిజిరేటర్ & ఎసి మెకానిక్ 1, మెకానిక్ మోటార్ వెహికిల్ 1, మెకానికల్ డీజిల్ 1, డ్రాఫ్ట్‌మన్ మెకానిక్ 1
అర్హత: సంబంధిత విభాగంలో ఐటిఐ పూర్తిచేసి ఉండాలి
స్టయిపెండ్: నెలకు రూ.8630 (డీజిల్ మెకానిక్ ట్రేడ్‌కు మొదటి ఏడాది రూ.7,666) **ట్రైనింగ్:** ఏడాది
అభ్యర్థులు తప్పనిసరిగా www.mhrdnats.gov.in వెబ్‌సైట్లో రిజిస్టరై ఉండాలి. డిగ్రీ/ డిప్లొమా పూర్తిచేసి మూడేళ్లు నిండకూడదు
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 9
దరఖాస్తు హార్డు కాపీ పంపాల్సిన చిరునామా:
The General Manager - P&A, Madras Fertilizers Limited, Post Bag No - 2, Manali, Chennai- 600068
వెబ్‌సైట్: www.madrasfert.nic.in

అడ్మిషన్స్

ఎన్ఐఇఎల్ఐటి


నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్ఐఇఎల్ఐటి)- పీజీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
విభాగాలు: విఎల్ఎస్ఐ& ఎంబెడెడ్ హార్డ్‌వేర్ డిజైన్, ఎలక్ట్రానిక్ సిస్టం డిజైన్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్
కోర్సు వ్యవధి: 24 వారాలు
అర్హత: బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ
కోర్సు ప్రారంభం: ఆగస్టు 21
వెబ్‌సైట్: http://nielit.gov.in/calicut

ఎన్ఎల్ఎస్ఐయు

బెంగళూరులోని నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ దూరవిద్యా విభాగం- కింది కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సులు: మాస్టర్ ఆఫ్ బిజినెస్ లాస్ (ఎంబిఎల్), ఏడాది పీజీ డిప్లొమా(హ్యూమన్ రైట్స్ లా/ మెడికల్ లా & ఎథిక్స్/ ఎన్విరాన్‌మెంటల్ లా/ ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ లా/ చైల్డ్ రైట్స్ లా / కన్స్యూమర్ లా & ప్రాక్టీస్/ సైబర్ లా & సైబర్ ఫోరెన్సిక్స్)
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: http://ded.nis.ac.in

టంగ్ ట్విస్టర్స్

1.There those thousand thinkers were thinking how did the other three thieves go through.
2. Rory the warrior and Roger the worrier were reared wrongly in a rural brewery.
3.Green glass globes glow greenly.



సూక్తి

నీ సందేహం తీర్చడానికి ఎవరూ లేనప్పుడు నీ అనుభవమే నీకు మార్గదర్శి

చుక్కలు కలపండి



గోల్ఫ్ సాధించాడు

హరియాణాలోని పానిపట్‌కు సమీపంలో 'ఇస్రానా' గ్రామం ఉంటుంది. ఆ గ్రామంలో అడుగుపెడితే.. యువకులంతా కుస్తీపట్లలో మునిగిపోయి ఉంటారు. కానీ ఓ కుర్రాడు మాత్రం గోల్ఫ్ స్టిక్ పట్టుకుని పచ్చిక మైదానంలో సాధన చేస్తుంటాడు. అతడి పేరే 'శుభమ్ జగ్లాన్'. చిన్నగ్రామంలో పుట్టిన ఆ కుర్రాడు, ప్రపంచ గోల్ఫ్ వేదికలపై సత్తా చాటుతున్నాడు. గోల్ఫ్ క్రీడలో దూసుకెళ్తున్న శుభమ్ ఇప్పటికే 100కు పైగా టోర్నీల్లో విజేతగా నిలిచాడు.





పానిపట్‌లోని ఇస్రానాలో ఎక్కువమంది రెజ్లింగ్ సాధన చేస్తుంటారు. శుభమ్ జగ్లాన్ కుటుంబ సభ్యుల్లో కూడా రెజ్లింగ్‌లో పట్టు సాధించిన వారున్నారు. కానీ శుభమ్ మనసు మాత్రం మట్టికోర్టు దాటి.. పచ్చిక మైదానం వైపు ఆలోచించింది. గోల్ఫ్ ఆటపై మక్కువ పెంచుకున్నాడు. సరిగ్గా అదే సమయంలో కపూర్‌సింగ్ అనే ఓ ఎన్ఆర్ఐ 'ఇస్రానా'లో గోల్ఫ్ అకాడమీని ప్రారంభించాడు. ఐదేళ్ల వయసులో గోల్ఫ్‌ను సాధన చేయడం ప్రారంభించాడు శుభమ్. రోజు రోజుకూ ఆటలో రాటుదేలుతూ జాతీయ, అంతర్జాతీయ గోల్ఫ్ టోర్నీల్లో సత్తా చాటాడు. ఇప్పటి వరకు దాదాపు 100కు పైగా టోర్నీల్లో విజేతగా నిలిచాడు.

"ఓ రోజు మా తాతయ్య మా గ్రామంలో కొత్తగా ప్రారంభించిన గోల్ఫ్ అకాడమీకి నన్ను తీసుకు వెళ్లాడు. అకాడమీ యజమాని కపూర్‌సింగ్‌తో నన్ను చేర్చుకోమని చెప్పాడు. అందరిలా నేను కూడా రెజ్లర్‌లా కాకుండా, మరేదైనా సాధించాలనే ఉద్దేశంతోనే ఆయన నన్ను గోల్ఫ్ అకాడమీలో చేర్చాడు. కానీ రెండు నెలల్లోనే ఆ అకాడమీని మూసివేశారు. గోల్ఫ్‌లో నా ప్రతిభను గమనించిన కపూర్ సార్, ఊరి నుంచి తిరిగి వెళ్తూ మా నాన్నతో నన్ను ప్రోత్సహించమని చెప్పారు. దాంతో మా ఇంటి వెనుక ఉన్న కొద్ది స్థలాన్ని నాన్న బాగు చేసి, గోల్ఫ్ మైదానంలా తీర్చిదిద్దారు. ఓ కంప్యూటర్ కొనిచ్చి, యూట్యూబ్‌లో వీడియోలు చూస్తూ, గోల్ఫ్ ఆటను నేర్చుకోమన్నారు. వారాంతాల్లో కర్నాల్ గోల్ఫ్ కోర్సుల వద్దకు నన్ను తీసుకెళ్లేవారు. దేశంలోనే ప్రఖ్యాతిగాంచిన 'ఢిల్లీ గోల్ఫ్ క్లబ్'కు ఓ రోజు ప్రత్యేకించి నన్ను తీసుకు వెళ్లారు నాన్న. దాని వ్యవస్థాపకుడు అమిత్ లుత్రాను కలిసి, నా గురించి వివరించారు. నా ఆటతీరును పరిశీలించిన ఆయన నన్ను వాళ్ల క్లబ్‌లో చేర్చుకున్నారు. అదే నా జీవితంలో మలుపు తీసుకు వచ్చింది. అంతే కాదు నాన్న నన్ను ఢిల్లీలోని 'లక్ష్మణ్ పబ్లిక్ స్కూల్లో' చేర్పించాడు.నా మకాం ఢిల్లీకి మారింది. ఉదయం స్కూల్లో పాఠాలు, సాయంత్రం గోల్ఫ్ క్లబ్‌లో సాధన. కొన్ని సంవత్సరాలుగా ఇదే నా జీవితం. నేను సాధించిన విజయాలు నాన్న కష్టాన్ని మరిపించాయి. అవి నాన్నను ఎంతో సంతోషపెట్టాయి'

- శుభమ్ జగ్లాన్

నవ్వుల్ నవ్వుల్

తల్లి : రవీ! తమ్ముడు ఎందుకు ఏడుస్తున్నాడు రా?
రవి : నేనే కొట్టానమ్మా!
తల్లి : ఎందుకు రా వెధవా!
రవి : నేనేం అడిగినా వాడు జవాబు చెప్పడం లేదు అమ్మా!
తల్లి : తమ్ముడికి ఇంకా మాటలు రాలేదు కదరా!
రవి : మరి ఆ మాట చెప్పొచ్చు కదమ్మా!
తల్లి : !!!!!!!!!!!!!!!!




మీకుతెలుసా?

'బీవర్' అనే జంతువు దంతాలు ఎప్పటికీ పెరుగుతూనే ఉంటాయి.





బొమ్మ గీయండి



ఔనా!



- మనిషి తన జీవిత కాలంలో సుమారు 25 సంవత్సరాలు నిద్రకు కేటాయిస్తాడు.
- అందులో ఆరు సంవత్సరాలు కలలకే సరిపోతాయి. రోజుకు మూడు నుంచి ఏడు కలలొస్తాయట.
- నిద్ర లేచిన నిమిషం లోపే దాదాపు 90 శాతం కలలను మరిచిపోతాం.



శుభమ్ విజేతగా నిలిచిన ప్రధాన టోర్నీలు

విజయవంతమైన 2వ వారం



దేవి ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.15,5.45,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

శివపార్వతి 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

కోణార్క్ 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

PRASADS ఎన్‌టిఆర్ గార్డెన్స్ - 4.45PM
PVR మాదాపూర్ - 10. 20PM
PVR బంజారాహిల్స్ - 1.00PM
PVR పంజాగుట్ట ఎ/సి - 4.10PM
PVR కూకట్‌పల్లి - 4.20,10.45PM
INOX బంజారాహిల్స్ - 1.00,6.55
Cinemas AMEERPET ఎ/సి - అమీర్‌పేట్ - 4.25PM
Cinemas SHAMEERPET శామీర్‌పేట్ - 10.30PM
Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి 4.25PM
Cinépolis మల్కాజ్‌గిరి 10.30PM
Cinépolis ఎ/సి - అత్తాపూర్ 7.25PM
Cine Planet - కొంపల్లి 1.40,10.40
దిల్‌సుఖ్‌నగర్ - 11.00,7.50
ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.15,6.15
ASIAN - ఉప్పల్ 1.45,4.40,10.35
CINEPRIDE 11.15,2.30,6.15,9.15
ASIAN MULTIPLEX ఎ/సి - కూకట్‌పల్లి 1.50,7.20
ASIAN - అత్తాపూర్ 1.40,10.15
ASIAN RADHIKA ఎ/సి - కాప్రా 1.45PM
MULTIPLEX BVK ఎల్.బి.నగర్ - 4.45,10.45
ASIAN హన్మకొండ 10.30,1.30,4.35,7.40,10.40
GEETHA ASIAN - నిజామాబాద్ 10.30,1.30,4.30,7.30,10.30
ఎస్2 సినిమాస్ - వరంగల్

ఇంద్ర 70 ఎంఎం ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
శ్రీలత 70 ఎంఎం ఎ/సి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
శ్రీనివాస 70 ఎంఎం ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
విష్ణు 70 ఎంఎం ఎ/సి - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
వెంకటసాయి 70 ఎంఎం ఎ/సి - కీసర 11.00,2.00,6.00,9.00

SVC CINEMAS **ప్రతిమ** 70 ఎంఎం ఎ/సి - కరీంనగర్
SVC CINEMAS **కృష్ణ** కళామందిర్ 70 ఎంఎం ఎ/సి - జనగాం
SVC CINEMAS **శ్రీతిరుమల** 70 ఎంఎం ఎ/సి - ఖమ్మం

Dolby Atmos Sound System

వరంగల్
జెమిని ఎ/సి - వరంగల్
అశోక్ ఎ/సి - హన్మకొండ
ముకుంద్ - మహబూబాబాద్
అరవింద్ - నర్సంపేట
కాకతీయ - పరకాల
అశ్విన్ కళామందిర్ - తొర్రూర్

ఖమ్మం
పూర్ణ - కొత్తగూడెం
గోపాలకృష్ణ - భద్రాచలం
శ్రీనివాస - సత్తుపల్లి
సత్యభాస్కర్ - మణుగూరు
లలిత ఎ/సి - ఇల్లందు
సాయిసుమన్ - అశ్వారావుపేట
శాంతి - పాల్వంచ

కరీంనగర్
సాయికృష్ణ - కరీంనగర్
ఊర్వశి- గోదావరిఖని
SVLS శ్రీరామా - జగిత్యాల
నటరాజ్ - సిరిసిల్ల
శ్రీనివాస - పెద్దపల్లి
సాయికృష్ణ- మెట్‌పల్లి
అన్నపూర్ణ - జమ్మికుంట
శివరామకృష్ణ - వేములవాడ
కిన్నెర ఎ/సి - కోరుట్ల

నిజామాబాద్
దేవి ఎ/సి - నిజామాబాద్
దర్శన్ ఎ/సి - కామారెడ్డి
వెంకటేశ్వర - బాన్సువాడ
రాజారమేష్ - ఆర్మూర్
తిరుమల ఎ/సి - ఉట్నూరు

మహబూబ్‌నగర్
తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్
పరమేశ్వర - షాద్‌నగర్
శ్రీరామ ఎ/సి - వనపర్తి
శ్రీనివాస ఎ/సి - గద్వాల్
మనోహర్ - నారాయణ్‌పేట్
దేవి 70 ఎ/సి - జడ్చర్ల
శ్రీసాయిరామ - అచ్చంపేట్
రవి ఎ/సి - నాగర్‌కర్నూల్
భవాని ఎ/సి - కొత్తకోట
నేషనల్ ఎ/సి - కల్వకుర్తి

నల్గొండ
వెంకటేశ్వర - నల్గొండ
వెంకటేశ్వర - మిర్యాలగూడ
కిషోర్ - సూర్యాపేట
వెంకటేశ్వర - కోదాడ
కె.జె.ఆర్ - భువనగిరి
రామకృష్ణ - నకిరేకల్
వెంకటేశ్వర - దేవరకొండ
అంజిరెడ్డి - చౌటుప్పల్
హైటెక్ ఎ/సి - ఆత్మకూర్

ఆదిలాబాద్
నటరాజ్ డీలక్స్ - ఆదిలాబాద్
లక్ష్మి ఎ/సి మంచిర్యాల
వెంకటేశ్వర - నిర్మల్
రామకృష్ణ - బెల్లంపల్లి
తిరుమల కాంప్లెక్స్ - సిసిసి రాంనగర్

మెదక్
గంగినేని ఎ/సి - మెదక్
బాలాజి ఎ/సి - సిద్దిపేట
నటరాజ్- సంగారెడ్డి
మహేశ్వరి - సదాశివపేట్
అనురాగ్ -జహీరాబాద్
యాదగిరి - గజ్వేల్
వెంకటేశ్వర - నారాయణ్‌ఖేడ్

రంగారెడ్డి
శైలజ ఎ/సి - వికారాబాద్
శాంత మహల్ - తాండూర్
శారద ఎ/సి - పరిగి
సాయిబాబా - శంకర్‌పల్లి
మణికంఠ - చేవెళ్ళ

రాయచూర్
కొడాలి సంగమేశ్వర్ - సింధనూర్

నేడే బ్రహ్మాండమైన విడుదల



INDRA CINEMAS రామకృష్ణ
70 - అబిడ్స్ 11.30,2.30,6.00,9.15

వెంకటరమణ మెగాప్లెక్స్ - కాచిగూడ 11.30,2.30,6.00,9.15
తారకరామా - కాచిగూడ 11.15,2.15,6.00,9.00
శ్రీమయూరి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.15,9.15
విమల్ - బాలానగర్ 11.15,2.15,6.15,9.15
వెంకటాద్రి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

PRASADS ఎన్‌టిఆర్ గార్డెన్స్ - 9.00,11.45, 12.00,2.30,2.45, 5.15,5.30,8.00,8.15,11.00
బిగ్ స్క్రీన్: 12.30,4.00,10.15
PVR INORBIT MALL 10.05,11.05,11.40,12.45,1.45, 2.20,3.50,4.50,6.55,7.55,10.00,11.00
PVR RK COMPLEX 10.15,12.55,4.00,4.30,7.35,11.10
PVR CENTRAL MALL 10.10,11.05,1.15,1.45, 4.20,4.50,7.25,7.55,10.30,11.00
PVR FROUM MALL 10.00,10.35,11.05,1.15,1.45,2.25, 3.35,4.50,5.30,6.40,7.15,7.55,9.45,10.20,11.00
INOX 10.05,10.15,10.40,12.40, 1.15,3.40,4.20,6.40,7.25,9.40,10.00,10.30
INOX 9.45,10.35,12.45,1.30, 3.45,4.30,6.45,7.30,9.45,10.30
Cinemas AMEERPET 10.00,10.30,1.00,1.50,4.10,7.20,7.50,10.40
Cinemas SHAMEERPET 10.00,10.45,1.00,4.10,7.20,7.45,10.40
Cinépolis KUKATPALLY 9.40,10.20,11.30,12.10, 1.30,3.20,4.107.50,9.25,10.15,11.00
Cinépolis 9.40,10.40,12.30,1.30, 3.40,4.40,6.50,7.50,10.00,11.00
Cinépolis ATTAPUR 9.20,10.20,11.00,12.30,1.30, 2.10,3.40,4.40,6.50,7.50,10.00,11.00
TIVOLI సికింద్రాబాద్ - 11.00,1.50, 4.10,4.45,7.00,7.45,10.00,10.45
Cine Planet 10.40,1.35,4.35,7.20,10.25
11.00,1.10,2.00,4.10,5.00,8.00,10.40,11.00
ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ - 2.15,9.15
ASIAN ఉప్పల్ - 10.35,1.35, 1.55,4.45,7.30,7.40,10.40
CINEPRIDE 11.30,2.45,6.20,9.45
ASIAN MULTIPLEX 10.40,1.45,4.50,10.20
ASIAN 10.30,1.25,4.50,7.25,7.40,10.30
ASIAN RADHIKA కాప్రా - 10.40,1.40,7.40,10.40
ASIAN SHIVA GANGA దిల్‌సుఖ్‌నగర్ - 2.15,6.15,9.15
Cinetown 11.15,2.30,6.15,9.15
MULTIPLEX BVK 11.00,1.50,7.30,10.30
ASIAN SHAH SHAHENSHAH ఎ/సి - చింతల్ 2.30,9.30
ASIAN శ్రీదేవి మాల్ - హన్మకొండ
GEETHA ASIAN గీతా ఏషియన్ - నిజామాబాద్
SVC ప్రతీమ ఎ/సి - కరీంనగర్
ఎస్2 సినిమాస్ - వరంగల్


స్వప్న కాంప్లెక్స్ - కాటేదాన్ 11.15,2.15,6.00,9.00
షామా సినిమా - జహనుమా 11.45,2.45,6.00,9.00
ప్రియా ఎ/సి - మల్లేపల్లి 12.00,3.00,6.30,9.30
మెట్రో - బహుదుర్‌పుర 11.30,2.30,6.00,9.00
శ్రీసాయిరాజా - ముషీరాబాద్ 11.30,2.30,6.00,9.00
యాదగిరి - సంతోష్‌నగర్ 11.30,2.30,6.00,9.00
సెన్సేషన్ ఇన్‌సోమియా - ఖైరతాబాద్ 12.00,3.00,7.00,10.00
ఆరాధన - తార్నాక 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.15,2.15,6.00,9.00
సెలక్ట్ ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00
గెలాక్సీ ఎ/సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.00,9.00

జెమిని పిక్చర్ ప్యాలెస్ - వరంగల్
దేవి కాంప్లెక్స్ - వరంగల్
ఆదిత్యా 70 ఎ/సి - ఖమ్మం
తిరుమల - నిజామాబాద్
మమత ఎ/సి - కరీంనగర్
శివ ఎ/సి - కరీంనగర్
నటరాజ్ - నిజామాబాద్
శ్రీగణేష్ ఎ/సి - ఆదిలాబాద్
శ్రీకృష్ణ - మహబూబ్‌నగర్
సాయిరాజా - షాద్‌నగర్
శ్రీనివాస ఎ/సి - తాండూరు
పరమేశ్వరి- కొత్తగూడెం
అలంకార్ - సూర్యాపేట్
శ్రీనివాస ఎ/సి - కోదాడ
లక్ష్మి 70 ఎ/సి - కొప్పల్
దుర్గా కళామందిర్ - జగిత్యాల
శెట్టి మల్టీప్లెక్స్ - గుల్బర్గ
మీరాజ్ సినీమాస్ - గుల్బర్గ
ముక్తా ఎ2 - గుల్బర్గ
అమర్ 70 ఎ/సి - బాల్కి
మంజునాథ్ - సింధనూర్
జయశ్రీ ఎ/సి - షాపూర్
వెంకటేశ్వర - బసవకళ్యాణి
అమర్ ఎ/సి - గంగావతి
ఎస్ఎన్‌టి - రాయచూర్

INDRA FILMS RELEASE

అప్పుడు బొమ్మరిల్లు & హ్యాపీ డేస్ / ఇప్పుడు ఫిదా

విజయవంతమైన 3వ వారం



సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

11.15,2.15,6.15,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

SVC మహాలక్ష్మీ కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00
SVC సంగీత్ - ఆర్.సి.పురం 11.30,2.30,6.30,9.30
SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00

PRASADS ఎ/సి - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.45,2.30,5.15,8.00,10.45
PVR INORBIT MALL ఇన్‌ఆర్బిట్ మాల్ - మాదాపూర్ 10.15,1.05,7.35,10.40
PVR RK COMPLEX బంజారాహిల్స్ -1.00,4.05,7.35
PVR CENTRAL MALL సెంట్రల్ ఎ/సి - పంజాగుట్ట 10.05,1.15,7.45,10.40
PVR FROUM MALL ఫోరం మాల్ ఎ/సి - కూకట్‌పల్లి 10.25,1.30,4.30,7.40,10.45

BIG Cinemas AMEERPET అమీర్‌పేట్ 1.30,7.40,10.30
BIG Cinemas SHAMEERPET శామీర్‌పేట్ 1.40,7.40
Cinépolis KUKATPALLY 1.30,7.15,10.45
Cinépolis CCPL - MALKAJGIRI సినీపోలీస్ ఎ/సి - మల్కాజ్‌గిరి 10.30,1.20,7.40,11.00
Cinépolis ATTAPUR సినీపోలీస్ ఎ/సి - అత్తాపూర్ 11.10,1.20,5.15,7.40,10.45
TIVOLI SECUNDERABAD 1.50,7.45,10.30
Cine Planet 10.40,1.20,4.25,7.25,10.15

MIRAJ CINEMAS మీరాజ్ సినీమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 10.10,1.20,7.20,10.50
ASIAN CINE SQUARE UPPAL సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్ 10.45,1.30,4.30,7.25,10.25
T ఎ/సి - 2.00,6.00,9.00
INOX GVK జివికె మాల్ - బంజారాహిల్స్ 1.35,4.30,7.25,10.40
INOX M.P. Mall KACHIGUDA 1.20,4.20,7.20,10.20

ASIAN GPR MULTIPLEX KUKATPALLY జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి 10.50,1.35,7.35,10.30
ASIAN CINEMAS ATTAPUR ఎంక్యూబ్ - అత్తాపూర్ 10.40,1.40,4.40,7.30,10.30
ASIAN RADHIKA MOVIEPLEX KAPRA రాధికా ఎ/సి - కాప్రా 1.35,4.35,7.30,10.20
ASIAN SHIVA GANGA - దిల్‌సుఖ్‌నగర్ 2.00,6.00
BVK MULTIPLEX L.B.NAGAR - 11.00,4.30,7.15,10.15

Cinetown సినీటౌన్ - మియాపూర్ 11.00,2.15,6.00,9.15
ASIAN SHAH SHAHENSHAH షా - చింతల్ - 2.15,6.15
ASIAN CINEMAS 11.00,1.25,7.40,10.00
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్ 10.50,1.50,7.30,10.20
ఎస్2 సినిమాస్ మల్టీప్లెక్స్ - వరంగల్

మంజు - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
మల్లిఖార్జున - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
శ్రీరాములు - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30
అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00
భుజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15

శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
జ్యోతి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15,2.15,6.15,9.15
నర్తకి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
సుష్మ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00
సంతోష్ - అబిడ్స్ 11.00,2.00,6.00,9.00
శ్రీసాయిపూజా - సూరారం 11.00,2.00,6.00,9.00
శివరంజని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
లక్ష్మి - శంషాబాద్ 11.00,2.00,6.00,9.00
కృష్ణ - ఆలియాబాద్ 11.00,2.00,6.00,9.00
SSV సినీస్క్వేర్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
శ్రీప్రేమ - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00

SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
SVC దేవి 70 ఎ/సి - జనగాం
SVC రామకృష్ణ ఎ/సి - షాద్‌నగర్

వరంగల్

రామ్ ఎ/సి - వరంగల్
అమృత - హన్మకొండ
లక్ష్మీ - మహబూబాబాద్
భవాని ఎ/సి - ఖాజీపేట్
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్
ఊర్వశి - భూపాల్‌పల్లి
జయ డీలక్స్ - పరకాల
రామకృష్ణ - తొర్రూర్
లక్ష్మి ఎ/సి - మర్రిపెడ
మహాలక్ష్మి - స్టేషన్‌ఘన్‌పూర్
వెంకటేశ్వర - ఏటూరునాగారం
బాలాజి - చేర్యాల
మెహర్ రంగ - పసర
శ్రీలక్ష్మి - డోర్నకల్
దుర్గ ఎ/సి - బోనకల్
తిరుమల - ములుగు

ఖమ్మం

వినోద ఎ/సి - ఖమ్మం
దుర్గా ఎ/సి - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామా - మణుగూరు
కళాంజలి ఎ/సి- ఇల్లందు
శాంతి ఎ/సి - మధిర
వెంకటదుర్గా - అశ్వారావుపేట
రఘు పిక్చర్‌ప్యాలేస్ - చర్ల
బాలాజీ - దమ్మాపేట
లక్ష్మీశ్రీనివాస - ఎన్కూర్
జగదాంబ - వెంకటాపురం

కరీంనగర్

తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్లా
సంగీత - పెద్దపల్లి
లక్ష్మి ఎ/సి - మెట్‌పల్లి
లక్ష్మి ఎ/సి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్ - జమ్మికుంట
శ్రీరాజ రాజేశ్వర - వేములవాడ
రాజశ్రీ ఎ/సి - రాయకల్

నిజామాబాద్

విజయ - నిజామాబాద్
ప్రియా ఎ/సి - కామారెడ్డి
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
పరమేశ్వర - బిచ్చుకుంద
సుదర్శన్ ఎ/సి - భీంగల్
కృష్ణ ఎ/సి - నందిపేట్
వెంకటేశ్వర - బోధన్
వెంకటేశ్వర - పెబ్బేరు

మహబూబ్‌నగర్

తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్
శ్రీనివాస ఎ/సి - వనపర్తి
వెంకటేశ్వర ఎ/సి - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
సత్యలక్ష్మి - అచ్చంపేట్
రవి ఎ/సి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
అశోక ఎ/సి - కల్వకుర్తి
శివసాయి ఎ/సి - ఐజా
వెంకటరమణ - మక్తాల్
హైటెక్ ఎ/సి - ఆత్మకూర్
వెంకటేశ్వర - ఆమన్‌గల్
అచ్చిరెడ్డి - హాలియ
శ్రీనివాస - కడ్తాల్

నల్గొండ

తిరుమల ఎ/సి- నల్గొండ
శ్రీనివాస - మిర్యాలగూడ
తిరుమల - సూర్యాపేట్
వసుంధర - భువనగిరి
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
శ్రీనివాస - చౌటుప్పల్
సుజనా ఎ/సి - చిట్యాల
రంగ ఎ/సి - కోదాడ

ఆదిలాబాద్

మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ ఎ/సి - నిర్మల్
బాలాజీ ఎ/సి - బెల్లంపల్లి
వెంకటరమణ - కాగజ్‌నగర్
తిరుమల కాంప్లెక్స్ - సిసి రాంనగర్
శ్రీనివాస ఎ/సి - చెన్నూరు
కమల ఎ/సి - భైంసా

మెదక్

సినీమ్యాక్స్ ఎ/సి - మెదక్
సీతారామా ఎ/సి- సిద్దిపేట
రుక్మిణి ఎ/సి - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట్
మోహన్ -జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
వెంకటేశ్వర - జోగిపేట
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామయంపేట్
సువర్ణ - నారాయణ్‌ఖేడ్
శ్రీనివాస ఎ/సి - దుబ్బాక

రంగారెడ్డి

సినీమ్యాక్స్ - వికారాబాద్
లక్ష్మి ఎ/సి - తాండూర్
భవాని ఎ/సి - పరిగి
లక్ష్మి ఎ/సి - శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూర్

పద్మనాభ - రాయచూర్
సందీప్ ఎ/సి - గంగావతి
శరణుభసవేశ్వర - సింధనూర్

సినిమా వార్తల కొరకు
www.andhrajyothy.comను క్లిక్ చేయండి

గ్రామీణ ప్రాంతాల్లోనూ వైఫై సేవలు

- 7 నుంచి 10 వరకు ఉచిత సిమ్ మేళా
- బీఎస్ఎన్ఎల్ ఇంటర్నెట్ సేవలకు అంతరాయం
- సాంకేతిక సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు
- బీఎస్ఎన్ఎల్ చీఫ్ జనరల్ మేనేజర్ అనంతరామ్



సమావేశంలో మాట్లాడుతున్న అనంతరామ్

సంగారెడ్డి టౌన్: సాంకేతిక రంగంలో అభివృద్ధి చెందుతున్న భారత దేశంలో బీఎస్ఎన్ఎల్ సేవలు ప్రజలను సాంకేతికతకు మరింత దగ్గరగా చేరుస్తున్నాయని ఇందులో భాగంగానే గ్రామీణ ప్రాంతాల్లో సైతం వైఫై సేవలను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని బీఎస్ఎన్ఎల్ తెలంగాణ ప్రాంతీయ చీఫ్ జనరల్ మేనేజర్ అనంతరామ్ తెలిపారు. సంగారెడ్డిలోని బైపాస్ రోడ్డులోని బీఎస్ఎన్ఎల్ ప్రధాన కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డాట్ ప్రాజెక్టు ద్వారా మొదటి విడతలో జోగిపేట, రుద్రారం, గజ్వేల్, నర్సాపూర్ ఎక్చేంజీల పరిధిలో వైఫై సేవలను విస్తరించేందుకు ప్రణాళికలు రూపొందించామని, త్వరలో ఆచరణలోకి తీసుకువస్తామన్నారు. తెలంగాణలో 50 ఎక్చేంజీల పరిధిలో ఈ సేవలను విస్తరించనున్నామని తెలిపారు. 7 నుంచి 10వ తేదీ వరకు బీఎస్ఎన్ఎల్ ఉచిత సిమ్ మేళాను నిర్వహించనున్నట్లు ఆయన వివరించారు. ఈ అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లాలోని బీఎస్ఎన్ఎల్ వినియోగదారులందరూ తమ సెల్ నెంబర్‌కు ఆధార్‌కార్డు నెంబర్‌తో అనుసంధానం చేసుకోవాలన్నారు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలోగా వినియోగదారులందరూ ఆధార్ అనుసంధానం చేయించుకోవాలన్నారు.

బ్రాడ్ బ్యాండ్ సేవలకు అంతరాయం

బీఎస్ఎన్ఎల్ బ్రాడ్ బ్యాండ్ వినియోగిస్తున్న సిర్మా, సూపర్‌నెట్, వీఎంసీ, మోడెం, బాట్‌నెట్ అనే మాల్వేర్ ద్వారా పని చేయకుండా అంతరాయం కలిగిస్తున్నాయని బీఎస్ఎన్ఎల్ చీఫ్ జనరల్ మేనేజర్ అనంతరామ్ తెలిపారు. ఈ సాంకేతిక సమస్యను పరిష్కరించేందుకు అన్ని జిల్లా కేంద్రాల్లో బీఎస్ఎన్ఎల్ కంట్రోల్ రూంలను ఏర్పాటు చేశామన్నారు. సిద్దిపేట, సంగారెడ్డి, మెదక్ జిల్లాల వినియోగదారులు 08455-278600నుగానీ, 08455-271333నుగానీ సంప్రదించాలని సూచించారు.

బీఎస్ఎన్ఎల్ కొత్త ప్లాన్లు

బీఎస్ఎన్ఎల్ సేవలను మరింత విస్తరించేందుకు మరిన్ని కొత్త ప్లాన్లను ప్రవేశ పెడుతున్నట్టు అనంతరామ్ తెలిపారు. అమూల్య, ప్రతిభ, సిక్సర్ పేరిట కొత్త ప్లాన్లను వినియోగదారులకు అందుబాటులోకి తెచ్చామన్నారు. అమూల్య కింద రూ. 61 చెల్లిస్తే 180 రోజుల కాలపరిమితి, ప్రతిభ కింద రూ. 49కు 180 రోజుల కాలపరిమితి, సిక్సర్ కింద రూ.666లకు 180 రోజుల కాలపరిమితి ఉంటుందన్నారు. వీటితో పాటు డేటా, వాయిస్ ఎస్టీవీలను వినియోగదారులకు అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. జిల్లాలోని వినియోగదారులు బీఎస్ఎన్ఎల్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. సమావేశంలో జనరల్ మేనేజర్ సత్యనారాయణ, డిప్యూటీ జనరల్ మేనేజర్లు రత్నం, సిద్ధార్థకుమార్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో జనశక్తి మాజీ నేత వైడీ?

- యాదన్నతో పాటు యాదగిరి కూడా
- తాళ్లపల్లి గ్రామంనుంచి అరెస్టు?
- వారినుంచి ఆయుధం స్వాధీనం..?
- మఫ్టీలో వచ్చిన పోలీసులు
- కోర్టులో హాజరుపరచాలని విమలక్క డిమాండ్
- దుబ్బాక ఎమ్మెల్యేకు ఫోన్

దుబ్బాక: జనశక్తి మాజీనేత, రైతు కూలీ పోరాట సమితి రాష్ట్రనాయకుడు మూర్తి శ్రీనివాస్‌రెడ్డి అలియస్ యాదన్న అలియస్ వైడీతోపాటు అరుణోద సాంస్కృతిక సమైఖ్య రాష్ట్ర కోషాధికారి గోప యాదగిరితోపాటు మరోకరిని గురువారం సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం తాళ్లపల్లి గ్రామంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నట్టు తెలిసింది. బుధవారం రాత్రి యాదన్న తాళ్లపల్లి గ్రామానికిచెందిన అరుణోదయ సాంస్కృతిక సమైఖ్య రాష్ట్ర కోశోధికారి గోప యాదగిరి ఇంట్లో తలదాచుకున్నట్టు తెలిసింది. సమాచారం తెలుసుకున్న పోలీసులు గురువారం మధ్యాహ్నం ఏపీ 29డీఎస్ 5869 వాహనంలో మొహానికి మాస్కులు వేసుకుని వచ్చి యాదగిరిని తన వ్యవసాయ పోలం వద్ద అదుపులోకి తీసుకున్నారు. ఆయనతోపాటు వచ్చిన మఫ్టీపోలీసులు ఒక్కసారిగా యాదగిరి ఇంటిలో చొరబడినట్టు తెలిసింది.


గోప యాదగిరి(ఫైల్)

అప్పటికే యాదన్నతో మాట్లాడేందుకు వచ్చిన ఆయన బంధువును కూడా పోలీసులు ఆదుపులోకి తీసుకున్నట్టు తెలిసింది. గతంలో జనశక్తిలో పని చేసిన యాదన్న పలుసార్లు పోలీసులు అరెస్టు కూడా చేశారు. ఆయన నిజామాబాద్, కరీంనగర్, మెదక్ అప్పటి ఉమ్మడి జిల్లాల కార్యదర్శిగా పని చేశారు. 2015 నుంచి ఆయన అజ్ఞాతం వీడి రైతుకూలీపోరాట సమితిలో పని చేస్తున్నట్టు టఫ్ జాతీయ చైర్మన్ విమలక్క తెలిపారు. ఐతే ఆయన జనశక్తిలో కీలకంగా పని చేస్తున్నారని, ఆయన వద్ద ఆయుధం కూడా స్వాదీనపరుచున్నట్టు పోలీసు వర్గాల ద్వారా తెలిసింది. అక్రమఅరెస్టుకు కారణాలు చూపే క్రమంలో పోలీసులు ఆయుదం ఉన్నట్టుగా ప్రచారం చేస్తున్నారని విమలక్క ఖండించారు. ప్రజాస్వామ్య పంథాలో పని చేస్తున్న ఆయనను అరెస్టు చేయడం దారుణమని, అరెస్టు చేసిన వారిని వెంటనే కోర్టులో హజరుపరచాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ విషయంలో దుబ్బాక ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డితో కూడా మాట్లాడినట్టు ఆమె వివరించారు. కాగా దుబ్బాక సర్కిల్ భూంపల్లి పోలీసుస్టేషన్ పరిధిలోని తాళ్లపల్లి గ్రామంలో మఫ్టీపోలీసుల దాడులు స్థానిక పోలీసులకు తెలియకపోవడం గమనార్హం. స్పెషల్ పోలీసులు ముందస్తు సమాచారంతో తాళ్లపల్లి గ్రామంలోని ముగ్గురిని అరెస్టు చేసినట్టు తెలుస్తోంది. వీరిలో అరుణోదయ సాంస్కృతిక సంస్థ రాష్ట్ర కోషాధికారి యాదగిరి జనశక్తి మాజీ నేత దివంగత సంజీవ్ మేనల్లుడు. ఆయన అరుణోదయ సంస్థలో పని చేస్తున్నారు. వీరి అరెస్టును అరుణోదయ రాష్ట్ర అధ్యక్షుడు మోహన్, మహేందర్, సంతోష్, రమ, స్వామి తదితరులు ఖండించారు. వెంటనే కోర్టులో హజరుపరచాలని వారు డిమాండ్ చేశారు.

'విపక్షాలపై చులకనభావమా'?

హైదరాబాద్, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): విపక్షాలపై సీఎం కేసీఆర్‌కు అంత చులకన భావం సరికాదని టీడీపీ-టీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి అన్నారు. బుధవారం నాటి ప్రెస్‌మీట్‌లో కమ్యూనిస్టులను నా కొడుకులని కేసీఆర్ నాలుగైదు సార్లు అన్నారు. కమ్యూనిస్టుల పోరాటాలు లేకుండా తెలంగాణ సమాజాన్ని ఊహించుకోగలమా? ఇతరులు ముఖ్యమంత్రిని కొడుకు అంటే భరిస్తారా? అని ప్రశ్నించారు. హిమాంశు మోటార్స్ కంపెనీలో లక్ష షేర్లు ఉన్నట్లు 2014 ఎన్నికల సందర్భంగా సమర్పించిన అఫిడవిట్‌లో కేటీఆర్ పేర్కొన్నారని, ఆ కంపెనీ అడ్రసు సీఎం కేసీఆర్‌దే అన్నారు. అంటే కేసీఆర్ కూడా ఆ కంపెనీలో భాగస్వామి అవుతారన్నారు. మియాపూర్ భూ కుంభకోణంలో గోల్డ్‌స్టోన్ ప్రసాద్‌తో టీఆర్ఎస్ నాయకులు కేకే, డీఎస్ అంటకాగినట్లు ఆధారాలు బయటపడ్డాయన్నారు. కేసీఆర్ పాలన నిజాంను మరిపించే విధంగా ఉందని నర్సింహులు మండిపడ్డారు.

కౌడిపల్లి గురుకులం విద్యార్థులు మెదక్‌కు తరలింపు

నర్సాపూర్‌రూరల్: సరైన సౌకర్యాలు లేవన్న ఉద్దేశంతో కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రమైన మెదక్‌కు నర్సాపూర్‌లో కొనసాగుతున్న కౌడిపల్లి గిరిజన గురుకుల విద్యార్థులను గురువారం తరలించారు. రెండు సంవత్సరాల క్రితం కౌడిపల్లి మండల కేంద్రానికి గిరిజన గురుకులం మంజూరైంది. అయితే అక్కడ సరైన భవనం లేదన్న ఉద్దేశంతో నూతన భవనం నిర్మించే వరకు అంటూ నర్సాపూర్‌లోని గిరిజన గురుకుల పాఠశాలలో తాత్కాలికంగా కొనసాగిస్తున్నారు. కౌడిపల్లి పాఠశాలలో 5, 6, 7 తరగతుల విద్యార్థులు మొత్తం 190 మంది ఉన్నారు. వీరికి నర్సాపూర్ గురుకులంలో కేటాయించిన గదులు సరిపోకపోవడంతో ఇరుకు గదులలో చదువుతో పాటు వసతి కూడా ఒకే గదిలో ఉంటూ చదవాల్సి వస్తోంది. ఈ విషయమై గత నెల ఆంధ్రజ్యోతిలో కూడా కథనం ప్రముఖంగా వచ్చింది. అప్పట్లో వెంటనే నర్సాపూర్ ఆర్డీవో వెంకటేశ్వర్లు కూడా స్పందించి కౌడిపల్లిలో ఏడు ఎకరాల స్థలాన్ని కూడా గురుకుల పాఠశాలకు కేటాయించారు. అయితే ఆ భవనం అయ్యేంత వరకు చాలా రోజులు పట్టే అవకాశముండటంతో అప్పటి వరకు ఇబ్బందుల మధ్య విద్యార్థులు చదువుకోవడం భావ్యం కాదన్న ఉద్దేశంతో కలెక్టర్ భారతిహోళికేరి ప్రత్యేక దృష్టి సారించి నర్సాపూర్‌లో కొనసాగుతున్న కౌడిపల్లి గిరిజన గురుకుల విద్యార్థులను గురువారం వారి సామగ్రితో సహా విద్యార్థులందరినీ డీసీఎం వ్యాన్లలో తరలించారు. పత్రికల్లో కథనాలు రావడంతో ఉన్నతాధికారులు స్పందించి గిరిజన పాఠశాలను తరలించారు. ఇప్పటికైనా ఇక్కడి ప్రజాప్రతినిధులు చొరవ చూపి భవన నిర్మాణం త్వరగా పూర్తి చేసి తిరిగి పాఠశాలను ఇక్కడకు తీసుకురావడానికి కృషి చేస్తారని ఆశిద్దాం.


విద్యార్థులను డీసీఎం ఎక్కిస్తున్న దృశ్యం



క్షేత్ర పరిశీలన చేస్తున్న గజ్వేల్ ఆర్డీవో, తహసీల్దార్

'దర్జాగా కబ్జా'పై స్పందించిన కలెక్టర్

- విచారణ చేయాలని ఆర్డీవో, తహసీల్దార్లకు ఆదేశం
- 'ఆంధ్రజ్యోతి' కథనానికి స్పందన

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

గజ్వేల్అర్బన్: 'దర్జాగా కబ్జా' అనే శీర్షికన గురువారం 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనంపై కలెక్టర్ వెంకట్రామారెడ్డి స్పందించారు. శీర్షికలో వచ్చిన కథనం మేరకు పూర్తి వివరాలను సేకరించి ప్రభుత్వ భూమిని గుర్తించి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని గజ్వేల్ ఆర్డీవో విజయేందర్‌రెడ్డి, తహసీల్దార్ బిక్షపతికి ఆదేశాలు జారీ చేశారు.ప్రభుత్వ భూమి ఎక్కడ ఉన్నా తమ ఆధీనంలోకి తీసుకుంటామని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్డీవో, తహసీల్దార్లు క్షేత్ర పరిశీలన చేసి రిపోర్ట్‌ను అందజేసినట్లు తెలిసింది.



కవి సమ్మేళనంలో మాట్లాడుతున్న నందిని సిధారెడ్డి

ఉద్యమాలకు సిద్దిపేట కేంద్ర బిందువు

సాహితీ అకాడమీ చైర్మన్ నందిని సిధారెడ్డి

సిద్దిపేట రూరల్ : అనేక ఉద్యమాలకు సిద్దిపేట కేంద్ర బిందువుగా మారిందని సాహితీ అకాడమీ చైర్మన్ నందిని సిధారెడ్డి అన్నారు. గురువారం సిద్దిపేట ఎన్‌జీవో భవన్‌లో ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర స్థాయి కవి సమ్మేళనంలో ఆయన పాల్గొన్నారు. కవులకు కణాచి అయిన సిద్దిపేటలో రాష్ట్రస్థాయి సమ్మేళనం ప్రారంభించటం ఆనందదాయకమన్నారు. అనేక ఉద్యమాలు ఇక్కడి నుంచి ప్రారంభించుకోవటం ఆనవాయితీగా మారిందని చెప్పారు. బంగారు తెలంగాణ రూపకల్పనలో కవులు తమ సృజనాత్మకమైన మేధా శక్తితో రచనలు చేసి సమాజ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. జిల్లాలో రెండు వేల మంది కవులతో కవిసమ్మేళనం నిర్వహించడం ప్రపంచంలోనే ప్రప్రథమం అని అన్నారు. కార్యక్రమంలో తెలంగాణ జాగృతి సాహిత్య విభాగం కన్వీనర్ రాజేశం, మోహన్‌రెడ్డి, వివిధ జిల్లాల జాగృతి అధ్యక్షులు ఎజాద్ అహ్మద్, కొండూరి పవన్, సురేశ్,చందు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న లఘు చిత్రం యూనిట్ సభ్యులు

సిద్దిపేటవాసులకు 'షార్ట్‌ఫిల్మ్' సెకండ్ ప్రైజ్

సిద్దిపేట మున్సిపాలిటీ : సిద్దిపేటకు చెందిన గణేష్‌బాబు నిర్మించిన 'ఫస్ట్‌లవ్' షార్ట్‌ఫిల్మ్‌కి ఇటీవల విశాఖలో నిర్వహించిన షార్ట్‌ఫిల్మ్ కాంటెస్ట్‌లో ద్వితీయ బహుమతి లభించినట్లు దర్శకుడు రామకృష్ణ అన్నారు. గురువారం ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడారు. కావ్య, కేతన్, మానసలు నటించిన ఫస్ట్‌లవ్‌కు బహుమానం రావటం సంతోషకరమన్నారు. మరెన్నో లఘుచిత్రాలు నిర్మించడానికి స్ఫూర్తినిస్తుందన్నారు. చిత్రం యూనిట్ మొత్తం సిద్దిపేటకు చెందినవారు కావడం విశేషమన్నారు. సమావేశంలోయూనిట్ సభ్యులు పాల్గొన్నారు.

నాచగిరిలో కొనసాగుతున్న పవిత్రోత్సవాలు

వర్గల్ : వర్గల్ పరిధిలోని నాచగిరి లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో స్వామివారి పవిత్రోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. గురువారం స్వామివారికి విశేష అభిషేకాలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణ మాసం కావడంతో స్వామివారి దర్శనం కోసం భక్తులు ఆలయం వద్ద బారులు తీరారు. శ్రావణమాసం కావడంతో ఆలయ మండపంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ కొట్టాల యాదగిరి, ధర్మకర్తల మండలి, ఆలయ కార్యనిర్వహణాధికారి సహాయ కమిషనర్ సుధాకర్‌రెడ్డి పర్యవేక్షణలో ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి.



ప్రత్యేక అలంకరణలో నాచగిరి లక్ష్మీనరసింహస్వామి



ఆలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహిస్తున్న భక్తులు

నేడు విద్యాధరి క్షేత్రంలో మూల మహోత్సవం

వర్గల్ విద్యాధరి క్షేత్రంలో విద్యాసరస్వతి అమ్మవారి జన్మనక్షత్రమైన మూల నక్షత్రం సందర్భంగా ఆలయంలో శుక్రవారం మూలమహోత్సవ వేడుకలను నిర్వహించనున్నట్లు ఆలయ వ్యవస్థాపక చైర్మన్ చంద్రశేఖరశర్మ సిద్ధాంతి తెలిపారు. మూల మహోత్సవం సందర్భంగా ఆలయంలో సరస్వతి అమ్మవారికి విశేష అభిషేకాలతో పాటు, చండీ హోమం, అక్షరస్వీకారాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఘనంగా తీజ్ ఉత్సవాలు



తీజ్ బుట్టలతో యువతులు

హుస్నాబాద్‌రూరల్: హుస్నాబాద్ మండలం జిల్లెలగడ్డ తండాల్లో గురువారం తీజ్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ లావుడ్య తిరుపతినాయక్, వార్డు సభ్యులు తీజ్ పందిరి వద్ద కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. యువతులు, చిన్నపిల్లలు గోధుమ నారును నెత్తిన ఎత్తుకుని గిరిజన దేవతలకు పూజలు నిర్వహించారు. చల్లంగ చూడాలని వేడుకున్నారు. అనంతరం మహిళలు నృత్యాలు చేస్తు సందడి చేశారు.



9 రోజులుగా యువతులు పందిరిలో పెంచిన తీజ్



నృత్యాలు చేస్తున్న గిరిజన మహిళలు



తీజ్‌తో వస్తున్న యువతులు

సంపూర్ణ పరిణితే ప్రగతికి సోపానం: గీతం ప్రో వీసీ

పటాన్‌చెరు రూరల్ : చదువుతో పాటు క్రీడలు, సేవ, సాహిత్యం, కళలు వంటి ఇతరత్రా అంశాలలో కూడా విద్యార్థులు రాణించి సంపూర్ణ పరిణితి సాధించాలని, అది వృత్తి జీవితంలో ఎదుగుదలకు తోడ్పడుతుందని గీతం విశ్వవిద్యాలయం, హైదరాబాద్ ప్రొ వీసీ ప్రొఫెసర్ ఎన్.శివప్రసాద్ అన్నారు. మాదక ద్రవ్యాల వాడకాన్ని నిరోధించే లక్ష్యంతో కళాంజలి ఫౌండేషన్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గీతం తరఫున ఉత్సాహంగా పాల్గొని, విజయవంతం కావడానికి తమవంతు తోడ్పాటును అందించిన ఆరుగురు విద్యార్థులకు బుధవారం ఆయన ప్రశంసా పత్రాలను అందజేశారు. ఏదైనా పనిని మనస్ఫూర్తిగా చేపట్టి, మనవంతు బాధ్యతను ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిర్వర్తించగలిగితే విజయం మన తలుపు తడుతుందని చెప్పారు. సామాజిక బాధ్యతగా పలు సంస్థలు చేపట్టిన కార్యక్రమంలో 200 మంది గీతం విద్యార్థులు పాల్గొని ప్రజలను చైతన్యవంతం చేయడం శుభపరిణామమని, ఇటువంటి మరిన్ని ప్రయోజపకర కార్యక్రమాలను చేపట్టాలని ఆయన అభిలాషించారు. విద్యార్థుల ఉత్సాహం చూసి తనతో సహా స్కూల్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సంజయ్, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జీపే రామారావు, గీతం ఇన్నోవేషన్ కేంద్రం సమన్వయకర్త డాక్టర్ పి.త్రినాథరావు, గీతం బాయిస్ హాస్టల్ డెప్యూటీ వార్డెన్ డాక్టర్ బెనర్జీ పాత్రుడు తదితరులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నట్టు ఆయన వివరించారు. బీటెక్ విద్యార్థులు ఘట్టమనేని హేమంత్, విశాల్ చక్రరాజ్, ఎ.సాకేత్, ఎం.సంజీవ్, ఆర్.ప్రశాంత్, సాహితికి ప్రొ వీసీ ప్రశంసా పత్రాలను అందజేశారు.



ప్రశంసా పత్రాలను అందచేస్తున్న ప్రొ వీసీ